brown book

పాతంజల యోగశాస్త్రము

దుఃఖసాగరమునుండి తరింపనెంచు వివేకులీ యోగగ్రం
వశ్యము పఠింపదగును పతంజలిముని ప్రణీతమైన సూత్రములకు
మహర్షులచే వ్యాఖ్యానమొనర్పంబడినవి. సమాధిపాదము సాధ
పాదము. విభూతిపాదము కైవల్యపాదము నను విషయములు మిక్కి
పులముగా చెప్పంబడినవి కైవల్యస్థితిస్వరూప మెఱుంగఁగో
జ్ఞులకిది కల్పతరువు మహాభాష్య వేదాంతరహస్య సంకలితమై
యా గ్రంథము శ్లోకతాత్పర్యములతో నొప్పుచున్నది. పామరుల
గూడ సుబోధకమగు సులభశైలిని వ్రాయించి ప్రచురించినారము.

వెల రు 1—0—

జ్యోతిష ఫల ప్రదర్శని

గ్రంథకర్త:— మద్దూరి శ్రీరామమూర్తిగారు.

ఇందు జీవితమునందు జరుగగల ఫలాఫలములును, జరుగబో
ు ఫలములను, జరుగుచున్న ఫలములను, షోడశవర్గ, చంద్రదశ,
ద్యదశ, పొంతనములు, నామనక్షత్రము గర్భధారణ విషయికము
ప్రశ్నలు, శయ్యాలక్షణములు, గృహప్రవేశముహూర్తములు, శం
నము, ఇత్యాదులు, తేటతెల్లముగా గృహస్థులకు యావన్మందికి
యోగించులాగున వ్రాయబడినది. ఇవియవియన నేల? గృహస్థుల
వసరమగు అన్నిసంగతులు గలవు.

వెల రు 0—

శ్రీ


పాండురంగమాహాత్మ్యము

(పరమభాగవతచరిత్రము.)

ఇది,

తెనాలి రామకృష్ణకవిచే

రచియింపఁబడియె.



పబ్లిషరు.


కొండపల్లి వీరవెంకయ్య

శ్రీసత్యనారాయణాబుక్కుడిపో, రాజమండ్రి.

శ్రీచింతామణీప్రెస్‌లో ముద్రింపబడియె, రాజమండ్రి.


1934.

వెల రు 1--8--0



శ్రీరస్తు.

పాండురంగమాహాత్మ్యము



ప్రథమాశ్వాసము.



శా. శ్రీకాంతామణిఁ గన్గొలంగి మదిఁ దా ♦ శ్రీనమ్మంచినన్ దద్ధృతి
శ్రీకాదంబినిమీఁదికుబ్బెననగా ♦ శ్రీవత్సముం దాల్చి ము
ల్లోకంబుల్ప్రదలించుకృష్ణుఁడు దయా ♦ ఘుండేలు శ్రీవైష్ణవ
స్వీకారార్హ విహారి పట్టణపతిన్ ♦ వేదాద్రిమంత్రీశ్వరున్. 1

సీ. అవతారమందె నే ♦ యమ్మహైకజనయిత్రి
కలశరత్నాకర ♦ గర్భసీమఁ
దోఁబుట్టువయ్యె నే ♦ తులితకాంచనవర్ణ,
వెలఁది వెన్నెలఁగాయు ♦ వేల్పునకును
నాయకయుండు నే ♦ పరమపావనమూర్తి
చక్రభాహామధ్య ♦ సౌధసీమ
సఖ్యసేవకమాఁడు నే ♦ యున్నతాచారి
దిగ్గజాసీతమా ♦ [illegible]
గీ. సససిఖానంబు లేదేని ♦ [illegible]సరకు
లమ్మహాదేవి శ్రీదేవి ♦ యాదిలక్ష్మి
సరసశుభదృష్టి రామాను ♦ జయ్యసుతుని
నాదరించు విహారివే ♦ దాద్రినాథు. 2

ఉ. మాద్రికిమీఱునంచవెలి ♦ మాపుపయిన్ మురువైనజోడుచే
భద్రమయాత్మచే భువన ♦ పాలనఖేలనుచే సరస్వతీ

ముద్రితవక్త్రచేత నలు ♦ మోముల వేలుపుచే విహారి వే
దాద్రిచమూవిభుండు గను ♦ నాయువు శ్రీయు నిరంతరాయముల్.

శా. కద్రూజాంగదుతోడఁబుట్టువు శర ♦ త్కాదంబినీచంద్రికా
చిద్రాపాంచిత పద్మగర్భముఖరా ♦ జీవాళిహంసంబు వ
ర్ణద్రాక్షాఫలకీరి శారద కృపన్ ♦ రామానుజామాత్యు వే
దాద్రిస్వామికి నిచ్చునిచ్చలును వి ♦ ద్యాబుద్ధివాక్సిద్ధులన్. 4

ఉ. ఈచిగురాకు నీప్రసవ ♦ మీపువుఁదేనియ యెంతయొప్పెడిన్
జూచితిరే! యటంచుఁదన ♦ చుట్టు శుకాదులుఁగొల్వఁగాఁగ ప
ర్ధాచితచంద్రగాంగజల ♦ మైనశివాహ్వయకల్పశాఖి వే
దాచలమంత్రికీర్తికల ♦ శాబ్ధిని వెన్నెలమాడ్కిఁ జూపుతన్. 5

ఉ. చిద్రసవేదియౌకొదమ ♦ చిల్కకు విష్ణుసహస్రనామముల్
ముద్రితి మోము మోవినిడి ♦ ముక్కుచు గోరునమేనుదువ్వుచున్
భద్రసిధానమై వెలయు ♦ పర్వతకన్య విహారిమంత్రి వే
దాద్రికి విష్ణుభక్తిమహిమాతి ♦ శయంబు నయంబునీవుతన్. 6

సీ. సూత్రవతీదేవి ♦ సొబగుపాలింట్లపై
మలుపచ్చిగందంపు ♦ వలపుతోడ
శిరసులువంచు ని ♦ ర్జరకోటిఁ బనిగొను
తనసినువేత్రహ ♦ స్తంబుతోడఁ
బనియేమియని విన్న ♦ పము సేయు సుమనోర
థములైన దివ్యాయు ♦ ధములతోడ
బ్రహ్మాండకోటుల ♦ పారుపత్తెము లెల్లఁ
గనియున్కి నిద్దంపు ♦ మనసుతోడ
గీ. శార్ఙ్గి రెండవమూర్తియై ♦ జగము లేలు
మునిమనోహరి శ్రీసేన ♦ మొదలియార్యు
చేయుపను లెల్ల సఫలముల్ ♦ సేయుఁగాత
ములరి రామానుజయ్యవే ♦ దాద్రిపతికి. 7

శా. మీఁదం దారధరాధరంబుగల యా ♦ మేరున్నగంబాలిత
త్త్వాదృక్తుండరుచి స్థలిర్చ్ఛుభగయా ♦ ధన్వాద్రి హేమప్రభా
ప్రాదుర్భావశుభప్రభుండుమనుచు ♦ న్రామానుజామాత్య శ్రీ
వేదాద్రీశు విహారమందిరు జగ ♦ ద్విఖ్యాతకీర్తీశ్వరుస్. 8

సీ. ధరణీభరముదాల్చు ♦ తనచేవయంతయు
భుజపరిఘంబులఁ ♦ బొంకపఱచి
మానుమిన్నగసిరియైన ♦ తనప్రజ్ఞయంతయు
మతివిశేమునందు ♦ మస్తరించి
దైత్యాదివశమైన ♦ తనచిత్తమంతయు
నినుమగౌరవమున ♦ నివ్వెరించి
తనువువెన్నెలగాయు ♦ తనమూర్తియంతయు
గిరివైభవమునఁ ♦ గీలుకొలిపి
గీ. వేషనిఖిలప్రపంచవి ♦ శేషశాలి
నిత్యముక్తుల కాద్యుఁడై ♦ నిలుచుమేటి
చారుచాతుర్యరామాను ♦ జయ్యపుత్రుఁ
గరుణనెదప్రమంత్రిశే ♦ ఖరుని మనుచు. 9

క. పుట్టకుఁబుట్టుటమేలం
బెట్టుపురుషునుపచ్చిపుట్ట ♦ వేసియనఁపెల్గొఁ
బుట్టు నన నమృతముట్టుదు
పుట్టనిసుపుసత్కవిత్వ ♦ ముల్లసిల్లింతుక్ 10

క. ఇట్టాతరానియోగిమ
ఘుట్టమునకునడవ యచ్చు ♦ కట్టినమునిగా
ట్పట్టాభిషిక్తుఁ దనముల
పుట్టినవెలవయిన వ్యాస ♦ ముని స్తుతింతుక్. 11

తే. వ్యాస వాల్మీకి ముఖసూక్త ♦ వైభవముల
నేర్పుమీరంగసజకావ్య ♦ దర్పణముల

సరసమానసముల నేలు ♦ పలుచుకీర్తి
భవుల నన్నయభట్టాది ♦ కవులఁ దలఁతు. 12

ఉ. చాటుకవిత్వతత్త్వరస ♦ సాగరపారగులయ్యు సత్కవుల్
పాటిగఁబట్టివిందురొకఁ ♦ పాటివిగావన కన్యకావ్యముల్
కైటభవైరిమానవతికి ♦ భామణిశ్రీసతిఁ బేరురంబునన్
మాటియు నీటికెంపుబహు ♦ మానముగంబదకింబుఁ జేయుఁడే. 13

తే. తప్పుగలిగినచోటనే ♦ యొప్పుఁ గలుగు
సరసి కావలె కవితల ♦ యవగుణముల
సరసకవి తావపోకుల ♦ సరణియందు
నమృతధారా ప్రవాహంబు ♦ లహుగదె. 14

తే. కానదోషాత్ములైనను ♦ సత్కవులకితను
గరిమవహియింపఁ గవిరాజ ♦ కావ్యమహిమ
బహుళపక్షంబుచీఁకటి ♦ బహుళమగుట
జాయవెన్నలతఱితీపు ♦ సేయుకరణి 15

వ. అని నిఖిలభువనప్రధానసస్యంబులగుమాన్య దైవతంబులంగొని యాడి మాఘ మొదలయు కవిస్రష్టల నభినుతించి యుగంచితంబగు కవిత్వ తత్త్వంబునంగలగరిమంబు బరిశీలించి నంచకులగు కొంచెపుఁ గవులరవళి యదలంచి సంచారితోత్కటపద్యంబు బగునగ్గన మేఖలా వలయంబుసంగల పంచమనిష్ఠనరత్నంబులకుఁ బ్రియత్నపూర్వకంబుగ నభివందనంబాచరించి 16

క. వాక్కాంతాశ్రియభట్టరు
చిక్కాచార్యుల మహాత్ము ♦ శ్రీగురుమూర్తిన్
నిక్కపుభక్తి భజించెద
నిక్కావ్యకళాకలాప ♦ మీడేఱుటకున్.

క. కవణింతు నొక్క శ్రీభా
గవతచరిత్రంబుఁ బరమ ♦ కల్యాణనము
ద్భవభవనాంబుజతుర్దశ
భువనమహారత్నసూత్రి ♦ ముగఁ దగుసరణిన్. 18

వ. అని యిట్లభినవ ప్రబంధనిర్మాణ కౌతూహలాయత్తచిత్తుండ
నగుచు నేయున్న సమయంబున. 19

సీ. తనకులాచారవ ♦ ర్తన వైష్ణవాచార
పర్యాయముల కొజ్జ ♦ బాతియనఁగఁ
గనమాన్యతము పురా ♦ తనసత్యనిధులయు
న్నతికిఁబుట్ట ప్రతి ♦ ష్ఠితము గాఁగఁ
పెంపుమీరి సిరిశా ♦ స్త్ర[illegible]హాస్య[illegible]లు [illegible]
ముగఁ [illegible] ♦ ముక[illegible]గాఁగ
[illegible] యుగ[illegible] ♦ మొ[illegible] [illegible]
[illegible] ♦ [illegible]గాఁగ
[illegible] వెలయు[illegible] ♦ [illegible]
[illegible]భూపాల [illegible] ♦ [illegible]
[illegible]భయుతుండైన [illegible] ♦ జయ్యసుతుఁడు
[illegible] గురిచే ♦ దాది[illegible] 20

మ. [illegible]పులుం[illegible] శాసకులున్ [illegible]రములు నలం ♦ కారఖ్యులున్ బాహ్ములున్
ధవళాక్షు[illegible]యుండు నింద కొలువై ♦ తా [illegible]
ధవళంబైనసువర్ణకుంభయుతసౌ ♦ ధాబంధునావాసమై
నివిధానామ్న యపురాణగుంభసక[illegible] ♦ లిప్తిమన బ్రమోదంబునన్ 21

క. నను రామకృష్ణకవిఁ గవి
జనసహాకారావళీవ ♦ సంతోసనసూ
క్తినిధి బిలిపించి యర్థా
సనమునఁ గూర్చుండఁబనిచి ♦ చతురత ననియెన్ 22

సీ. జగతి సొబగుల నె ♦ న్నఁగఁగావ్యధారల
ఘనుఁడ వాశువునందుఁ ♦ గరము మేటి
వఖిలభూమిపాల ♦ కాస్థానకమలాక
రోదయతరుణసూ ♦ ర్యోదయుఁడవు
శైవ వైష్ణవ పురా ♦ ణావళీనానార్థ
రచనాపటిష్ఠైక ♦ రమ్యమతివి
లౌకికవైదిక ♦ లక్షణచాతుర్య
ధైర్య ప్రభారూఢ ♦ కార్యచణుఁడ
గీ. వరయ భూమికుచాగ్రహా ♦ రాభమైన
శ్రీతెనాల్యగ్రహారాని ♦ కేతవగ్రి
శాఖికాకోకిలమవీవు ♦ సరసకవివి
రమ్యగుణాకృష్ణ! రామయ ♦ రమాకృష్ణ! 23

క. కౌండిన్యసగోత్రుఁడ వా
ఖండలగురునిభుఁడ వఖిల ♦ కావ్యరసజ్ఞుం
మండనకుండలుఁడవు భూ
మండలవినుతుఁడవు లక్ష్మ ♦ మాంబతనయా! 24

క. యశము గలిగించు సిమ్మని
విశదోక్తులఁ బౌండరీక ♦ విభుచరితఁ జెతు
ర్దశభువనవినుతముగ శుభ
వశమతి నాపేరనుడువు ♦ వరతత్త్వనిధీ. 25

ఉ. స్కాందపురాణనీరనిధి ♦ కౌస్తుభమై ప్రభవించు దేవకీ
నందనుసత్కథోద్యమము ♦ నవ్యకవిత్వకళాకలాపమున్
కుందనముం ఘటించి కడుఁ ♦ గ్రొత్తగు సొమ్మొనరించి విష్ణుసే
వందిలకించు నప్పురము ♦ వైష్ణవకోటి నలంకరింపుమా. 26

మ. ఉదయం బస్తనగంబు సేతువు హిమ ♦ వ్యూహంబునం జుట్టిరా
విదితంబైనమహిన్ మహాంధ్రకవితా ♦ విద్యాబలప్రౌఢి నీ
కెదు రేరీ? సరసార్థబోధఘటనా ♦ హేలాపరిష్కారశా
రద నీరూపము రామకృష్ణకవిచం ♦ ద్రా! సాంద్రకీర్తీశ్వరా! 27

వ. అని సంభావించి కనకాంబరాభరణంబులం బ్రసాదించి యాప్రధానపంచాననుండు.

మ. పలుకుందొయ్యలిమాళికాంతి కెనయౌ ♦ బాగాలు నయ్యింతిచె
క్కులఁబోలుం దెలనాకు లయ్యువిదప ♦ ల్కుల్వంటికప్రంపుఁబ
ల్కులతోఁ గూడినవీడియం బొసఁగె నా ♦ కుం బద్మనాభార్చనా
కలనాపావనహస్తకంకణఝణ ♦ త్కారంబు తోరంబుగన్. 29

వ. ఇట్లు లోకోత్తరగుణోత్తరుండగు నాప్రధానశేఖరుండు పరమపురుషపరికరచరిత్రంబునకు నర్హశ్శ్రవణుండగుట తీర్థంబును స్వార్థంబును జాడుపుండదేవరప్రసాదంబును పుణ్యంబును బురుషార్థంబును నయ్యె నయ్యభ్యుదయంబునకుఁ గల్యాణాచారంబుగాఁ గృతిపతి వంశావతారం బభివర్ణింపఁబూని. 30

సీ. మిగులఁ గన్నోడవిన ♦ బిగువ యెక్కుడుగాని
కరుణాకటాక్షవీ ♦ క్షణమువాఁడు
దంష్ట్రాగ్రటంకన ♦ ర్ధనము యెక్కుడుగాని
ముద్దుఁజందురు నేలు ♦ మోమువాఁడు
నరమృగదేహ వి ♦ స్ఫురణ మెక్కుడుగాని
బహుకోటిమదన రూ ♦ పంబువాఁడు
దైత్యుదండించు ను ♦ ద్ధతియె యెక్కుడుగాని
శ్రితజనావనకలర ♦ క్షించువాఁడు
నాఁగ గరుడాద్రిసింహాస ♦ నమున నుండి
యెల్లజగముల నేలు ల ♦ క్ష్మీశ్వరుండు

శ్రీయహోబలనరసింహ ♦ నా క కుండు
శఠమఠనగోత్రమంత్రి ర ♦ క్షణ మొనర్చు. 31

చ. జఠర వసత్ప్రపంచసుర ♦ సత్త్వమతుల్యుఁ డశేషయోగిరా
ణ్మరహృదయుండు మానిజన ♦ మాన్యుఁడు సన్నుతముక్తికామినీ
కఠినకుచద్వయీనిహిత ♦ కాంచనమాలికహేలికల్పుఁ డా
శఠమఠణార్షిశేఖరుఁ బ్రి ♦ [illegible] యొనర్పఁదగుం జగంబులన్. 32

శా. ఆవాచంయమవంశసాగరమున ♦ నవ్యాహతైశ్వర్యల
క్ష్మీవంతుండు విహారికర్త సచివ ♦ శ్రేష్ఠుండు విద్యాహాయ
గ్రీవుం డన్నయమంత్రియవ్విభుని స ♦ త్కీర్తిస్ఫూర్తి [illegible] చు నీ
ద్యావాపృథ్వ్యవకాశ [illegible] ♦ [illegible] పార [illegible] తన్. 33

ఉ. ఆసదివాపవాసము [illegible] ♦ [illegible] చెల్వగులక్ష్మమాంబ [illegible]
[illegible] లక్ష్మి [illegible]
వాసవ [illegible] ♦ [illegible] గ్రస్తులన్
జేసిన మూర్తి మేలు [illegible] ♦ [illegible] 34

ఉ. అన్నయ లక్ష్మమాంబ సుతు ♦ [illegible] రాజుసం
పన్నుఁడు రంగరాజుఁ బ్రీతి ♦ [illegible] రాజుఁబోల్చి రా
సన్నుతభాగ్య [illegible] ♦ [illegible] యా
భ్యున్నతి నీతిరీతి జయ ♦ మొప్పఁ [illegible] నేర్చు [illegible] మే! 35

క. ఆమువ్వురిలో రంగ సు
ధీమణి దీపించె వంశ ♦ [illegible]
శ్రీమహిత గంగమాంబా
రామా రమణీయరాగ ♦ [illegible] 36

క. ఆరంగరాజు కీర్తులు
శ్రీరంగనివాసహాస ♦ [illegible]

జేరంగ దిగుచునహితులఁ
బారంగా నెగుచునతని ♦ బాహాసి యుఁక్   37

సీ. శ్రీమదష్టాక్షరీ ♦ సేవైకనిపుణుండు
గీతార్థసారసం ♦ కేతవేది
పరిచితదివ్యప్ర ♦ బంధసంధానుండు
మహితసౌందర్యన ♦ మనువిదుండు
వితతప్రభాసిత ♦ విజ్ఞానకోవిద
నిజసమయూనస ♦ నిపుణబుద్ధి
సరసరామాయణ ♦ సప్తకాండఖ్యాత
యూళవందారు స్తు ♦ వాభిశోభి

గీ। సలిలనిధిజాల జంఘాల ♦ జలవిశాల
ఘూర్ణిపాళీభయాక్రాంత ♦ ఘోరమభూము
శంకితాత్మప్రతాపనై ♦ శ్వాసరుచు
గంగమాపాత్రిణవిఘుడఁపొప్పు ♦ రంగరాజు   38

తే. దశరథేశ్వరు భార్యయై ♦ ధన్యమహిమ
మున్ను కౌసల్య శ్రీరాముఁ ♦ గన్నకరణి
రంగయామాత్యు సతియైన ♦ గంగమాంబ
మహిమరుస్మ్రతి శ్రీరామ ♦ మంత్రిగనియె   36

క. ఆరామ [illegible] వాహిని
వాగాన్నిధు లేదు దాఁటు ♦ వసుమతి మున్నే
శ్రీరామరాజు వాహిని
వారాన్నిధు లేదు దాఁటి ♦ వర్ధిలునవలక్   40

సీ. పుడమిపై నడనేర్చి ♦ యడుగుబెట్టుఁడునాఁడె
ధర్మంబునాల్గుపా ♦ దములనిలిపె
జిలిబిలిపలుకులు ♦ పలుకనేర్చిననాఁడె
సత్యభాషాహరి ♦ శ్చంద్రుఁడయ్యె

వరుసమీఁదటివ్రాలు ♦ వ్రాయనేర్చిననాఁడె
కమిచి దిక్కులజయా ♦ కములు వ్రాసె
మఖవ్రతస్ఫూర్తి ♦ ముంజిఁ గట్టిననాఁడె
కవులఁబ్రోచుటకుఁ గం ♦ కణముఁ గట్టె

గీ. సంబరాంబిక కళ్యాణ ♦ మైననాఁడె
వాసిగలకీర్తి లక్ష్మికి ♦ సేసవెట్టె
ధైర్యహేమాద్రిప్రజ్ఞశాలి ♦ తనపుఁబాండు
రంగయామాత్యవరుని శ్రీ ♦ రామమంత్రి.

సీ. సంప్రాప్తతాంత్రహస్ఫూర్తి ♦ సింహాసనుండు నృ
సింహవిక్రముఁడు నృ ♦ సింహశౌరి
త్రయ్యంతవాసనా ♦ గ్రహబుద్ధి నొయ్యారి
యొయ్యారిరామాను ♦ జయ్యగారు
గంగాతరంగసా ♦ రంగలాంఛనదీప్తిఁ
బొంగుకీర్తికి రాజు ♦ రంగరాజు
శరణాగతత్రాణ ♦ కరుణాచరణకేళి
నందరాజులుబోలు ♦ వరదరాజు

గీ. సన్నగశ్రీరామవిభునికి ♦ సంబమకును
గలిగి రాచంద్రతారార్క ♦ గతిఁబ్రశస్తి
నలువురాత్మజు లౌదార్య ♦ సలిలనిధులు
భుజగశాయికి నాలుగు ♦ భుజములట్లు. 42

గీ. అందునగ్రజుఁ డఖిలవి ♦ ద్యావినోది
శ్రీనృసింహాఖ్యసన్మంత్రి ♦ సింహమలరు
లీల లక్ష్మమ్మ తనకుని ♦ ల్లాలుగాఁగ
వెలఁగె లక్ష్మీనృసింహావి ♦ శేషముద్ర. 43

క. శ్రీనరసింహాని లక్ష్మి
మానవతికి వెంగళాఖ్య ♦ మంత్రీశ్వరుఁడున్

గోనప్పయు ననదగువి
ద్యానిధులిరువురును బుత్రు ♦ లైరి మని రవనిన్. 44

క. నయ వినయంబుల కైవడి
జయతేజములట్లువిభవ ♦ శమముల క్రియ స
వ్యయయశులు వెంగళయ కో
నయ లిరువురు వెలసి రవని ♦ నాథార్చితులై, 45

క. ఆవెంగళమంత్రీశ్వరు
దేవికి శ్రీయాభళాఖ్య ♦ తిలకవతికి రా
ధావిభు దేవేరియు నల
కావేరియు నీడుజోడు ♦ గాదిన కళలన్. 46

క. గానకళాతుంబురుఁ డనఁ
గా నయవిద్యావివేక ♦ గాదెవలక్ష్మ
జని యనంగా నిద్ధరఁ
గోనప్రభుఁ డొప్పుమంత్రి ♦ కులతిలకంబై. 47

తే. ఆ విదేహాధిపతిపుత్రి ♦ యాత్మభార్య
గాఁగ విఖ్యాతిఁబొందు రా ♦ ఘుని కరణి
రాఘవాంబా ఘనాఘుఁడై ♦ ఖ్యాతిమీరు
శ్రీనృసింహునికోనప్ప ♦ సిరులకుప్ప. 48

ఉ. సామజరక్షణుం గొలిచి ♦ సన్నుతి కెక్కినభాగ్యశాలి శ్రీ
రామచమూప శేఖరుని ♦ రంగనమంత్రి ననంతమాంబికా
స్వామి నుతింతు మన్మథభు ♦ జానతపుష్పధనుర్మఘాళిధా
రామధురోక్తిగుంభనస ♦ రస్ఫురణాపరిణాహచాతురిన్. 49

చ. ఉరుమతి రంగమంత్రితన ♦ యుల్ విలసిల్లిరి పుల్లమల్లికా
హారదరహాసహీరహిమ ♦ హారపటీరయశోధురంధరుల్.
వరదయగల్గువారు గుణ ♦ వంతులు శాంతులు కాంతిచంద్రముల్
వరదయమంత్రిపుంగవుఁడు ♦ వాసవతుల్యుఁడు రాఘవయ్యయున్

క. రంగయవరదామాత్యు వి
హంగమవిభు గమన భజన ♦ హంసధ్వజు సా
రంగధరహారనిభవా
గ్గంగాశృంగారితాస్యు ♦ కవులు నుతింతుర్. 51

సీ. సమకూర్పఁగా నేర్చు ♦ సకలవైష్ణవశాస్త్ర
సిద్ధాంతశుద్ధాంత ♦ సిద్ధిగరిమ
హావణింపఁగా నేర్చు ♦ నఖిల లాంఛసీచక్ర
సామ్రాజ్యపూజ్య వి ♦ శాలలక్ష్మి
వలపింపఁగా నేర్చు ♦ వాలారుఁజూపుల
కోపులు చూపు చ ♦ కోరదృశల
బాలింపఁగా నేర్చు ♦ బాంధవకవిగాయ
కార్థార్థినివహంబు ♦ ననుదినంబు
గీ॥ దండనాథునిమాత్రుఁడె ♦ దశదిశాన
కాశసంపూర్ణ విజయప్ర ♦ కాశశాలి
రంగయామాత్యువరదయ్య ♦ ప్రకటశౌర్య
ధారి వాచా ధరాధర ♦ ధారికయ్య,

క. తిమ్మాంబ యక్క మఱియు సర
దమ్మయు వరదప్పభార్య ♦ లై వెలసిరి తే
జమ్మున శక్తిత్రయము వి
ధమ్మున సకలోన్నతప్రౌ ♦ ఢాప్రతమతిన్, 52

ఉ. మున్నొకరాఘవుండు తల ♦ మోచిభజించు విభీషణాదులన్
మన్ననఁబ్రోచె గాంచెనను ♦ మాటలె కాని గుణప్రసన్నతన్
బ్రిన్నదనంబుఁ జూపఁగల ♦ రంగయరాఘవమంత్రి నిచ్చలున్
వన్నెకుఁదెచ్చునిచ్చు సభ ♦ వాంఛితవస్తువు లర్థికోటికిన్. 54

క. తేజమున రాఘవునియం
భోజేక్షణతిమ్మమాంబ ♦ పోల్పందగునా

రాజీవవదనశారద
రాజార్ధకిరీటపూర్ణ ♦ రాజసభాస్యా. 55

క. శ్రీరామమంత్రివరద సు
ధీరత్నము కులవధూటి ♦ దీపించుయశో
దారమణిరమణవిష్ణు
శ్రీరంజితకొండమాంబ ♦ చిరపుణ్యమునన్ 56

క. ఆదంపతులకుగలిగిరి
గాదిలిసత్పుత్రవరులు ♦ గనుగొండనయున్
శ్రీదనరు సి బళయ్యయు
వేదస్మృతిబాయమూన ♦ విసయనయుగలీ 57

క. కనుగొండ యుతసుధర్మయు
పెరుగొండనా నసని [illegible] ♦ [illegible] వే
చన [illegible] కన [illegible] డ
కను [illegible] డ న [illegible] ♦ [illegible] 58

ఆ. అతనిసోదరుండు ♦ మాతక [illegible] భూరి
గురుడు బాహుబోక ♦ సురభి వెలయు
నె [illegible] ఖ్యమంత్రి ♦ యాంబ! యీతని
జయమునన యముసుదు ♦ జనులు బాగ 59

ఉ. ఇమ్మనవద్యహృద్యసము ♦ దీర్ణగుణాళికిఁ గల్పవృక్షపుం
గొమ్మనసీనదానగుణ ♦ గుంభనసంభృతిఁ బద్మనాభుఁగ
న్నమ్మనరామరస్తుతజ ♦ యస్థితి కొబళమంత్రిభార్యనూ
నమ్మను యమ్మదద్వాద ♦ యాఃకు నేసతు లేదుధారుణిన్ 60

వ. ఏనవిధాన్వవాయ పయఃపారావారంబునకుఁ దారకాకమనాకృ
తియగుకృతిపతి తెరంగెట్టిదనిన 61

ఉ. మానితరాజితద్యుతీస ♦ మంచితమోహనమూర్తి వైష్ణవ
జ్ఞానపరాయణుం డమృత ♦ సాగరరాజగభీరుఁ డర్థిసం

తానసురద్రుమంబతఁడు ♦ దానన నానత శాత్రవుండు రా
మానుజమంత్రి వర్ధిలు మ ♦ హామహుఁడై నిజవంశకర్తయై. 66

సీ. కలపత్రమిడవచ్చుఁ ♦ గలఁగాంచునప్పుడైనఁ
గోరికఁ బరకాంత ♦ గోరడనుచు
ముడియవైవఁగ వచ్చు ♦ మొనదారసించిన
శూరత్వమును వెన్ను ♦ చూపఁడనుచు
దిబ్బె మెత్తగఁవచ్చు ♦ సుబ్బరంగుకల్మి
మేరమీరినరీతి ♦ మెలఁగడనుమఁ
జేసాఁపఁగావచ్చుఁ ♦ శివుమీఁద నేనియు
బూనిక తోఁబల్కఁ ♦ బొంకఁడనుచు
గీ. జలధివలయితవసుమతీ ♦ స్థలవతంస
భాసురాంచిత సమాశ్రిత ♦ పారిజాత
శఠమర్షణగోత్ర ధనమంత్రి ♦ చక్రవర్తి
యైన రామానుజయ్యకు ♦ నైకసంగి. 63

శా. రాధానాథపదాబ్జభృంగ మగునా ♦ రామానుజామాత్యు తే
జోధారాసి భానుభానురుపమం ♦ బూహట్టు మిత్రావళిన్
దోఃప్రధంబుం బ్రతిపక్షకైతవనిరు ♦ ద్ధోప్రభంబు నిర్వక్రిియా
సాధుత్వంబు వహింపనున్నసుతను ♦ స్సంబాధముల్ నూఱఁగన్ 64

క. కామగవీ సురతరువులు
వేమాఱును నిచ్చుఁ దవులు ♦ విడి బేరముగా
రామానుజయ్య దాన
ప్రామాణికముద్ర కొంగు ♦ బంగారముగన్ 65

శా. ఆ రామానుజమంత్రిచంద్రుఁడు వివా ♦ హంబయ్యె నెయ్యంబుతో
భారద్వాజ పవిత్రగోత్రనిధికిన్ ♦ బల్పాటి కన్నయ్యకున్
గారామైన కుమారికాతిలకమున్ ♦ గౌరీధరాశారదా
మారామాపర మప్రసిద్ధమతి న ♦ మ్మాజమ్మఁ దేజంబునన్ 6

సీ. తోడవులు పెక్కులు ♦ దోడవియుండెనె కాని
సత్యంబు తనకు ని ♦ జాలతోడవు
చుట్టాల సురభియై ♦ సొబగు నొందెనె కాని
నెనరైన చుట్టంబు ♦ దనకుఁ గీర్తి
కులదైవతం బహో♦బలనాథుఁ డనె కాని
పతిమూర్తి పరమయై ♦ వతము తనకుఁ
జక్కఁదనంబులు ♦ సహజంబులనికాని
తనచక్కఁ దనము వ ♦ ర్తనమునంద
గీ. యనఁ గవిలసిల్లె నిఖిలవిద్యారహస్య
పరమవిజ్ఞాన పాండిత్య ♦ భద్రమూర్తి
విప్రసురశాఖి రామాను ♦ జప్రధాన
మహాత్మ యర్థాంగలక్ష్మయ ♦ మాన్యమహిమ. 67

క. ఇమ్మహిఁ గమ్మాన [illegible]
సమ్మాన్యమ్ములకు [illegible] ♦ [illegible]
[illegible]మ్ములఁ [illegible]
త్రిమ్ముల [illegible] ♦ తాజిత [illegible]ఘుల్ 68

సీ. మహేశనిభ సము ♦ న్నిద్ర [illegible]
విద్యావితార వే ♦ దాద్రిశౌరి
విష్ణుపదధ్యాన ♦ నిష్ఠాతవిజ్ఞాన
కృష్ణుండు శ్రీరామ ♦ కృష్ణమంత్రి
శరశరచ్చంద్రికా ♦ హారహీర హిమహీర
కరకీర్తి వరశయ్య ♦ తిరుమలయ్య
పద్మలిత త్యాగ ♦ లక్ష్మీకరోద్యోగ
లక్ష్మలక్షిత మూర్తి ♦ లక్ష్మఘనుఁడు
గీ. ననఁగ వెలసిరి రామాను ♦ జయ్యసుతులు
దశరథక్షోణి పాలనం ♦ దనసమృద్ధి

దైవతేశము డావళ ♦ దంతరేఖ
నురగపర్యంక నిజచతు ♦ ర్వ్యూహలక్ష్మి. 69

ఉ. ముద్రితవైరి వక్త్రులగు ♦ ముప్పురుతమ్ములుఁ బంపుసేయ వే
దాద్రివిహారి మందిరుఁ డ ♦ హర్పతితేజుఁడు రాజిలున్ యశో
భద్రుఁడు రామభద్రుని ప్ర ♦ భావనయుఁ గురుభక్తియున్ బ్రతా
పద్రవిణప్రసిద్ధి యును ♦ బంధుజనంబు ప్రియంబుసేయగన్ 70

సీ. పట్టెవట్రువయును ♦ బరిపుష్టి తలకట్టు
గుడిసున్నకియ్యయు ♦ సుడియుముడియు
నైత్వంబు నెత్వంబు ♦ నందమందంబు
గిలకయు బొత్తులు ♦ నిలుపు పొలుపు
నయము నిస్సందేహ ♦ తయు నొప్పుమురువును
దర్పిచ్చి చేసిన య[illegible] ♦ లేనరుల [illegible]యును
షట్వర్గ సు[illegible]యు ♦ [illegible]యును
[illegible] ♦ [illegible]దగినియుఁ
గీ. గీలుకొన వ్రాయసంబులు ♦ వ్రాయువారు
[illegible]కుకొనకును జేతప్పు ♦ గొనకయుండు
లలితముక్తాఫలాకార ♦ నిలుసనమున
మతిమరున్మంత్రి వేదాద్రి ♦ మంత్రివరుడు. 71

తే. మాంద్రిమోహవిహారి వే ♦ దాద్రిరాజు
దానధారార్ద్ర మఖిలప్ర ♦ ధానసగుం
వెచ్చ పెట్టుటఁదలఁకియో ♦ విబుధతటిని
తరుణశశినాప్రి జడలలో ♦ డాగియుండు

ఉ. చేతులదిర్చ్పఁచుఁగా బ్రభుల ♦ చెంతల నూరక దార్వసీతులై
యేతులఁబోవుచున్ దిరుగు ♦ నిప్పటిమంత్రులతంత్రులిందఱున్
భూతలకల్పవృక్షముఁ బ్రి ♦ భూతగుణాఢ్యుని సర్వలోకవి
ఖ్యాతు వినీతు వేదగిరిఁ ♦ గాతరచిత్తులుపోలనేర్తురే. 73

సీ. కరుణించి చూచెనా ♦ కవిగాయకార్థార్థి
నివహగేహంబుల ♦ నెరయు సిరులు
కోపించి చూచెనా ♦ కొంటతో నెనవచ్చు
ననవచ్చునతఁడైన ♦ నవని దూఱు
మెచ్చి మన్నించెనా ♦ మెదుకపాలసుఁడైన
దొరతనంబున నిల్చి ♦ పరిఢవించు
బొందుగావించెనా భువి నెట్టిఖలునకు
నాదటకరుణాప్తి ♦ సాదమొసఁగు
గీ. మంత్రిమాత్రుండె దుర్మంత్రి ♦ మథనకథన
చారుచర్యాచమత్కార ♦ చక్రవర్తి
యద్రివిభుఁడు విహారివే ♦ దాద్రి రామ
భద్రపాదసరోరుహ ♦ బంభరంబు. 74

మ. జలజాతాంఘ్రిసరోజషట్పదము వి ♦ శ్వామిత్రగోత్రోద్భవుం
డలఘుప్రాభవుఁ డర్థిలోకసులభుం ♦ డైకీర్తిఁ బెంపొందు నా
కలకాళాస్తితనూభవన్ సుగుణల ♦ క్ష్మన్ దిర్మలాంబన్ప్రభల్
నెలయంగా కులకాంతఁజేసి వెలసెన్ ♦ వేదాద్రి భద్రోన్నతిన్. 74

సీ. వృషభేంద్ర గమనుఁ డై ♦ వేదాద్రినాథుండు
గిరిరాజతనయ యై ♦ తిరుమలాంబ
వేదనిశ్వాసుండు ♦ వేదాద్రినాథుండు
ధృతి సారగాంబ యై ♦ తిరుమలాంబ
విహగేంద్రగమనుఁ డై ♦ వేదాద్రినాథుండు
శరధిరాజ యై ♦ తిరుమలాంబ
విబుధాధినాథుఁ డై ♦ వేదాద్రినాథుండు
ధర శచీదేవి యై ♦ తిరుమలాంబ
గీ. యనఁగ ననుకూలదాంపత్య ♦ వినుతమహిమ
హరువుదీపించె నార వే ♦ దాద్రివిభుఁడు

హరియశుఁ డైనకలకాళ హస్తితనయ
తిరుమలాంబయునిత్యవ ♦ ర్ధిష్ణులక్ష్మి 76

సీ. వేదమార్గప్రతి ♦ ష్ఠాదైవతజ్యేష్ఠుఁ
డభ్యస్తషడ్దర్శ ♦ నార్థరాశి
యతిరాజరచితభా ♦ ష్యగ్రంథనిర్ణేత
యఖిలపురాణేతి ♦ హాసకర్త
బంధురదివ్యప్ర ♦ బంధానుసంధాత
పంచసంస్కారప్ర ♦ పంచచతురుఁడు
వాధూలమునిచంద్ర ♦ వంశవర్ధనమూర్తి
సకలదేశాచార్య ♦ నికరగురువు
గీ. పట్టమేలుఁగు శ్రీరంగ ♦ పతికి సన్న
గారిగర్భాంబురాశిని ♦ హరిరత్న
సారసాహిత్యసర్వస్వ ♦ సయ్యు నేటి
యాళవందారుకం.గాళ ♦ యప్పగారు. 77

శా. తత్త్వాద్యగ్రిమభవప్రభావనిధిఁ గం ♦ దాళప్పగారి స్వయా
యత్తస్వాంతు నితాంతశాంతియుతు లో ♦ కాచార్యవంశ్యున్ సుధీ
చిత్తాంభోరుహభానుఁ గొల్చుచుఁ దదా ♦ శీర్వాదలబ్ధోన్నతిన్
హాత్రైన్ దానుఁ దూరిమంత్రిమణి నే ♦ దాదీగ్రసుఁడుద్యన్మిచిన్. 78

వ. వెండియు నవ్వెందాద్రిమంత్రీశ్వరుండు రవికులతిలకుండును రణరంగధీరుండును నంబునిధిగంభీరుండును భట్టరభావాంకుండును సకలంకుండును నవత్తారుమండలీకరగండుండును నుద్దండభుజాదండుండును నై పరనారీసహోదరుండ య్యును నితరసముపార్జితవధూవల్లభుండును గోపికాగోవిందుండయ్యు నీశ్వరలక్షణలక్షితుండును బొన్నాంచారుదేవి దివ్యశ్రీపాదపద్మారాధకుండయ్యును బ్రతిష్ఠాపిత పరమవైష్ణవకుటుంబవిశేషుండును నయిన ఘనుని.

గీ. గుఱుతుగలరాజు మంగయ ♦ గురువరాజు
పుత్త్రిపెదసంగభూపాల ♦ శత్రుజైత్రు

భానుసమతేజు డీద్యాన ♦ ధానభోజుఁ
గొల్చి వేదాద్రి నిత్యుల ♦ తుల్యులఁ దలిర్చు. 80

మ. విభవేంద్రుండు విమానశాసనమహా ♦ విఖ్యాతిరామానుజ
ప్రభువేదాద్రి లిఖించువాఁ డయనము తా ♦ రా పెద్దసింగావనీ
విభుచిత్తంబు నెఱింగి గంటమురవల్ ♦ విద్యావధూనూపుర
ప్రభవప్రోద్ఘరఘుళంఝుళారభటిసా ♦ భాగ్యంబుఁగల్పింపఁగన్. 81

చ. అతనిసహోదరుల్ వెలసి ♦ రార్యగుణాఢ్యులు రామకృష్ణుఁ డా
యతభుజశౌర్యుఁ డా తిరుమ ♦ లయ్యవిచక్షణ భవ్యసత్కళా
చతురుఁడు లక్ష్మణయ్యయుర ♦ సాతలనూతనకామధేనువుల్
చతురుపధావిధానసయ ♦ సాంద్రులుచంద్రులుకాంతిసంపదన్. 82

గీ. ధర్మనిర్ణేత వేదాద్రి ♦ కూర్మితమ్ము
డైనశ్రీరామకృష్ణప్ర ♦ ధాని వెలసె
లక్ష్మమాంబాధనాథుఁడై ♦ లక్ష్మతోడ
సదినారాయణునికృప ♦ ననుదినంబు. 83

క. ఇంతిం దిరుమలమంత్రియ
సంతసముఁ గోనియాడవలయు ♦ సాధ్వీహాయసగం
ప్రాంతోపవనాంత్రాంత్రా
సంతమున దన ప్రసన్నత ♦ కాంచితసూక్తిన్

క. శ్రీలక్ష్మణమంత్రిసన్నరు
లీలావతి వెంగళాంబ ♦ లేఖవిభువసూ
పాలితనానావిధుల
క్ష్మాంతకుణశోభ విభవ ♦ కీర్తుల నెలసెన్. 84

క. సోదరులు సుతులు సతులును
వేదోదితమార్గచర్య ♦ వినయము సయమున్
శ్రీదాంపత్యము నెసఁగఁగ
వేదాద్రి మహాప్రధాని ♦ వెలయుం గృతులన్. 86

షష్ఠ్యంతములు.

క. ఏవంవిధగుణమణిఖని
కావిర్భవదనఘకృపాక ♦ టాక్షునికి ల
క్ష్మీవల్లభచరణాంబుజ
సేవాహేవాకశీల ♦ శీలనమునకున్. 87

క. అంధకరిపుగంధమ్రమ
గంధాంధద్విపవిపక్ష ♦ గరుడత్పోత్రి
బాంధవబంధురకీర్తిసు
గంధిలభువనత్రయునకు ♦ ఘనవినయునకున్. 88

క. చతురుదధివలయవలయిత
కుతలభరణకరణభుజున ♦ కును సుజనునకున్
నుతిశాలికి జితవైరికి
హితకారికి సమదగమన ♦ హేలాకరికిన్. 89

క. వాణీశముఖముఖమఖరత
గీర్వాణనిర్వాణ పల్ల ♦ వితస్వాంతసుధా
పాణిసఖలేఖనీకల
రాణున కాచరితభూసు ♦ రత్రాణునకున్. 90

క. సంధారఘుపతికి వృష
స్కంధున కైదండయుగీన ♦ కష్ణునకుసమి
న్మాంధాతకు బాంధవశుభ
సంధాతకు ధాతకును వృ ♦ షభగమనునకున్. 91

క. భీమక్రోధాంధవిమత
సీమంతవతీలలామ ♦ సీమంతమణి

స్తోమాపాకరణపటు
శ్యామల తరవాలజయస ♦ హాయభుజాసకుర్. 92

క. రవికి రణరుచికి మతిభా
రవికి విమతసచివ గళిత ♦ గవపదభూషా
రవికి భుజాంతరమణిహా
రవికిని రుచిరాకృతికి ధ ♦ రాగ్రసుతికృతికిన్. 93

క. రామానుజార్య సుతునకు
శ్రీమంతున కర్థిసార్థ ♦ జీమూతమహా
స్తోమోన్నతికి విరూఢ
శ్రీమద్వేగాద్రి మంత్రి ♦ సింహాంబునకున్. 94

కథాప్రారంభము

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నాయొనర్పం బూనినప్రబంధకథ
మాహాత్మ్యంబునకుం గథావిధానం బెట్టిదనిన. 95

మ. తులితోత్కృష్టధ్వజసూతుండై వెలయుసూ ♦ తుంగాంచిముఖ్ శౌనకా
దులు క్షేత్రంబును వేల్పుందీర్థము బుధ ♦ స్తుత్యప్రభావంబులై
దళితైనస్తిమిరంబులై యిహపరా ♦ ర్థప్రాప్తిస్థానాలంబులై
యిలపై నొక్కెడఁగల్గెనే ననఘుయూ ♦ దిప్పు జెప్పవే నాప్పుడున్. 96

క. ఆఋషులప్రశ్న మంగీ
కారంబొనరించి పలుకు ♦ గథకుండు శ్రీనా
థారాధనసహితచర్యన్
బారాశర్యుం దలంచి ♦ ప్రాంజలియగుచున్. 93

వ. మహాత్ములారా యీపురావృత్తంబు త్రిగావృత్తంబుగా నుత్తమశ్లోకుండగు కృష్ణద్వైపాయనునవలన మున్నెఱింగిన యది కల దత్తెఱం గఖిలంబును మీయంతరంగంబులకువచ్చునట్లుగావిన్నవిం చెదవినుండని సూతుండిట్లనియె. 98

శా. శ్రీతాహార్గ్యసుతాళినీ వికచతా ♦ జీవంబు విశ్వేశ్వర
జ్యోతిర్లింగ విశుద్ధరత్నఖని మో ♦ క్షోపాయమార్గాబివే
లాతీరావనికుండి నామకగజా ♦ లానంబు గంగామృత
స్రోతోనిస్సృతి చంద్రగోకమన మిం ♦ చునగాశి శ్రీరాశియై 99

శా. పాలేయాచలకన్యకావదనసుం ♦ భత్పద్మసౌరభ్యము
గ్రోలంగల్గియుఁ దృప్తిలేక మనివా ♦ త్రో[illegible]శ్చా[illegible]గంధ్య[illegible]
లం[illegible]లిత్యముఁ [illegible] ♦ [illegible]
[illegible]. 100

సీ. [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
నాపా[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
దే[illegible] ♦ [illegible]
నాయు[illegible]భఁగాంచి ♦ యలఁగుభీరుప్ప[illegible]
[illegible]మొమ్మోముల ♦ [illegible]

గీ. మలినవర్తనుఁడును సుధా ♦ [illegible]లితమూర్తి
మించి వర్తించుమతి లేని ♦ మేదకుండు
[illegible]వస్త్యలఁ [illegible] ♦ మ[illegible]డఁ
[illegible]చముఖువీటు మే నోస ♦ రించెనేని. 101

క. ఆనంద కాననంబున
నా[illegible]క[illegible] కేశ ♦ [illegible]

పానం దగుముక్తిప్రమ
దానందిత హారనీర ♦ తరళోపమునై. 102

సీ. శ్రీకరోదయ వధూ ♦ లోకాననప్రభా
నాటిత బహుచంద్ర ♦ నాటనంబు
సమ్యగ్గగళితభూ ♦ షణరత్న మంజరీ
యోజితసధ్యా ప్ర ♦ పూజనంబు
కైలాస శైలసంకాశ ♦ సౌధనివేశ
కౌముదీక వచిత ♦ గగనతలము
విస్తీర్ణవిపణిసీ ♦ న్యస్తవస్తువ్రజ
ప్రకటిత రత్నగ ♦ ర్భాజఠరము

గీ. విపులఘనమాన తాండవ ♦ వేగమాన
లాంఛనధ్వజ పట్టప ♦ ల్లవ లలామ
[illegible] ♦ [illegible]
దీపిత బహు [illegible] కాంతి ♦ కాపురంబు. 103

చ. [illegible] ♦ [illegible]
[illegible] ♦ బంగరుకోటకు బెట్టినట్టికొ
మ్మలచెలువం [illegible] ♦ మారమణీమణిమొప్పరావియా
కులమొలనూలుపెట్టినను ♦ గోరి కనుంగొను వారు మెచ్చఁగన్. 104

క. పెరిగినతిరువిక్రమేశ్వరు
చరణాతులాకోటి యతఁడు ♦ సంహృతదేహ
స్ఫురణుండగునపు డూడిన
కరణిం బురికోట యొప్పు ♦ గనకమయంబై. 105

చ. పరిఘనిజాశ్రయంబుపరి ♦ పాటిఁ దలిర్పఁబదారువన్నెబం
గరుపునసైనరాజగృహ ♦ కల్పనకర్ణికగాఁగ గంధసిం
ధురములు తేటులై మొరయఁ ♦ దోరపుఁగొమ్మలు తేకులట్లుగా
ధరయనుకొల్నిలో మొలచు ♦ దామరపూవనఁగోట యింపగున్. 107

క. పురి రాజాముఖుల కీర్త్యం
   బరవాహిని భుజగపురికిఁ ♦ బలువిడి జని యం
   దిరవుకొన నెడముచాలమి
   మరలినతఱి బుగ్గలనఁగ ♦ మను సౌధంబుల్. 107

ఉ. నాకనదీప్రదీప్తపులి ♦ నంబుల నిచ్చలు నిల్చి సన్మునుల్
   సైకతలింగపూజనము ♦ సల్పుతఱిన్ రమణించుతత్పతా
   కాకలకింకిణీరవము ♦ ఘంటలు గ్రాఁగుట ధూపధూమముల్
   పైకొలుపు న్నమర్త్యగతి ♦ బర్వె మొగుళ్గులు ధూపధోరణిన్. 108

చ. చదువుల పుట్టినిల్లు శమ ♦ సంపదయిక్కలు పుణ్యలక్ష్మికిన్
   మొదలిదివాణము ల్పురసు ♦ మూహముసాఁకఁగ [illegible] లంచితా
   భ్యుదయనిసర్గభాగ్యములు ♦ [illegible] ల్పురిన్
   బొదలె [illegible] ♦ [illegible]. 109

ఉ. పుట్టిన నాటను [illegible] ♦ [illegible]
   [illegible] ♦ [illegible]
   పట్టున ధర్మ [illegible] ♦ [illegible]
   [illegible] ♦ [illegible]. 110

సీ. బలయుతత్నాకరములు సఁ ♦ పులుగఁ జేసి
   పొదివినిధులెల్లఁగొని సంచి ♦ మొదలు చేసి
   బేరసారెడి పాటియు ♦ దారలక్ష్మి
   బచ్చు లప్పురినున్నారు ♦ పెచ్చు పెరిగి. 111

క. హరవక్షోహార మచ్యుత
   చరణాబ్జమరందభార ♦ జాహ్నవి లోకే
   శ్వరి తమసోదరి యనఁదగు
   పురి వెలమలభాగ్యమహిమ ♦ పొగడఁగ వశమే. 112

ఉ. భూమియునాకసంబుఁ దన ♦ పొంకమున న్బిగియించుతత్పురీ
   స్తోమజనోత్కరియున్నతికి ♦ సర్వజగంబులగల్గనున్నతుల్

భీమము డింది వామనతఁ ♦ బూనఁగ దక్షిణదిక్కునేనుఁగుఱా
వామనమంచునాఁడ దగ ♦ వా తగవాడరుగాక భూజనుల్. 113

చ. కెరలక క్రిమ్మరింప నడు ♦ గెంటనె నిల్చునొకింత నూకినన్
శరనిధులేడుదాఁటు మెయి ♦ చాఁచి చిన్నుక్కన నుక్కుమీరి సం
గరమున గాయమైనపతి ♦ గాచు జలింపక తత్తురీహరుల్
హరిహ యుమాప్రముఖుండిగిన ♦ యంబునికేర్పవచ్చునో సుమీ. 114

ఉ. సారథి ఛాందసుండు బడి సాగడు ♦ చక్రయుగంబు ప్రాతపం
చారపుగుట్టుము లబ్ధియు ♦ శౌర్యమునం దరమాని సాత్త్వవి
స్తారము ఖండఖండములు ♦ తానట మానసవేయాంచు దత్పురిం
దేరులు నవ్వ శంకరుని ♦ తేరని గేలిసకింకిణీధ్వనిన్. 115

క. వేటారుతునియలుగ సరి
పాటనమొనరించు బాహులు ♦ పాటవగరిమన్
మేటులగుపోటుమగ ల
న్వాటన్ విహరింతు రగ్ర ♦ విక్రములగుచున్. 116

సీ. మొలకచీఁకటి జల ♦ జలరాల్పఁగాఁ రాదె
నెరులుమించిననీరి ♦ దూరుల [illegible]
కరలించి యమృతంబు ♦ నెలకొల్పఁగాఁ రాదె
ముగ్ధామూర్తిపెఱి ♦ మోవులందు
పచ్చబంగారు కు ♦ ప్పలు [illegible] ంగాఁ రాదె
గబ్బిమా [illegible] ♦ గుబ్బలందు
పిండుపెన్నెలతేటఁ ♦ బరి [illegible] గఁ రాదె
నగవుగుత్తు [illegible] ♦ మొగములందు

గీ. నారి కరవాఁడిచూపుల ♦ [illegible] ఘుళింబు
బాపురే భూరికటితటీ ♦ భారమహిమ
చాఁగుమదమందగమన ల♦ క్షణము లసఁగ
నేరు మించెద రప్పురి ♦ వారసతుల. 117

సీ. మారుతాహతి రాలు ♦ నారికేళఫలాళి
నిడిసి జల్లించు పుం ♦ డ్రేక్షురసము
చిలుకపోటులచేతఁ ♦ జిరిఁగిన సహకార
ఫలములఁ దొరఁగాడి ♦ పచ్చితేనె
చీకోఁడ దంష్ట్రలు ♦ చెక్కుసుగంధియ
సంటిపండ్లను గాఱు ♦ సవ్యసుధయుఁ
బాకవేళారంభ ♦ పరిపాటిఁ దమయంత
బగిలినపనస కొ్రం ♦ బండ్ల బేస
గీ. మేకమై కాలువలుగట్టి ♦ యేకహేలఁ
బఱవ సందలికిత్రియ్యాట ♦ పసిమితేటఁ
బండు సవ్వాటి ముక్కారు ♦ బసిడి గారు
సరస ధాన్యంబు మంచిరా ♦ జనపుఁజేల 118

చ. తెలతెలవారనొయ్య నరు ♦ దెంచి నిశాంతరతాంతతాంతనా
చెలువలకింపుగా మెలఁగి ♦ చెక్కుల గూరిన చూర్ణకుంతలా
వళి సరళంబుగా జడిసి ♦ వాడినసెజ్జలమీఁదిపావిరుల్
దొలఁగఁబ్రభాతవాయువులు♦ దోచుబురింబఁ చారికాకృతిఁ 119

సీ. ఏవంవిధఖ్యాతి ♦ నెసగు శ్రీవారాణ
సీపట్టణంబున ♦ సిద్ధతటిని
పొంత సిద్ధాశ్రమం ♦ బు ఘటించి యంగనా
పామదద్రియును దాను ♦ బ్రిభయుఁడనఁగ
యునుబోలెఁబాయని ♦ యనుకూలదాంపత్య
మునబొల్చి మునికోటి ♦ తను భజింప
దారకబ్రహ్మవి ♦ ద్యారహస్యజ్ఞాత
చులుకితాంభోరాశి ♦ కలశసూతి
గీ. బ్రహ్మనిభమూర్తి పెక్కుక ♦ ల్పంబులుండి
విబుధయూథంబు ప్రార్థింప ♦ వింధ్యశిఖరి

విక్రమాటోప మడప నెవ్వాడు వెడలె
బరవిపత్ప్రతీకార తత్పరులు ఘనులు. 120

గీ. అబ్ధితోఁ గూడ మునుగ్రోలు నౌర్వవహ్ని
యుదరబింబమున నొకచోట నుండియుండె
జటిలవరునకు గద్రూజ కటకటక
విరహతాపనిమిషంబున వెడలె నపుడు. 121

చ. పుడిసిటఁ బట్టె నేతపసి పొంగుపయోనిధి బిల్వలాసురున్
గడుపున వ్రేల్చె నేతపసి గాఢతపోనిధి నయ్యగస్త్యునిన్
బొడఁగని వింధ్యభూధరము పొంకము బింకము దక్కి నేలతో
నడఁగెఁ బిలాంతరస్థలిధరాహతి జొచ్చుకుఁ గూర్మరాయఁడున్. 122

శా. ఆవింధ్యాచల మట్లు సహ్యవిజగీష్వారంభమై యుండ న
గ్గోవిందాభుఁ డభంగుఁ డాపయనిధిం గొల్లాపు లక్ష్మీర
క్షోవిద్వేషి భుజాంతరాళపదవీ సుస్థాంతసైరంధ్రికన్
సేవించెన్ నుతియించె నాగమకథా సిద్ధాంతసుస్తోత్రులన్ 123

క. ఆపగ మేర్వద్రి తను నా
జ్ఞాపింపఁగ సాధులకు శమ ఖ్యాతసనే
వాపరితఁ జనియె నమ్ముని
లోపాముద్రయును శిష్యులును సేవింపన్. 124

వ. ఇట్లు చను సమయంబున. 125

సీ. కొనలజుట్టినతీగ పెనచేఁ డమరవాల
పరికరంబుల జట్టు పట్టి తిగిచి
కమ్మసంపెగలవాఁ గ్గల నిరుగడ రాయు
జిగురుఁదిరికలు చెంపఁబెట్టి
లేడికి నొడియున లీముఖశ్రేణిచే
మొలిపూగుత్తులు రాలరువ్వ

కబళనత్వరమాణ । కరటితుండములచే
గదళికాతరువుల ॥ గాల్పఁ దాఁచి

గీ. నెఱికురులు జారుపాసలు ॥ నిబ్బరంపు
గుబ్బచన్నులుఁ దొడల పెన్కువయుఁ గలుగు
మృగవధూకీర్ణసుగ్రాంత ॥ మీనవనమున
లర్చనలు చేసి కొలిచి ర ॥ యక్షాంగనలు. 126

వ. ఇట్టులనుదినప్రయాణంబుల నమ్మహనీయుఁడు కుంతల దేశప్రాంతంబు గదిసిన. 127

క. పంపాతరంగరింఖణ
ఝంపా సంపాత్యమాన జలకణ శీకర
సంపాతశీతలానిల
సంపద వొదలించెం బరము ॥ సైన్యశ్రమంబుల్. 128

సీ. నఖరాగ్రలగ్న నాన ॥ సన్నవకోరకం
బగుకపాయ ద్రు ॥ గంచలంబు
ప్రబలనిశ్శ్వాసనీర ॥ భవదృశామధూ
శోభితస్వాసన ॥ హేమంబు
దర్శితమధ్యన్య ॥ [illegible]
యోషయత్నసయోగ ॥ [illegible]
సంతప్తకర్క [illegible]
సచలనిశ్శోషమ ॥ లాంఛనంబు

గీ. సరణి దరుణాతరుచ్ఛాయ ॥ శకుతఖదిర
మలనమృదులాంగకంబునై ॥ యరుగుదెంచు
సన్నిజపరిగ్రహము గూర్మి ॥ నాదరించు
పలుకు వింధ్యాదినిర్బంధ ॥ బాంధవుండు 129

మ. వనితా చూచితె మాల్యవంతము బ్రభావంతంబు నానామణీ
జనకోదంచితసానుకాంతము మరు ॥ త్సంపూర్ణచంద్రాననా

జనకేళీపదచంద్రకాంతము నభ ♦ స్సంబాధకృత్కూటవ
ర్ధనదుర్దాంతము సర్వపర్వతకథా ప్రాగ్వర్ణితోదంతమున్. 130

సీ. ఇవె యూహన్మృతశాఖ ♦ లివె లూనముఖదర్భ
సూదర్భవేశాంత ♦ సైకతంబు
లివె శబ్దసహామ్రగ ♦ యువయుగంబులు వీరె
చలకాకపక్షము ♦ స్వకులు బ్రహ్మ
చారులు నిజహోమ ♦ సౌరభేయీతర్ణ
కములనీడలనిల్పి ♦ కాచియున్న
వారు సామోదిత ♦ స్వరసాశ్రయము నొంది
చిలుకకోయిల లివె ♦ తెలియ నడిగ
గీ. ధనలోకలభకు లాస్పృష్ట ♦ కుసుమవిసర
మస్మదాశ్రమ [illegible] ♦ మాకి మోహ
కీసల [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] 131

క. [illegible]
వి[illegible] ♦ [illegible]
[illegible]
వర్ధితసుకృతంబు లివెటి ♦ నాయుష్యలజలం 132

ఉ. [illegible]లలితాంగి యీగను సుఖ ♦ మున్న మృకండు కణాద గాధి వా
ఘ్రాలముఖాత్రిదక్షచరి ♦ తుల్ మతంగ మహాతపస్వి ని
ష్కాశగళుండు నిర్భవతి ♦ గౌతము [illegible] లేఖుడు ని
న్యాశ్రవిభూషణుండు నగు ♦ [illegible]. 133
గీ. హోమధూమాసితప్రభ ♦ సీమ హాత్మ
నాశ్రమం బొప్పు నీయది ♦ యంతికమున
వలుదయై మించు నప్పాట ♦ వలతి నెలత
చంద్రికను గాంచు [illegible] ♦ చన్న [illegible]. 134

ఉ. భూరితరాభ్రవిభ్రమము ♦ పుష్కరరమ్యకరంబు దానల
క్ష్మీరుచిరంబు సత్వగుణ ♦ కీర్తితమూర్తియు వాలిసాలసం
హారవిహారకారణము ♦ నాగ ఘుకుంజరభర్త మున్ను సం
చార మొనర్చె నీయచల ♦ సానుతలంబున నంబుజాననా, 135

సీ. పద్మినీపద్మాత ♦ పత్రంబు శిథిలప
త్రాగ్రమై రాయుంచ ♦ యూశ్రయించెఁ
దాలుసవ్రవప్సన ♦ జాలంబుతో ఘోణి
పంచల గొంపెఁగ ♦ లంచి యూడె
దూర్గోద్గమద్దావ ♦ ఘామ మంబుదబుద్ధి
నెమ్మి లోపొదనుండి ♦ నిక్కిచూచె
జగరన్హజలము నా ♦ సానాథమునఁ బీల్చి
సామజా బిగు పక్కుఁ ♦ జల్లుకొనెడు
గీ. సరసిపై నీరు సలసల ♦ వెగటె విపిన
సాలపీనులు నిర్మల[illegible] ♦ [illegible] లసొఁ
మధ్యమధ్యాహ్న మిది సుఘా ♦ మసురవా
యుర్వ మిదోచ్చెడ బధశ్రమ ♦ నపనయింప. 136

వ. అనుచు సభార్యుండై వింధ్యాహార్య ప్రాంభయిత సంభృతాను
రాగంబున నిగిడిచని. 137

క. నటనోద్భటుఁడైనమహా
నటునిజటాజూట మురిలి ♦ నంగొరఁగుమను
త్కటకనది యిది యనుచు జని
యటఁగనియెం దుంగభద్ర ♦ నఘముఖ ముదగ్రన్,

శా. గంగాసంగమ మిచ్చగించునె మదిన్ ♦ గావేరిదే చేరిగా
నంగీకార మొనర్చునే యమునతో ♦ నానందముం బొందు నే
రంగత్తుంగతరంగహస్తముల నా ♦ రత్నాకరేంద్రుండు నీ
యంగం బాటి సుఖించు నేని గుణభ ♦ ద్రా తుంగభద్రానదీ 239

క. ఓపును భూపరిధిం గల
యాపగ లవి బాహ్యతాప ♦ మాపఁగ నీవే
యోపుదు గా యంతర్గత
తాపత్రయ మడఁప నోయు ♦ దన్వన్మహిళా. 140

చ. అని కొనియాడి యన్నది మ ♦ హానియమంబునఁ దీర్థమాడి బో
రన భవరోగజాడ్యములు ♦ గ్రాఁగఁ దదుజ్జ్వల కర్బురాబ్జగం
ధనిచిత మారసౌషధము ♦ ద్రాఁగి తటస్థితపూజ్యపూజనం
బు నడపెఁ గాశికావిరహ ♦ భూరివిషాదము సాదమొందఁగన్. 141

వ. ఇవ్విధంబునఁ ద్రిభువనపవిత్రీకరణ సమర్థ చరిత్రంబగు నయ్యుదధి కళత్రంబున ససతీభ్రాతృండై యుచిత కృత్యంబు లాచరించి నీవారముష్టిం బచవారంబులుండి తద్వారపూరంబు వినిర్గమించి మించుఁబోఁడియునుం దానును బంచాక్షరీ గుహా హార్యక్షుంబగు విరూపాక్షు నక్షధ్వజు దాక్షాయణీవిభు వళక్షమయూఖ రేఖాముకుటు భ్రూకుటీమాత్ర విద్రావిత పురనిశాటు హేమకూట నివాసు వాసుకివలయు వలయు నెఱుఁగునం బ్రస్తుతించి సమస్త కలుషనిరసనలలితమూర్తియై చనిచని ముందట సముద్రమణికందళ దంతురంబయి మహామందగమన కేళీకందుకంబునుం బోలె సుత్రాలంబగు స్వామిశైలంబు నధిరోహణంబుచేసి యక్కుధరమ్మునందు. 142

క. షణ్ముఖు శిఖిసంతప్తహి
రణ్మయనిభవర్ణుఁ గేకి ♦ రాడ్ధ్వజు గొలిచెన్
షాణ్మాతురుఁ దపసి తురా
షాణ్ముఖసుఖదప్రభావు ♦ సతియుం దానున్. 143

క. కొలిచి నుతించెం గ్రౌంచా
చలవిదళననిపుణబాహు ♦ సారకుమారున్
గలశసుతుండుం బలుకుల
మొలకలు పుష్పోపహార ♦ ములచెలు వొసఁగన్. 144

సీ. కావు కావనుట ర ♦ క్కసులమూఁకనెకాని
ననిచె నీయెడ సింహ ♦ నాదవిహ్వృతి
పొత్తులు తొలువేలు ♦ వృలగంట్లనేకాని
హత్తె నిమేన వ ♦ జ్రాంగిజోడు
పసవల్లు దైత్యుల ♦ వ్రయ్యుగుండెనెకాని
నినుఁగప్పె పీరచం ♦ దనపుఁదావి
యంగుళీచర్వణం ♦ బసురులందునెకాని
గెలుపుజెందము మోవ ♦ నిలిచె నీకు
గీ. నీవు తలమావి పీడని ♦ నిసువువయసు
నాఁడె జేజేలదళవాయి ♦ నాయకరవుఁ
బట్టమునఁ గట్టి తారకు ♦ గిట్టిపొట్టఁ
తారకాకీర్తి హరియించు ♦ తండ్రి మహాత్మ. 147
ఆ. అహంకారోత్కృష్టప్రవృత్తి ♦ ప్రాంతహస్తవృత్తి నిన
శక్తి కనఁగ శాంభవు ♦ శక్తికి దగు
ఘనవివృత్తి బేర్పె ♦ గర్వించుమాటలు నీకు
శిఖికి సత్ప్రతాప ♦ శిఖికి సమము. 148

వ. అని యమ్మునికులచక్రవర్తి వెండియుం గార్తికేయుండార్త త్రాతృహారుండనియును, శరవణభవుండు పరమపురుషార్థ ప్రవణుండనియును. మహాసేనుండు దీనజనమందారుండనియును, శక్త్యద్బాలుం కృపావిశాలుండనియును, షడాననుండు కీడువలనఁ గాచి పోచుపోఁడ యనియును నీలదంష్ట్రుండు జయసిరిలాభంబునకు మూలంబని యును, గాంగేయుండు పెన్నిధానందనియును, కుక్కుట ధ్వజుండు మొక్కుటకుం దగిన వేల్పనియును, బ్రహ్మగర్భుండు నిర్భరబ్రహ్మవిద్యోపదేశదేశికుండనియును, విశాఖుండు కుశాగ్ర బుద్ధి యనియును, సుబ్రహ్మణ్యుం డుదభ్రగుణరత్నఖనియనియును

శిఖివాహనుండు సాధుసఖుండనియును, పార్వతీనందనుండు సచ్చిదానందుండనియును, బాహులేయుండు మోహమహీధరప్రత్యూహమేఘవాహనుండనియును తారకారాతి యకారణసుకృతి యనియును, శక్తిధరుండు భుక్తిముక్తికరుండనియును స్వామి యోగక్షేమసామి యనియును, స్కందుండు జగత్సందోహావనపరిస్పందుండనియును, క్రౌంచదారణుండు పంచవదనాపరావతారుండనియును, గుహుండు నిరవగ్రహానుభావుండనియును, కుమారుండు అమరచమూసముద్ధరణనిర్వికారుండనియును, షాణ్మాతురుండు తురాషాణ్ముఖసుఖప్రదుండనియును, ప్రమదరసమగ్నమనస్కుండై యగ్నిభవుం బ్రణుతించి యసాదంబగు తదీయప్రసాదంబు వడసి కతిపయదివసంబు లుచితగతిం గడపి తద్విరచితమహాస్కాంద గ్రంథసందర్భంబునం బూర్వభాగంబు విని తదాశయావబోధ సుధాధునీ వినిమజ్జనంబునం గాశీవియోగ జనితక్లేశంబు దీసివైచి యందలియుత్తరభాగంబున. 147

సీ. మిన్నేటిపాటియు ♦ వెన్నయున్నతియు వి
పాశవాసియుఁ జాద్రి ♦ భాగచేగ
యును శరావతిభూతి ♦ యును వేత్రవతిచరి
త్రము బాహుదయుదారి ♦ తయును గృష్ణ
వేణిమహత్త్వశ్రీ ♦ వృత్తియుఁ గావేరి
యనియుఁ గపిలోలి ♦ లాభిభవము
పంపాసమాఖ్యా ♦ వైభవంబును భవ
నాశనిక్లేశని ♦ ర్నామకృతియుఁ
గీ. మంగభద్రప్రసంగము ♦ తుంగభద్ర
రాజరాజిల్లుగౌతమి ♦ యోజ మరియు
వార్త కెక్కినతీర్థప్ర ♦ వర్తనములు
స్వామి వినిపించె వింధ్యసం ♦ స్తంభయితకు. 148

క. ఆకుంభజుతో మఱియుం
కేకిధ్వజుఁడనియె మౌని ♦ కేసర విను మిం
కేకథ వినియెదు సకలము
నీకెఱిగించితిని రాఘ ♦ నీచరితంబుల్. 149

క. ఈ గంగాదికతీర్థము
లీఁగంగా హ్రదమున ♦ సిద్ధాంబువులన్
దోఁగెడు వారల గనగనఁ
గ్రాఁగెడు నంగారసింధు ♦ కల్లోలమునన్. 150

క. వి: ధక్షేత్రచరిత్రలు
వివిధసుపర్వానుభావ ♦ విలసనములు దీ
ర్థవిశేషశ్రవణము తెలి
జెవికిం జవియొసఁగెనే వి ♦ శిష్టవిచారా. 151

చ. అనుడు నగస్త్యుడిట్లనియె ♦ హైమవతీసుతుతోఁడ దోడ్తన
న్మౌని లలరంగ నోయనఘ ♦ మూర్తి సమస్తముఁగ్రింగఁ జనిమిం
చినబలువేల్పు దీర్థమును ♦ క్షేత్రము నొక్కటఁ గూడియుండెనే
ని నిరుపమాదృతిం దెలిపి ♦ నిన్ను ముముం గరుణింపఁ గాఁడగున్ 152

క. అని పలుకుకలశభవముఖ
మునిజనముల ప్రశ్నవాక్య ♦ ములు విని పురభి
త్తనయుఁడు తత్త్రివిధము నొ
క్కట నెలం గుమిగూడి యునికి ♦ గనఁజాలమికిన్. 153

వ. ముహూర్తమాత్రవిచారదోలాయిత నిజస్వాంతుండై యా
యాశ్రముపవిశ్రాంతులం గూర్చి యిట్లనియె. 154

క. ఏతత్త్రితయము నొకచో
భూతలమున మేళవించి ♦ పొగడొందుట మ

చేతోగతిఁ దోఁప నసము
పేతావృతిముకురకుక్షి ♦ నిభమును బోలెన్. 155

గీ. చిత్తమాశ్చర్యరసమున ♦ సొత్తిలంగఁ
జేయు నీప్రశ్న మత్కిరా ♦ తేయు చేత
నిందుధరుచేత హరుచేత ♦ నెఱుఁగవలయు
రండు పోదము మునులార! ♦ రజతగిరికి. 156

క. పొడమిన సందేహంబులఁ
జడిసిన మందేహులం బ్ర ♦ సన్నులఁ జేయన్
మృడునకుఁ బని గావున మన
మడిగినయర్థంబు నతఁడె ♦ యాదేశించున్. 157

క. అనికృతనిశ్చయమతి స
న్మునులంగొని రజతశైల ♦ మున కేగఁదలం
చినగుహుఁ బాగడెమునికి ప్రియంబో
రన మోప్రిసెఁ బ్రియుఁ డభేరి ♦ ప్రసభారభటిన్. 158

ఉ. ఆసమయంబునన్ ధృతని ♦ జాయుధసలాధృతభూషణు లన్మహో
ల్లాసలసన్ముఖు ల్వివిధ ♦ లాంఛనలక్షితులాను గన్వయ
త్రాసకరుల్ విమానగులు ♦ దైవతవీరులు తారకారిపై
న్మోసలమోప్రలనిల్చినాక ♦ సుప్రవిభూషణములుమూఁడులోకములున్. 159

మ. హసితప్రక్రియ నర్థతంత్రగుణసేనాగ్రణి ♦ బ్రీతానవైపస్యనో
భవముం గైకొని బ్రహ్మగర్భుఁడు నహా ♦ త్వలాఘ్యాకల్యాణమై
ఘనగర్జ స్సకిలించువారువము నెక్కన్ ♦ బోవు చోఁ బర్వెసం
జనితాశాకరికర్ణసంజ్వరభ రాం ♦ చత్కాంచు కీధ్వానముల్. 160

సీ. ఆటకుమెచ్చి బ♦ లారి యీఁగొనుమరు
త్ఫలమిది యన బర్హ ♦ భార మమరం
హారుఁ గుత్తుకన తాక ♦ శిరసునఁ బోలఁ దా
ల్చినజటాచ్ఛటలీల ♦ శిఖ వెలుంగ

క్షితిశిరోభూషావి ♦ శేషనిర్మితికిఁ బా
ల్పడు పడియచ్చుల కై ట్లడుగులు దగ
ధాతృవాహము భుక్తిఁ ♦ దానభ్యసింప బి
సము మ్రింగుభంగి ద ♦ ష్టఫణిగ్రాలఁ 161

గీ. కంఠగంభీర నినదంబు ♦ ఖచరయువతి
గానవిద్యకు షడ్జసం ♦ ధాన మొసఁగ
నెసఁగు దెలికన్ను గోనల ♦ మెక్కు-రింత
నెక్కు- బలుకొండఁ దూఁటువో ♦ నేయుమేటి

క. అది సజ్జస్యందనమై
మదకరియై తత్తదుచిత ♦ మార్గంబుల నే
ర్పొదవ నొకకొంతచని పా
రదని భశుభమూర్తి సర్వ ♦ రత్నంబగుచున్. 162

క. శితికంఠ సుతుఁడు ఖచర
స్తుతుఁడై యాయచ్చమాపు ♦ తురికి న్యాసక్రాం
దిత ధౌరితక ప్లుత రే
చిత వల్గిత గతులఁ దగఁగ ♦ చేసిన సవియున్. 163

క. మురళిఁ గొనియు రవణమునఁ గ
బరువడి గోమూత్రికాది ♦ భంజళులఁ గడఁక
గెరలి చతుర్విధధావిత
పరిపాటీపాటవమునఁ ♦ బలి మెప్పించెన్. 164

సీ. బలుపాఁపతలచుట్టు ♦ లలవరించినవారు
లేఁతచందురులఁ దా ♦ ల్చినవారు
పునుకతమ్మంటులఁ ♦ బొలుచుపీనులవారు
నొసలమిక్కిలిచూపు ♦ లెసఁగువారు

భూదుఃపారఁగ మేన ♦ బూదిఁబూసినవారు
త్రిముఖాస్త్రములు కేల ♦ దిప్పువారు
పులితోలుహారంబట్టు ♦ పుట్టముల్గలవారు
కొమ్ముతేజుల నెక్కి ♦ గునియువారు
గీ. ఘోరతపముల హరు దక్కఁ ♦ గొన్నవారు
కరటివైతేయకుంభము ♦ క్రాలలామ
హారిభుజమధ్యముల వారు ♦ దారయశులు
ప్రమథవీరులు గొల్చిరా ♦ బాహులేయు. 165

శా. క్షోణీరేణుకృతంబు లంజనరజో ♦ గుచ్ఛాసితాంబుల్ తమ
శ్రేణుల్ దూషిత పూషభీషణగతిన్ ♦ జృంభించియుండూతె స
[illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] 166

క. స్మర [illegible] జనవరా
స రవి సుధా సలిల ముఖ ♦ [illegible]
సురమృత్యుజ్వలన[illegible]లగు
సుర వేశ్యలు గొలిచి [illegible] ♦ సుబ్రహ్మణ్యున్. 167

క. దైవతభటభుజశిఖర
వ్యాపల్లన్న వక్రపాణ ♦ వల్లిక లలరెన్
దైవపదవారినిధిసలి
లావిష్కృతవిషమహిమ ♦ హర్షులు వొరెన్. 168

క. నయనత్రిభాగవృతహా
సయుతంబుగ సాధ్యసతులు ♦ చల్లినరాజల్
నయనాయుధతన యాయుధ
చయలతికావళులఁ గుసుమ ♦ సమత వహించెన్. 169

గీ. వివిధదివిషద్వ్యధూముక్త ♦ దివిజవిటపి
కుసుమ కేసర లసదంస ♦ కూటుఁడగుచు
వేల్పుఁబడవాలు కడువాలు ♦ విఱియబడిన
కందమునఁబొల్చుదుర్గకం ♦ ఖాణ మనఁగ 170

గీ. విబుధమధురాధరాభుజా ♦ వీజ్యమాన
విమలచామరబహుసహ ♦ స్రములు వొలిచె
స్వామియిరుగడఁ బుష్పవ ♦ ష్టములఁ దలఁకి
సురవిమానమరాళము ♦ ద్రెరలె ననఁగ. 171

గీ. స్వామిమలనుండి రాజతా ♦ చలముదాఁక
సేతువెత్తినగతి మహా ♦ సేనసేన
రోదసీరంధ్రనీరంధ్ర ♦ రూప మగుచు
నడచె గిరి సింధు వనస్థలి ♦ పుడమి నడఁగ. 172

ఉ. పుట్టిన మోముత్రై శిఖర ♦ ముల్స్వాంబుగొంచ నితంబముఁవలిం
గట్టినకృత్తిమై నిబిర ♦ శాసనరేఖ డగ్గు లోఁగఁ బూ
పట్టిన విశ్వమై వెలుఁగు ♦ పార్శిమలం బలుగ గీసు డ
ప్పట్టికిఁగానిపించినప్రై ♦ భంగి ఘోతనగ బుదోఁపిన్. 173

క. జైవాత్రకబింబము నిజ
జీవాతువుఁ గాంచి ప్రాప్త ♦ జీవముఁలగుమన్
జీవంజీవము లలరెడు
భావంబున బాహులేయు ♦ బలములుపోదలెఁ 174

గీ. పద్మరాగ మణీమయ ♦ ప దలబ్ధి
స్ఫురిత గైరిక శిఖరచం ♦ చూసప్రభృద్ధి
గంధవతియను నొక్కరూపం ♦ కజముననుమ
మించునకొండ కొదమరా ♦ యంచఁబోలి. 175

గీ. నీలగళవాహ ర్బింఖాఖ ♦ నిత్రనిహాతి
నింగికెగసిన వెండిరానేల ♦ దుమ్ము

ప్రాంతవరిష్ఠ సపర్షి ♦ పరివృఢులకు
నొసఁగు నిర్వ్యళ్న భసితవి ♦ లసితమచట. 176

వ. ఇట్లు నిజబల నిఖిలనిరీక్షణ నిస్తంద్ర చంద్రికాక్షీకంబగు నగ్గట్టుతేని వైమానికసేనాని మానధనుండగు నధికుండు నిజపురు ప్రాకారంబుముంబోలె నధిరోహించి. 177

క. వాహనము డిగి గగనచర
వాహినిఁ దత్కుధరసవిధ ♦ వనవిహరణకాం
క్షాహూతహృదయ నటనట
యోహో! నిలుమనుచు నిలిపి ♦ యుల్లంబలరన్. 178

ఉ. ఆరవి వాలఖిల్యయుతుఁ ♦ డై విధుగర్భముఁ దూఱెనోయనన్
దారకవైరి సంయమి క ♦ దంబయుతంబుగ నేగుదెంచిము
న్నారుచిరుంద్రమైన వసు ♦ ధారథుగేహము జొచ్చునప్డు మా
ధాకియునిష్కుటాంతగవిహార ము ♦ మాస్వితుఁడై యొనర్పఁగన్ 179

గీ. మందిరోద్యాన శైల నా ♦ నందవిభవ
మవధరించెదు తాఁగా వి ♦ టాగ్ధమాళి
జిప్రునుగుత్తుల విరులఁబూ ♦ జించుటకునొ
యాఱుబుతువులు సన్నిధి ♦ యయ్యెనచట 180

సీ. మరువంపువలపుఁ బ ♦ ల్మఱు కోరిలి కోరిలి కన్
మార్లిచ్చి యూరక మేను ♦ మఱచుఁగొన్ని
యరవిచ్చు తెలిమొల్ల ♦ విరులుమూతలుసాచి
పొదిగూడి తెక్కల ♦ బొదువుఁ గొన్ని
గురువింద పూదేనె ♦ పెరలకై తమలోన
బొత్తువోవక పోరెఁ ♦ బోరుగొన్ని
పక్వంబులగుదాక ♦ బాటించు మల్లికా
కలికాని కాయంబు ♦ గాచుఁగొన్ని

గీ. భోగివశమైనగేదంగి ♦ పూవుసకును
నగచు మది గొన్ని బంధుజీ ♦ వకలతాంత
గుచ్ఛములలోన నొకకొన్ని ♦ కొలువు సేయు
దేఁటు లఖిలర్తు మయవనీ ♦ వాటిఁగమిచి. 181

గీ. పూవుఁదేనియఁ దడిసిన ♦ మావిచిగురు
మీఁద నంటి చరించుతు ♦ మ్మెద దలిర్చు
సమయమహాటయు మసి నెయ్యి ♦ సమది వరుస
తుప్పావో దోమునీలంపు ♦ దునుక యనగ. 182

గీ. గంధవిరహితమనుబుద్ధి ♦ గనక తేఁటి
మూతి విచ్చినమోదుగు ♦ మొగ్గఁగగిలి
సౌరభాకాంక్షఁ జొచ్చి చె ♦ న్నారెఁగీర
తుండనఖమైన [illegible] ♦ గండుఁబోలె. 183

క. [illegible]
వెంటాడు మల్లిమొనలు ♦ [illegible]
[illegible]
జారదతిగోభాంధబుద్ధి [illegible] ♦ [illegible]. 184

క. నలువదిశొమ్మిది రూపం
బులుగొనియున్ బుష్పగంధ♦ములు మోవగలే
కలిసియుఁ దెమ్మెరలానం
బలుమఱు యువజనము మేని ♦ పలుచనిచెమటల్. 185

చ. విమలమయూఖరేఖయు న ♦ వీనతరోత్పల పత్రమున్ బ్రవా
ళమణియు నొక్కతీవియ బ ♦ లాదృతి దాల్చెనటద్ద పించు వి
భ్రమశిథిలాంగియయ్యెఁ గుచ ♦ భార నితంబ కపోల శోభన
క్రమకలనా కులాత్మయయి ♦ కన్నులనీశు నదల్చెగౌరియున్. 186

గీ. ప్రావృషేణ్య పయోధర ♦ పటలిచేత
గాడ్పు నీహారకర రేఖ ♦ గప్పుకరణి

ధరణిధర కార్ముకుఁడు శైల ♦ తనయఁబొడవెఁ
బచ్చడంబునఁబొల్చుపూ ♦ బచ్చడమున. 187

చ. సొమవుపరాగవృష్టి మొగ ♦ మున్ శ్రమవారిని మేనుభానుదీ
ప్తి దవులహెచ్చు జన్నడలుఁ ♦ దేజముఁదాల్చె నెకాని యొప్పుగుం
దదు నగపుత్రికష్టు భసి ♦ తంబున నర్ఘముచేత నగ్నిపైఁ
గమరుట సద్గమున్ లతయు ♦ గాంచనకుంభములుర్ బెడంకునే, 188

మ బొమలెక్కించిన విల్లువంచు నునుఁజూ ♦ పుల్బంచలాచంచల
క్రమరేఖన్నిగిడింప శాతవిశిఖా ♦ ఘంబుల్ మెయిన్నించునె
య్యమున న్బల్కఁగ నల్కమీఱఁచటులజ్యాఘోషమున్ జేయున
య్యుమపొంది రతీశ్వరుండు హరుబి ♦ ట్టోడింప నుట్టాడుచున్

చ. చిగురులు దేఁజేసి విరి ♦ చిక్కని చక్కనిపువ్వుగుత్తులన్
బిగువుచనుంగవంబొదివి ♦ వేలెడు చిల్కలఁబెంపి తేనియల్
బొగపినపల్కులంగొగడి ♦ భూతపతిన్మతిమెచ్చఁజేసె న
య్యగజ తనద్యమార్గ వినయానుస ♦ యాభినయానుకూలతన్

క. ఈరీతి ప్రమదవిపినవి
హారం బొనరించి హిమన ♦ గాత్మజయుం గం
జారి, రవి, శిఖి, సుధాంశుఁడును
హారంబులు సమద ♦ వనితాజనమొనరింపన్. 191

ఉ. నాకవిభూషలోత్కలిత ♦ నచ్ఛిఖరాస్పదమైన యొక్క ప
ద్మాకరతీర కేళికనకా సు ♦ ఖస్థలసుందనంత బుం
జీకృత తారహారగ ♦ శేషవిభూషణసంఘాకి న్నమో
వాకమొనర్చి యిట్లను న ♦ వాకలకంఠ సమంజసోక్తులన్. 192

సీ. విజ్ఞానమయమహా ♦ ప్రాజ్ఞ యోసర్వజ్ఞ
ప్రార్థింతు నిన్నొక్క ♦ యర్థమేను

నిర్వాణఫలదమై । కాశీకున్నిష్టయైన
క్షేత్రంబు దేవతా । సింధుముఖ్య
తీర్థంబుల జయించు । తీర్థంబునత్యుత్క
టప్రభావంబుల । దీప్రమైన
దైవతంబునుగూడి । దర్శనస్నానపూ
జనములఁ గలుష భం । జనమొనర్పఁ

గీ. ఇలు నిమ్మాడు నొకచోట । మేళవించి
యుండునో? కాక వేర్పడి । యుండునొక్కొ?
దీనిచందంబు సకలంబుఁ । దేట పడఁగఁ
హృదయగమ్యంబుచేసి న । న్నేలుమనుడు 193

మ. లవలీపల్లవ పాండురంబులగుగ । ల్లక్షోణులం జంద్రికా
లవలీలం దరహాస మింపెసగ నే । లం జెళ్ళ మగ్గోలచే
లవరీతిం గొన్ని తెచ్చి ంకకదళా । లంకారమునుంజేసి బా
లవిధూత్తంసుఁ డుపల్కుమాధవకథాశ్లాఘాసుఖాసక్తుఁడై 194

క. కించిద్విలగ్న మిక్కిలి
మంచిది నీప్రశ్నమిది స । మర్థముగా వి
న్పించెద ననునాలోనన
కంచుకు లరుదెంచి ఘటిత । కరకిసలయులై 195

క. దేవ! యగస్త్యాదికముని
సేవితుఁడై వచ్చినాడు । సేనాని భవ
త్సేవార్థి యగుచు నతడిట
రావచ్చునో? యనుడు రాగ । రసభరితమతిన్ 196

వ. దేవీసహితుండై యద్దేవదేవుండు తదాగమనం బనుమతించు
టయు వల్లెయని సౌవిదల్లనికరంబు నిజకరంబులం బుత్తడిబెత్తంబు
ంబురుహచుంబిత తరుణతరణి కిరణంబులం బురణింప మరలిపఱచి

శరవణప్రభవునకు భవానీపతి యనుగ్రహించుటం దెలియ విన్నవించుటయు నతండు. 197

సీ. వీడియం బెదలించి ♦ విధురత్న కనకాలు
కాంచితాంబువు పుక్కి ♦ లించి యుమిసి
యుదిరిబంగరువ్రాత ♦ హారంబట్టుబలెవాటు
సడలించి వెనఁగటి ♦ స్థలినిజుట్టి
యనుయాయి పృథుకహ ♦ స్తాంతరన్యస్తోప
దోచితార్థము తనె ♦ యుద్వహించి
యంగుళీసంజ్ఞ సం ♦ యములఁ బ్రత్యేకంబు
మునుమున్న లోనికిఁ ♦ జననొసఁగి

గీ. ద్వారపార్శ్వస్థవేదికా ♦ వలులఁజరిత
రక్షివర్గంబు టంక్రియా ♦ రభటిసరలు
నలయమకుబాదికంబుగ ♦ నిలిచి మ్రొక్క
నగవుఁజూపులఁజూచుచు ♦ నగరుసొచ్చి. 198

ఉ. వచ్చి పయోజపత్రముల ♦ వ్రాలెమతు న్మదదొమ్మిమూఁకలన్
దచ్చనసేయుచున్ బితృప ♦ దంబులఁగూకటులంట దర్శనం
బిచ్చుటమున్నగాఁ గనలి ♦ యించుచు మ్రొక్కెను, గేలుసాచి వే
గుచ్చి కవుంగలించి వలి ♦ గుబ్బలిపట్టియు వాఁక దాలుపున్. 199

తే. సమ్మదాశ్రులు కనుఁగవఁ ♦ గ్రమ్మ దేర
నాఱుమోములబాలుని ♦ జాంతరమున
నిలుప నతఁడొప్పె రోహిణీ ♦ జలజవిమత
మధ్యమున నున్న తారాకు ♦ మారుఁబోలె. 200

క. నిటలాక్షువలన నప్పుడు
ఘటసంభవముఖ్యమునులు గని రెంతయు వే

చ్చటఁ బిలిచి పీఁటయిడియు
త్కటకృపతో నొసఁగుపరమ ♦ గౌరవమంతన్. 201

సీ. అలపోకఁ గనకాద్రి ♦ సెలయుచో విటగిన
హాటవరాహుదంష్ట్ర ♦ నవతరించె
నెద్ది మున్నసరోజ ♦ యుసుకం నేలలఁ
జరియించు గంగసర్వ ♦ పరిబృఢుఁకుఁ
జటాగ్రస్వనకు నెద్ది ♦ చేసాన నెద్ది తా
చ్ఛ్వధ్వాంతకామినీ ♦ సురతఖేద
మపనయింపఁగఁజాలెఁ దపనాసరంబుల
నంచయై గరుడంచ ♦ లాసిలముల

గీ. నెగ్గి పాపించు నాఖేద ♦ కేంద్రిగెలుపు
గొన్న తారకునకు వాని ♦ గుహుఁడు మునిని
తెచ్చె తానెద్ది యమ్మాత్ర ♦ మిచ్చెనచల
సుతకు శితికంధరునకు నీ ♦ చ్చుటయునలరి 202

చ. హరుఁడు శిరంబునం జెఱిఁ గ ♦ నాగయుహంబున దాల్పెఁజంద్రకాం
కురపరభాగమై యుడుగ ♦ కుంతలమున్స్ఫటికాక్షసూత్రమై
గిరిజ కచాళిఁ గ్రమ్ముఁ ♦ గేల వహింపఁ బ్రసూన కాలికా
కరిరదపత్ర విభ్రమునకు ♦ కంబులునై మనఁశి యుల్లసిల్లుచున్. 103

వ. వెండియు సకోదండ రామమూర్తియు ఖండపరశుండును దేవం బుల నెద్ది యభిలషించిర య్యోహసంబు లాపరమరత్నంబు ధరియించిత దాదరణ చరితార్థంబయ్యెనంత. 204

క. మత్సామీప్యమునకు నీ
సత్సంయమివరులు వీరుఁ ♦ జనుదెంచుట కో
వత్సా యెయ్యదికతమని
వాత్సల్యము గదుర పంచ ♦ వదనుఁడు పలుకన్. 205

సీ. తనతండ్రి బలుకఁ గాఁ ♦ చ నిషూదనుఁడు చంద్ర
హాసన్నిరుష్టనీ ♦ రరుహాముకున
భాతి మోడుపుఁ గేలు ♦ పాలాగ్రవీథిక
విలసిల్లియలర నో ♦ వృషభగమన
నాపేర స్కాందంబు వా దగునోకపురా
ణము నీకరుణ క ♦ లిమి రచించి
యిమ్మునీంద్రులకెల్ల ♦ నెఱిఁగింప నంత వీ
రలు సురక్షేత్ర తీ ♦ ర్థములకథలు

గీ. చాల విని వినిసర్వార్తి ♦ శాయియైన
దేవుఁ డేనియు నటువంటి ♦ తీర్థమేని
[illegible] తమేని నో ♦ గోహన్న
నాయుంలఁ [illegible] ♦ [illegible] 206

[illegible] మహాభాగ్య
వంబు [illegible] 207

కం. నీవలనన కథముట్టిన
దైవత మహిమయును క్షేత్ర ♦ తత్త్వము తీర్థ
శ్రీవిభవము శ్రుతిమార్గను
ధావృత్తిగఁ గ వినుట ♦ కై ముదమొదవన్. 208

ఉ. సకలలోకోద్భవప్రముఖ ♦ లేనును వచ్చితి మీహితార్థల
క్ష్మీకర దీని మారు నెఱ ♦ గింపు మనంబున నున్న సందియో
ద్రేకము మానిపింపు కృప ♦ దేలెడుచూపుల జూడుమన్న దా
రాకమనార్ధహారి మధు ♦ రంబు ప్రియంబును గాగ నిట్లనున్ 209

మ. మమునీయర్థము వేడుచున్నయది యు ష్మన్మాత యోపుత్రయీ
యుమకు న్నికు నెఱుంగఁ జెప్పెద వినుం ♦ డూహించియేతద్వరి

త్రము సర్వంబు కరోదరస్ఫటికర । త్నశ్రీబ్రకాశింపగో
ప్యముసేయందగు దీనివిన్నపిదపః । బ్రాణంబుగా,జూచుచుః. 110

గీ. శఠమతికి నాస్తి కునకు శా । షండునకును
గర్మముగుఱించి యాచించు । గర్వితునకు
నీపరమగోప్య మోపుత్ర । యోపురంభి
తప్పిదారియు నెరిగింపఁ । దగవుగాదు. 211

క. అని నిజతనూభవునకును
దనమగువకు దీర్థదైవ । తక్షేత్రములో
క్కట నెలవునన భువనత్రయి
వినుతి గనుట దెలుప గడగి । విధుమౌళి మదిన్. 212

సీ. వెడదకన్నులవాని । వెయినామములవాని
వేత్రతల వలపించు । వెరవువాఁ
బిన్నహూకటివాని । జిన్నినవ్వులవాని
జెరివిన మంచి పిం । చియమువానిఁ
బులుగుతత్తడివాని । బొడవుల తుదవాని
బొక్కిట వెలిదమ్మి । పూవువాని
మినుకుటూర్పులవాని । మిసిమిమేతలవాని
మెఱుగు జామ్మచాయ । మేనివాని

దీ. దిస్స మొలవాని బసిఁగానఁ । దిప్పువాని
మురళి గలవాని ముప్వంక । మురువువాని
దీర్థలాధీశుఁదలఁచి త । ద్విపులమహిమ
నోడువుఁ బ్రామత్రికీ నీడ । విడిదిపోరిడ. 213

శా. సారచారవిచార చారణవధూసం । స్తూయమాన ప్రథా
ధారోదారవిహార హారసుషమా । ధన్యస్ఫురత్కీర్తిక


ర్యాలంకృతదిక్కా! దిక్కరికరా ♦ భోగస్ఫురద్బాహుశా
ఖారారజ్యదశేష భూభరణద ♦ క్షా! దక్షజిద్వైభవా!. 214

క. నారాయణపదసేవా
పారాయణ! బంధులోక ♦ పాలనదీక్షా
ప్రారంభ!కల్పభూరుహ!
భారత రామాయణాది ♦ పరమార్థజ్ఞా! 215

మాలిని. సకల సుసన వర్యా! ♦ శాంభవాహార్యధైర్యా!
సుకవివినుతకీర్తీ! ♦ శుద్ధతత్వ ప్రవర్తీ!
ముకురనిభ కపోలా! ♦ ముగ్ధలక్ష్మీ విశాలా!
కకుబధిప సమానా! ♦ గౌరవశ్రీనిధానా! 216

గద్య

ఇతి శ్రీమత్పరమపదనాథ నిరవధిక పరిపాక
పరిచిత సరసకవితాసనాన రామకృష్ణ
కవినాథ ప్రణీతంబయిన పాండు
రంగ మహాత్మ్యంబను
పరమభాగవతచరిత్రం
బునందు ప్రథ
మాశ్వాసము.





శ్రీ ర స్తు

పాండురంగమహాత్మ్యము

ద్వితీయాశ్వాసము.

క. శ్రీదయితచరణసేవా
ప్రాదుర్భవదఖిలవిభవ ♦ భాసుర! సిరహా
హ్లాదక జీవితరణవిద్యా
వేదీ! రామానుజేంద్ర ♦ వేదాన్తీశా! 1

వ. ఆకర్ణింపు మహోత్కృష్టకు పెలంగు సమహారం బుగా నొప్పెడు గాచుమాలింగను గాని॥ 2

సీ. శైలజ! విను విను ♦ షణ్ముఖాంబ! కరవీర
కుశపల్లవంబులఁ ♦ గోమరుమిగులు
ఘర్ణవీరానది ♦ గలసె నెచ్చట నట్టి
ప్రాక్షిమదక్షిణతీర ♦ భాగమునకు
యోజనంబున సమ ♦ స్తోన్నతంబగు తీర్థ
మును క్షేత్రమును జాలఁ ♦ బొగడునెయ్యుఁ
పౌండరీకములన ♦ భాసిల్లు నచట న
ద్దేవతోత్తముఁడు ల ♦ క్ష్మీవరుండు

గీ. భక్తరక్షణదాక్షిణ్య ♦ సక్తబుద్ధి
యఖిలనిగమౌఘగిరిగుహా ♦ హరిపృథుకము
పాండురంగండు సాకృతి ♦ బ్రహ్మలీల
నిలిచియున్నాఁడు భువనవ ♦ ర్ణితవిభూతి. 3

వ. ఆదికల్పంబునందలి పదునెనిమిదవ ద్వాపరంబుకడకందువ శతానందాది బృందారక సందోహ శిరశ్శిఖరమణి గణమయూఖచ్ఛటాగోప మహనీయచరణ నఖరశిఖరుండగు పుండరీకాక్షుండు పాండురంగాహ్వయంబునం బుండరీకుండను నొక్కభూసుర పుండరీకునకు బ్రత్యక్షంబై భక్తపక్షపాతంబునం దత్తీర్థంబులకుఁ బౌండరీకంబులను నామకల్పనంబు నాచరించి యాచతుర్యుగాంతంబు నేఁడు నచ్చోటనున్నవాఁడు అవ్వైన్నునిచరిత్రంబుమీకు శ్రోత్రరసాయనంబు చేసెద వినుండు. ఇది మీ యిద్దఱి ప్రశ్నంబులకు నుత్తరంబయ్యెడునని నృపుండు మునిసన్నిధానంబునఁ గుమారుండు వినుకొన గిరికుమారిం గటాక్షించి దాక్షారసపక్షంబు లగు సక్షర విశేషంబు లొలయనిట్లనియె. 4

చ. అలికులవేణి విన్మరచి ♦ తాఖిలపుణ్యు డగణ్యగణ్యుఁ డ
త్యలఘువివేక పాకఖని ♦ యార్యజనస్తవనీయచర్యుఁడు
జ్జ్వలగుణరత్నరత్ననిధి ♦ సత్య, ద యార్జవ,శాంతి దాంతి మా
సలగతి పుండరీకుఁడను ♦ సన్మునిపొల్చు నొకండు పెంపునన్. 5

సీ. చలిచీమ నేనియు ♦ జాఁ దొక్క శంకించుఁ
బలుకఁ డెన్నఁడును మృషా ♦ భాషణములు
గలుషవర్తను లున్న ♦ పొలముపొంత జనండు
వెలితి పుచ్చఁడు లేమి ♦ కలఁగఁ డాత్మ
దలయెత్తి చూడఁడే ♦ న్వాలన బరస్త్రీల
వైరంబు పడఁ జెట్టి ♦ దగ్గరుటల
నోరులసంపదకునై ♦ యుపతపింపఁడు లోన
నిందింప డెంతటి ♦ నీచునైన

గీ. మిన్నకయ చూడఁ డాఁకలి ♦ గన్నకడుపు
సర్వభూతదయోదయో ♦ త్సవ మొనర్చు

నిగమఘంటాపథైకాధ్వ ♦ నీనబుద్ధి
బ్రహ్మవిద్యానవద్యుండు ♦ బ్రాహ్మణుండు. 6

చ. హరిహయదేశికాభుఁడగు ♦ నమ్మహిదైవతమౌళియుంను బం
గురువునకుఁ మృగీమదను ♦ గంధము సంభిలు ఖ్యాతి సంబుజో
ఉ. పంచనయింత లేక బహు ♦ వారము లెంతయుఁ గ్రూరచిత్తుఁడై
పంచజనుండు పంచవిధ ♦ పాతకముల్ మునుచేసెనేనియున్
బంచక శ్రీనృసింహుకుడి ♦ భాగమునం గనుఁబుణ్యమొక్కఁడున్
గాంచినఁజాలు విష్ణుపద ♦ గామియగున్ గులకోటితోడుతన్.

ఉ. దేవునివామభాగమున ♦ దేహము నూడ్చిన సార్వభౌముఁడౌ
దేవునివెన్క మేల్కనిన ♦ త్రేనుపుగైకొని నాకవాసియౌ
దేవునిమ్రోల దక్షిణపు ♦ దిక్కున నిల్చినయేని ముక్తుఁడౌఁ
గావున మానవుండెపుడు ♦ గాపుర మాయెడఁ జేయఁగాఁదగున్.

క. యతిపతి యేతత్క్షేత్రో
గ్జితచరితంబ్రకటనంబుచే ♦ చేయఁగఁ దగు స
య్యితిహాస మొకటిగలదది
స్రుతిపేయము చేయుమనుచు ♦ రుద్రుఁడుపల్కెన్, 237

శా. అంభోరాశిగభీర! భీరహితచి ♦ త్తా! భోగభోగావళీ
సంభారామరరాజ! రాజకృతపూ! ♦ జాయోగయోగ్యర్ధిమ్యా!
తారింభోకాహిమధామ! ధామహితని ♦ త్యావాస లక్ష్మీసము
జ్జృంభాలంకృత వక్త్ర! వక్త్రభీముఖరవా! ♦ శ్రీమద్గుణప్రభవా!

క. శరమురన వంశవర్ధన!
కఠినకుఠారాగ్రదళిత ♦ గర్వితవిప్ర
డ్జరమునితుల్యవితరణ !

మాలినీ — కవిశుకసహకారా! ♦ కల్పవృక్షావతారా!

సవినయనిజమూర్తీ! ♦ సర్వదిగ్గ్రాహికీర్తీ!


భువనహితచరిత్రా! ♦ పుణ్యదాక్షిణ్యమిత్రా!


నవరసికవతంసా ♦ నవ్యసూక్తిప్రశంసా. 240

గద్య

ఇది శ్రీపరమపదనాథ నిరవధిక కృపాపరిపాక పరిచిత సరసకవితాసనాథ రామకృష్ణ కవినాథ ప్రణీతంబైన పాండురంగ మాహాత్మ్యంబను మహాభాగవత చరిత్రంబునందు

ద్వితీయాశ్వాసము.







శ్రీ ర స్తు

పాండురంగమాహాత్మ్యము

తృ తీ యా శ్వా స ము.

శ్రీరమ్య చరణతల లా
క్షారసరాగాభిరమ్య ♦ శోకాపహృద
ద్వారసమారాధితరఘు
వీరా! రామానుజయ్య ♦ వేదాద్రీశా. 1

వ. ఆకర్ణింపు మాయజ్వవంశేశ్వరుండు శ్రీరామమునిం గనుంగొని యిట్లనియె. 2

ఉ. ప్రాసంగువిత్తువంటి నెఱ ♦ పాలు కొలంబునఁ బుట్టి వేదముల్
వ్రాసినగాదె శాస్త్రములు ♦ పుట్టినయిల్లు కళాకలాపముల్
డాసిన రచ్చ యంచు నఖి ♦ లంబు గనుంగొనియాడ నొప్పు ను
ద్భాసితభా సితద్యుతి సభాపతి నా నొకఁ డాహితాగ్నియై. 3

వ. అతఁడు కళింగదేశాభరణంబగు పీఠికాపురం బధిష్ఠించి సకలమహీసుపర్వశ్రేష్ఠుండై నెలయునంత. 4

తే. ఆమహీసురులేమకు ♦ నతులనిష్ఠ
నింగివేల్పుల నేలకు ♦ నేలవేల్పు
కొలము నింగికిఁ దెచ్చుచుఁ ♦ గొలువఁ బుత్రుఁ
డొక్కఁ డుదయించె దత్కృపా ♦ భ్యుదయమహిమ. 5

మ. వనితామానసమానసాయకుఁడు జీ ♦ వత్రాతపాలుండు భూ
జనసన్మాన్యవిశుద్ధవర్తనుఁ డుదం ♦ చత్త్యాగశీలుండు చం
ద్రనిభస్ఫూర్తి సమగ్రకాంతిమహిమన్ ♦ నూనూఁగుమీసాలలే
గొనబుంబ్రాయపుఁదేజుకూనయతఁడు ♦ తోఁచుండు వాచాలతన్.

వ. అజ్జగతీసుపర్వసంభవునకుఁ బిత్రుదత్తంబగు నిగమశాస్త్రాభిధానంబు ప్రసిద్ధంబయ్యెం దండియు.

తే. అతఁ డనూచానసంతతి ♦ ననతరిలియు
సకలనిగమశిఖారహ ♦ స్యములు గనియు
మనసుఁదార్తియ పురుషార్థ ♦ మునకుఁ దాక్ర
ైవఘటనావశంబున ♦ నోవకుండదాయె. 8

చ. తలగడు గంగమున్నము ♦ గౌతబంచకరంబు సంస్కృతో
జ్జ్వలకలమాన్నభోజనము ♦ చందనచర్చ ప్రసూనదామకం
బులు కపురంపువీడ్యములు ♦ భూషణపఙ్క్తులు కల్గి నిచ్చలున్
బులుకడుగంగబద్ధనము ♦ ముత్యముఁబోలుచుమారుచుంబురిన్. 9

సీ. కలదు లేదనువాద ♦ ముల కోర్చి మీనుమీ
సమువంటిదెయ్యెంటజం ♦ దెము మేలునఁగ
బహుళసంకుమదపంక ♦ పాణింధమంబైన
తాళిగోణపుఁజుంగు ♦ నేలజీర.
గడలేనిపీడ్యంపు ♦ గప్పుచందరుతావి
మోవిపల్లోత్తుల ♦ మునుగుదన్న
పానతాఁకులుగల్గు ♦ సూనాస్త్రశంఖంబు
గతి నఖరేఖాంక ♦ గళముదనర

గీ. సఖులు పరిహాసకులు వెంటఁ ♦ జనఁగ యువతి
భుక్తనిర్ముక్తపరిధాన ♦ మొక్కఁడగుచు

నగరఘంటాపథంబున ♦ నగుచు దిరుగు
నేరపుగలశీవి జాతిమా ♦ తోత్రపజీవి 10

తే. భార్యపాలిండ్లు రిక్తకుం ♦ భములు రోయి
వెలది చనుదోయి నిండుకుం ♦ డలు కులంబు
తరుణిఫాలంబు చవితి చం ♦ ద్రుడు వేశ్య
నుదురు వానికి బ్రతిపదిం ♦ దుండు నయ్యె 11

సీ. ఉష్ణాన హోమాగ్ని ♦ యూదనోల్లడుగాని
విరహజ్వరార్తుదై ♦ వెచ్చనూర్చు
సంధ్యకు బాత్రధనాం ♦ జలి ఘటింపడుగాని
మొరగు నీర్వ్యాకపా ♦ యితలకర్ధి
నాగమవాదంబు ♦ సాగాదనడుగాని
విటవాదములు తీర్చు ♦ వేగిలేచి
కంబు ధ్వనిత్పాదోద ♦ కంబుగోరలడుగాని
చూవతాధరసీధు ♦ వాని గోర్కు.

గీ. బుద్ధ్యచిహ్నంబు లఘునం ♦ బున ఘటింప
సిగ్గుపడుగాని ఖరసఖ ♦ శిఖరలిఖిత
జాతనూత్నక్షతాంకముల్ ♦ సమ్మతించు
నారజమునీరి యూదుర్వ ♦ హారహార 12

తే. నిగమశర్మాభిధానంబు ♦ నేతిబీర
కాయయును బోలె నయదార్థ ♦ గాథ దొల్లు
వైదికాచారదూరప్ర ♦ వర్తనముల
నీట విహరించుచుండు న ప్పాటిప్రోగు 13

క. వెడవెడ దుర్వ్యవహారపు
నడవడి గడిదేటి గురుజ ♦ జనము శిక్షింపన్

గడుసుపడి విప్రతనయుడు
సడికోరిచి వంకిపరక ♦ చాటున్ మానక 14

తే. తాతముత్తాతతండ్రులు ♦ తరతరంబు
చీమవలె గూడబెట్టి యా ♦ ర్జితము సేయు
విత్తముడివోయె దత్కరా ♦ యత్తమగుచు
నురగదష్టుని మేని నె ♦ త్తురును బోలె 15

సీ. దినవెచ్చమునకునై ♦ తనమేన గలసొమ్ము
కొదుకక బచ్చింట గుదువవైచు
సిందుగీసినరీతి ♦ నించుకించుక చేరి
గిలుబాడుదల్లిపై ♦ గిలపసింగి
సంత్రీకిసిడ్డప ♦ త్రిములు దొంగిలిపోయి
పోయినంతకు నిచ్చి ♦ పొరయువిత్త
బుద్ధవడ్డికి నోర్చి ♦ మృత్యురూపములైన
సాహులచే బుణ ♦ గ్రాహియగుచు ✓

గీ. గుడ్డవృత్తులు వృత్తులు ♦ గోలుచు గుత్త
చేలు గ్రామాంశములునాది ♦ నేలలెల్ల
జనవరుల కమ్మజూపు నీ ♦ చ్చాపిహార
వర్తి వాడేమిగానున్న ♦ వాడొమీద 16

క. అతడు కళింగోద్భవుడగు
కతమున నో వేల్ల జూప ♦ గసుగందక యా
గ్యతమస్వీకారమునకు
నితరుండై యుండె మునికు ♦ లేశ్వరం పంక్తి

తే. పొందుబట్టుల నప్పులు ♦ పాడిచి పాడిచి
దొరతనంబున జట్టాల ♦ దిరిసితిరిసి

నలగి శిశ్నోదరపరాయ ♦ ణత్వమునకు
బారమెఱుగక తిరుగు నా ♦ బ్రాహ్మణుండు 18

సీ. తనచెలులిండ్లయం దదన ♦ ద్రావ్యము త్రావుచు నింటి కన్న దుర్జ-
జనక దురోదరార్జితము ♦ చౌర్యహృతం బన్నుపతో గపన్న దుర్జ-
జనటిపిసాళివెచ్చముల ♦ జేర్చుచు గొల్లిటివైభవంబు తె
ల్లనడగ నవ్వేడంగు కడు ♦ లాఘవవృత్తికి జొచ్చెనిచ్చలున్

క. మితిగడచిన ఋణదాతలు
వెతపెట్టగ నూరు సొరక ♦ వెలివెలి దిరుగున్
వతిగూడు లేక యాకట
గుతిలపడు నతండు దవ్వ ♦ గుత్తుకతో డై 20

క. సలునకు కూటికి నైసి
ములవేడం బోడవోరవ ♦ జొచ్చినతడు పూ-
వులు ముడిచినయంగళ్లై నె
కలకల పీ ఠెల్ల నవ్వ ♦ గట్టులుమోసెన్ 21

తే. పదను దివిసినకస్తూరి ♦ పాచియలదు
సాయబారితిన గూడు నీ ♦ ర్వెట్లు మడుగు
గళితమణియగుసొమ్ములు ♦ కాన బడియె
దుర్విదగ్ధుండు గాంచ ♦ దూరుడగుచు 22

క. ఆలో నొకనాడాదు
శ్శీలరతుని యక్క యొత్తు ♦ శిక్షించెడ సి
బాలిశు నని తనమగనిన్
కాలుర గొనివచ్చె మాతృ ♦ భవనంబునకున్ 23

వ. ఇట్లు పంచయోజనమాత్రదూరంబగు తెనయూరనుండి వచ్చిపితృభవనంబుసొచ్చి యచ్చటం గొన్నిప్రొద్దులుగడసి కొడుకు చెడునడవడికి నడలుకడలిం బడిసుడవడియొకపల్లిదండ్రిల దీండ్రి

గలవచనరచనా చమత్కారంబుల నుదారముదారోపణకరణోపచా
రంబులఁగొంతకొంతవంతకుం దొలంగించుచు మందిరముకుందారాధ
నాతిథిసంతర్పణంబులు నేర్పునం బచరింపించుచు జనయిత్రీదర్శితం
బగు మూలవిత్తంబగు నష్టావశిష్టంబగునది గుప్తముసేయుచు
బశు, శిశు, దాస, దాసీజనంబుల దన వారింగా మెలంగించి
నలంకువలకుం దొలగించుచు బుస్తకభాండగారంబు నిజభర్తృ
హస్తాంతరంబున నాశుసుక్షణశిథిలబంధన యాచకపరిముఖోపద్ర
వంబులవలనం బాచి బోరిచుచు విగళితసన్నాహంబగు గేహంబు
యథాపూర్వనిర్వహణ మనోహరంబుగా ననుసంధింపించి చదు
వుసంతసాగించి నడపించుచు నిజానుజ సుర్వ్యసనంబునఁ బనగాసిం
బొందఁగ రాజానుగ్రహాలబ్ధంబులగు నేకభోగగ్రామంబు లాత్మాగ్ర
సంబులుగా నొనరించుచు దప్పి దానమడి, మటి చేను చెల్లు
న్నపట్లరసి తనపట్టులం గాపు పెట్టుచు గుట్టిక నలంగియు సత్తమా
మలచిత్తంబు వచ్చునట్లు భక్తిశక్తులు మెఱసి పాటులంబడుమరం
దలిసౌందర్యంబు ననివార్యజృంభణంబగు యౌవ నారంభంబును
ననచంద్రికావైభవంబును, వన కేళీపలాశదోహదంబునగుటకు నగ
చి నగచి తెగచి కడుపు దుమ్ములుచుట్టి కప్పురుట్టెవడం బొట్టుపోరిల
గుచుండు నంతం జుక్క తెగిపడినవడువున నెక్కడినుండియో యాక
స్మికంటుగ నింటికిం జలిదినంటకంబు గుహవం జనుదెంచి తన్నుం
గాంచి డెందంబునం గొంచియుం బోరాక చేరిన నమస్కరించి తల
వంచికొని యున్న తమ్మునింగని కదిసి కౌఁదమ నెలవంకలపంక
లొత్తుచు నెత్తురులు చిలుకుచుం గుకపపదబంధంబునుంబోలె ననకల
పరివృత్తంబులై మదోన్మత్తమత్తకాశిని దత్తంబులగునఖాంకంబులు
కతన గర్కశంబగునతనిశరీరంబు గౌగిలింప నంగలించి శంకించి
యాసీమంతిని యొక్కింత బుజస్వాంతయై యాదుర్విదగ్ధు విదగ్ధాలా

పంబులోలయు సీమంతపుంబెండ్లి కొడుకన్నగమ్మని హేతుగర్భితంబుగా న్నాశ్వర్వదించి యతండు తనకంబుగ మకంబునం బోన నుంకించినవాని సోకోర్వమి యెఱింగి తరంగితవిగయ సౌహార్దమార్దవ మధురంబులగు మాటల తేటలం బాదిరివెట్టి యిందుబింబాబుకుంబోని నిజనందనుం జూతవాని మేనల్లుని నిందనుని చంకకిచ్చి యెచ్చటి కేగెదవు మాబా వబావని నారగింతువు గాక నాక పాకంబులు నిమిషంబులోనం గావింతు నని నిలిపి వెరుకదెస నడగలసిమున్న తత్క్షత్రింబునకు నేతసంజ్ఞ గొనసంగుటయును. 24

క. ఆవైదలి పాత్రశ్వరు
శ్రీపాదద్వయము గడిగి ♦ శ్రీతలవారి
న్యాప్తాత్మనిజనిర్వసజ
తాపంబునఁ [illegible] ♦ త్పుణ్యము [illegible]. 25

క. నిను వేల్పునకును మ్రొక్కిం
యనిబలుపింపనకుఁ బోలె ♦ [illegible]
కనుగీటినంతలోన నె
యనుమానకుఁ దదగ్రిజాత ♦ యమరించితిగన్. 26

ద. తలగడిగించి దాతపరి ♦ ధానము గట్టగ నిచ్చి లెస్సగా
పలకలయందుఁ గల్గుతడి ♦ యార్చి కొత్రివ్వరు రావటించి మై
పులయుజచర్చ సేసి గృహ మాధవదత్తమనోజ్ఞభోజనం
బులలోనఁగ దల్లి తండ్రి నిజ♦ పుత్రిలు భర్తయుఁ దోభుజింపగన్

ఉ. ఇష్టములైన వంటకము ♦ లిట్లు భుజించి యతండు వార్చి సం
తుష్టమనస్కుఁడై తనదు ♦ దొయ్యలి విద్యముచుట్టియిచ్చు మహా
శిష్టుఁడువోలె దిన్నెపయి ♦ జిర్నగ వొప్పగ గూరుచున్నచోఁ
బుష్టిశిరస్త్రముఁగడపి ♦ పుచ్ఛితవగ్రిజ పూర్ణచిత్తయై 28

క. ఇంతలు సంతలు నగుతన
సంతానము చంటపెంట ♦ సందడి సేయన్
బ్రాంతమున నిలిచి తమ్ముని
కుంతలబంధంబు విడిచి ♦ కుశలాశయుఁడై. 29

తే. ఎలయుసీత్కారములతోడ ♦ నీళ్ళుగ్రుక్కి
యంటుసంటులుపరికించి ♦ యంట్లు బోడిచె
గోరుముక్కుల దిగదువ్వి ♦ తూరు పెల్లి
నెఱుల గలిగినపేల న ♦ న్నింటి దిగిచె. 30

క. మెడమన్ను సలఁచి యలకలు
ముడిగొని నిజపాణిపద్మ ♦ ములు గసగసగాఁ
గడుగుకొని తనకు మరదలు
విడెమొసఁగుచు బసిమిపసిడి ♦ పెవల [illegible]. 31

తే. చేటికానీతసిక్తా ♦ సీన యగుచుఁ
బద్మకర్ణికఁ గొలువున్న ♦ పద్మవోలె
గుడివలన నింతయోగగా ♦ గొమరు మీఱసి
బిడ్డచనుదాప నిట్లను ♦ బీ [illegible].
32

శా. ప్రారంభించినవేదపాఠమునకుం ♦ బ్రత్యూహమానంచునో
యేరా తమ్ముఁడ నన్నుజూడ జనుదే ♦ వెన్నాళ్ళనోయుండి చ
క్షూరాజీవయుగంబు వాచె నినుఁగ ♦ న్గోకున్కి నిరాశావయుఁ
సీరాకల్ మది గోరు చంద్రపాదుపున్ ♦ నీరాకరంబుంబలెన్.

శా. శ్రీలాలిత్యము నిత్యశుద్ధియు గుణో ♦ త్సేకంబులుం గల్గి యు
ద్వేలస్ఫూర్తి దలిర్చు తండ్రియను న ♦ బ్ధింజంద్రుఁడై ♦ తోఁచినన్
బోలుంగాక భవాదృశుం డితరుఁడై ♦ పుణ్యంబులు బాసినన్
సాలగ్రామశిలం జనించునె కదా ♦ జాత్యల్పపాషాణముల్

క. ఏనమ్మ్రొదు గడవగ ద
త్తూనులు కసుగందు లగ్రి ♦ జుండవు నీవి
ట్లైనతటి నెంతదుఃఖమొ
యీ నీప్రొ పాసపడెదు ♦ ♦ నిరుగురువ్రులకున్. 35

సీ. పరమేష్ఠినుండి నీ ♦ తరముదాక విశుద్ధ
తరమైనవంశంబు ♦ దలచవైతి
తఱిదొక్కియున్న యీ ♦ తల్లిదండ్రుల జాల
పఱచనై సంతోష ♦ పఱచవైతి
వహ్నిసాక్షిగఁ బెండ్లి ♦ యాడినయిల్లాలి
నిల్లాలితాకార ♦ నొల్లవైతి
ఘగ్మశాస్త్రార్థవి ♦ త్తముల విత్తములచే
నలరించి విఖ్యాతి ♦ నందవైతి

గీ. శీలసుఖలాబు నిది ప్లి ♦ శీలమనుచుఁ
జనువులి యెల్లఁ జిల్కల ♦ చనువులనుచుఁ
గోడివారలు నవ్వ నా ♦ తోడ యేల
బేలవైతివి యీగుణం ♦ బేల నీకు. 36

వ. అది తదీయ దురాచరణస్మరణ సంతప్తస్వాంతయై యక్కాంతరవమధ్య యమర్షోత్కంఠ కలకంఠకులకంఠ కాకలీలాపహంబగు నెలుంగు చెలఁగం గుంఠితప్రబోధుండగు నాశునుని గెరలి పలికియు నలుక మగిడించి యుదంచితప్రయోజన ఘటనాపారవశ్యంబున సామకస్యంబుమీఱ నిట్లనియె

చ. పడఁబడబాలుచున్ వడఁకు ♦ పట్టినతల్లిని దండ్రి నేలలో
వెడలనితమ్ముగుఱ్ఱల న ♦ పీనకులాంగన నోరులేనియీ
తొడుకుల బంటుఁ బైద విడఁ ద్రోవకప్రోవగ నెందు నీకవా
ల్పడినది కర్ణనాదలనె ♦ భారతసంహిత సెప్పచాద్మునన్. 38

ఉ. నాదుసహోదరుండు సుజ ♦ నస్తవనీయనయప్రసక్తి బ్రి
హ్మాదుల మెచ్చఁ దేనతని ♦ యజ్ఞమునం గడుఁబూజ్యరాలనై
వేదియలంకరింతునని వేవురిలోపల నాదుకొందు నీ
వేదియులేక సర్వగుణ ♦ హీనుఁడవౌట యెఱుంగదమ్మఁడా 39

శా. వీశావేశముదాల్చి సర్వధనము ♦ న్వెచ్చింతుగా కేమి ము
క్కారుంబండునఖండ సేతువృతముల్ ♦ కాశ్మీరఖండంపుఁగే
దారంబుల్ తెగనమ్మగా జనుఁనె ని ♦ ర్ధారుండవే నెన్న నీ
వారుఁ లేరె సహోదరాదులు కుల ♦ ధ్వంసంబునీకర్హమే? 40

ఉ. కామవికార మాత్మ నవ ♦ గాఢత దాల్చినయేని నిర్భర
శ్రీమెఱయఁగ రూపగుణ ♦ శీలకులోన్నతి గల్గువిప్రక
న్యామణులఁ సహస్రమయి ♦ నన్ వరియించి రమించరాదె యే
మీ మునులైగృహస్థులుగ ♦ మించుటిమొగ్గ కులాంగనాతతిన్.

శా. లోలత్వంబున మత్తకాశినులకి ♦ ల్లుం బొల్లునుం జెల్లగాఁ
నేలా వెచ్చము సేయ నెవ్వలన ము ♦ న్నీలాఘ్యలుం జాలరే
కోలంబో జనియించువేశినను వి ♦ డ్డోల్లాభ మోతండ్రి దు
శ్శీలాగారము వారయోషవతము ని ♦ స్సీ నేటి పాటించునే. 42

సీ. నర్మగర్భోక్తులు ♦ నక్కటక్కులు వింత
నయగారములు బహు ♦ నాటకములు
పిలుపిచ్చువిద్యలు ♦ పీకవన్నియలును!
బెలుచఁదనంబులు ♦ ప్రేలడములు
నక్రిభావంబులు ♦ వలకారిబాగులు
వలసియొల్లములును ♦ వట్టిపసలు
కేరడంబులు సాళ ♦ గింపులు కిల్బిషా
క్రీడనంబులు నడ ♦ కించునగలు

గీ. బాసపోసనములు విడం ♦ బములు బ్రిమలు
లేనిమచ్చిక లివియాది ♦ యైన వివిధ
దుగుణంబులప్రోవులు ♦ ద్రోహమతులు
వారకాంతల దడవిన ♦ వచ్చుగీడు. 43

చ. విడు మికనైననిట్టియవి ♦ వేకము మామకబుద్ధిపద్ధతిన్
నడుపుము నీకుఁ గావలసె ♦ నా హరికస్తుభమైన దెచ్చెదన్
గడుసరియచ్చకూళపలు ♦ గాకుల నీడుము చేయిమీఁదుగా
నడచినపూర్ణకాముడవు ♦ నాయనుజన్ముడవిట్లుసేయుదే. 44

తే. అక్కయీరీతి నయము బ్రి ♦ యంబుగలుగ
నానతిచ్చిన సద్బుద్ధి ♦ నాదరించె
జాలదినములనుండియు ♦ మైలపడిన
బడుగుగావున వా డన్న ♦ పానకాంక్ష 45

సీ. రాజాలయమునకు ♦ రాంపోకలు సేయు
మాసిన చదువులు ♦ మరల జదువు
నిన్నాళ్లు నెచ్చెలు ♦ లెదురైనఁ దలపంచు
కులవధూరత్నంబు, ♦ గుస్తరించు
నాచార్యజనము ప్ర ♦ త్యహముసంభావించు
నర్చావళికి నుప ♦ హారమిచ్చి
యర్చించు కుతపవే ♦ ళాగ తాధికోటిఁ
బసి నేమ దర్శించుఁ ♦ బైరుఁబచ్చ

గీ. దండిప్రియుద్గమనీయంబు ♦ తానె యుదుకు
నత్రికాభర్తతో నవ్వ ♦ నల్పసరణి
గ్రామకార్యంబు దీర్చు నం ♦ గడికివచ్చి
తేనెపూసినకత్తి ధా ♦ త్రీసుతుండు, 46

వ, అతఁడొక్కనాఁడు. 47

సీ. గోమేధికోపలాం ♦ కురమానితంబులు
పుష్యరాగచ్ఛటా ♦ పుంఖితములు
వైడూర్యసంధాన ♦ పణాణనీయంబులు
హరినీలకీలనా ♦ భ్యంచితములు
కురువిందసందర్భ ♦ గురుతరంబులు చతు
ర్విధవజ్రదళ సమా ♦ వేల్లితములు
మహనీయతరహారి ♦ న్మణిపరీతంబులు
సకలుషస్థూలమౌ ♦ క్తికయుతములు

గీ. పద్మరాగపరీరంభ ♦ భాస్వరములు
దంతవిద్రుమకృతసము ♦ ద్గకభృతములు
మాతృభూషలు సత్త్రికా ♦ మండనములు
నిజయువతిదార్చుసొమ్ముల ♦ న్నియుహరించి. 48

క. ఒకనాటిరాత్రి పడుపడు
కకుఁ జెప్పక యిల్లువెడలి ♦ గాఢతరతమో
నికరము తనదగుతోడుగ
నొకరుఁడుఁ బేరడవిత్రోవ ♦ నూహనిఁ బోఁడెఁ. 49

సీ. సోకించు వృద్ధమా ♦ సురుఁ డాత్మపితృదత్త
దర్భలు దిక్కనుఁ జిత్తంబుగనగ
నత్తగా రిచ్చిన ♦ హరిసుదర్శనపుఁజే
రునకు మ్రుత్తైమువ ♦ వనటఁ బొందుఁ
గొత్తగాఁజేయుంచు ♦ కొన్నమక్కరకునై
యడలుదుర్వారరౌ ♦ యాఁడుబిడ్డ
బాహాత వెతఁబొందు ♦ వ్యామోహియై నవ
గ్రహకర్ణవేష్టన ♦ భ్రంశమునకు

గీ. నెంతదుర్బుద్ధి యెంతదు ♦ ర్భ్రాంతి యహహ
సర్వధనములునద్దురా ♦ చారశీలు
డూచముట్టుగ నిలుదోఁచి ♦ యుడికిచనుట
యెఱుగరోగాక యవ్వేళ ♦ యెఱుకగలదె? 50

ఉ. మోవ దరంబుగానిధన ♦ మున్ బెనుమోపుగా వా డమర్చియే
తోఁవయుగాని పేరడవి ♦ దూఱెహుటాహుటినొక్కరుండులో
జావున కంగలించి పెలు ♦ చం జనుచుండగ నొక్కనాటిసం
ధ్యావసరంబునం దొకపు ♦ రాంతిక ఘోరవనాంతరస్థలిన్ 51

మ. కరుణాదూరులు చోరు లంధతమసా ♦ కారుల్ పరద్రవ్యహృ
త్పరతాంతఃకరణుల్ దురాసదులు వి♦శ్వద్రోహులుద్బాహులై
తిరు వాక్కుమ్మడి గ్రిమ్ముచు మ్మగల సందీప్తాశుగ శ్రేణిచే
సిరి ధాత్రీసురసూను గార్ముకర వా♦క్లిష్టాసులై యాసునన్ 52

క. కాయంబున బెద పెదపలు
గాయంబులుచేసెగాని ♦ కడువాడిమిపై
నాయమ్ము లమ్మహీసురు
నాయమ్ములు దాకవయ్యె ♦ నాయుర్మహిమన్ 53

క. ఒక నెత్తురుబొట్టునకుం
రక యసురులు వేఁపురొండియు ♦ గ్రామమున దొంగల
ఒకనిభు లాపతితుని దో
చికొని రయంబడర జనిరి ♦ చెట్టు కొకరుడై 54

క. కాపుకొడు కొక్కరుండా
కాపురుషుం దెచ్చెనింటి ♦ కడకనుకంపా
టోపోద్దీపితబుద్ధి ద
దాపద్వినివారణకై ♦ యాభిముఖుండై 55

సీ. పితృపరిత్యాగవ♦ర్ధితకిల్బిషము వోవ
నెత్తుకై వడి వ్రేళ్ల ♦ నెత్తురొత్తి
కూర్కుప్రాణముల మే ♦ ల్కొలుపుచాడ్పున గంట్ల
శాకినీకాండంబు ♦ సణిపిచూచి
సమయంబు గాదని ♦ శమనుదూతల ద్రోయు
జాడ మైనాటుశ ♦ స్త్రములు పెరికి
పతయాళువగుబొంది ♦ పడకుండుటకు గండ్ర
పురులిచ్చుగతి జాల ♦ బొత్తులునిచి

గీ. వట్టికూడును వేనీళ్లు ♦ పెట్టియొత్తి
గలుగువీడ్యంబులిప్పించె ♦ వలతిమైవ
వెజ్జు నెచరించి యరయించె ♦ విప్రసుతుని
కంటవత్తిదుకొని సైరి ♦ క్రిపభుండు 56

క. నిరనిలసంచారస్థల
మరయిక సుస్నేహపూర ♦ మాయుస్థితి యాం
యిరుదెఱగు బలిమి దుర్దశ
బొరయక దీపమ్ముపగిది ♦ భూసురు డెసగన 57

ఉ. తాన ప్రసంగముల్ దిగిచి ♦ తత్పరణిన్ దనపెంపుపెద్దగా
బూనివచించు నక్కపట♦పూరుషు నిక్కమ్మునమ్మి నెమ్మదిన్
జానపదాగ్రగామి తన జాతియునాతియు గూడిదేవునిం
గానిజదేశికోత్తముని♦గా, బరమాప్తునిగా, దలంచుచున్ 58

క. తలలోకుల నాలుక పూ
సలలో దారంబు పాల ♦ జల్లిననీరుం
బలె వెలిమొఱుగక మనసులు
గలసి యభేదమున గాపు♦కడ నత డుండెన్. 59

క. కల దాశూద్రివసతి శశి
కల దా ననఁ జాలు నొకవి ♦ కారపుఁగోడల్
చలదాలోలకటాక్షాం
చలదామనిబద్ధతరుణ♦ జనకంజనయై. 60

ఉ. ఇంటికి నడ్డమాఁక యొక♦యింతయులేక చరించువాని చే
నంటినఁగందు గెందళుకు ♦ లంగమునం గలవాని మిక్కిలిం
గంటికి నించువానిఁదెలి ♦ కన్నులవానిఁబిసాళిబాఁపని
బంటది గోరుచారుకుచ ♦ పంజరకీరముగా రమింపఁగన్ 61

సీ. పలువికారంబులఁ ♦ గలగల్పుఁజూపుల
తాకపోకల బయల్ ♦ పాఱఁజేయుఁ
దమకంబు గమకంబు ♦ దత్త[illegible]రుహాత్తి
మానసుసాఁగినపజ్జఁ ♦ బోనుపుఁగోరిక
కునుకుపాలిండ్ల పైఁజెఁగొంగుజాఱఁగఁగొప్పు
వీడ నూరక నవ్వు ♦ వెఱ్ఱినవ్వు
నేరాలిపట్టి బి ♦ ట్టొత్తి చెక్కిలినొవ్వ
గఱచి వా డేడ్చిన ♦ గౌఁగలించు

గీ. దంపసకిమొడ బుంజాల ♦ దండబెట్టు
దిట్టుమొట్టెలు బిగువంచు ♦ దెగికళాదు
వనిత చిన్నారిపొన్నారి ♦ వయసువాని
విప్రనందను గన్నంత ♦ వెకలియగుచు 62

క. దుర్లలితాతనువిలసన
నిర్లజ్జస్వాంత కాంతకో నెరుపు మొరయన్
జెల్లాటమాడు మోహము
ల్లలయి నరిల్లు సమ్మోహాసుగతోడన్ 63

తే. దృష్టిపాతంబునోవిడిమై దెరలఁబట్టు
ఫాలపట్టిక గనుపట్ట బాల చేల
నిఱియఁ దలఁగట్టియొకమూల నెఱఁగు నేల
గ్రుడ్ల సీరుట్టఁబరచిన కొంగుమీఁదఁ. 64

ఉ. తేలెడుకన్నుదోయి నడ దేరెడు ముద్దుమొగంబు సారెగై
వ్రాలెడు గొప్పకొప్పు వసి వాడెడునన్నువకౌను కాఁకలం
దూలెడు శీతమేనునయి తొట్రిలఁ నమ్మృగనాలి నాలి బా
గాలఘువర్తనుండరసియంగజబాధితఁగాఁ దలంచుచున్ 65

క, యెవ్వనికి వలచెనోకో? యీ
జవ్వని యని నవ్వమీరు నరసోక్తులు తే
నవ్వులు ముడిచినపువ్వుల
రువ్వులఁదనయందె సముఖ సూషములగుటన్.

మ. బళిరా దేరకుదేరదక్కు నిటులే బంగారుకుండంపు జం
కలుదాటించుచు గెంపుమోవి దొండకంకిగా గుబ్బపాలిండ్లు చి
ట్టులనుంగా ముఖగంధపారణము సేయంగా గటిసీమను
త్పలపత్త్రాళిఘటింపగా దివురుమిత్రద్రోహి మోహాంధతన్ 67

సీ. తలపువ్వులు గడిగించి తను బ్రతికించెగా
యడవిజోరాహతుం డైనదెచ్చి
కన్నబిడ్డలకన్న గారవంబునజన
విచ్చెగా నిచ్చలు నింటిలోన
గాసివాసక్లేశ కశ్మలత్వమడంచి
యనురక్తి బెనిచెగా యనుదినంబు
గురువుగా వేల్పుగా గూర్చుచుట్టంబుగా
భావించి కొలిచెగా భక్తియుక్తి

గీ. నెవ్వఁ డారెడ్డియింటికి ♦ నెగ్గుచాలఁ
జేయు గుడినుండి గుడిశాళ్లు ♦ దీయుకరణిఁ
గపటనటనా నటుఁడుతా ్రిటఁ ♦ గట్టుబోయ
కాయజామేయసాయకా ♦ ఘాతభీతి. 86

చ. కరఁగినడెందముల్ విడుపు ♦ గానని కోర్కులు పారవశ్యమున్
బారసినదిట్టచూపులు గు ♦ ముర్కొను ముత్తుపలకాంతు గావళుల్
చిరిఁగినసిగ్గులుం గలిగి ♦ చీకటివేఁకటి రేలఁ జాల వా
లిరి తలిరాకుఁబోఁడియు న ♦ ళీకవిశిష్టుఁడు దుష్టచేష్టలన్. 69

క. మతిఁబాపమనక పా్రిణ
చ్యుతికరమగు తెగువ కతఁడు ♦ చొరఁబడనరకే
సతి కోదాహో మర
సతి కింభయ మన్న చదువు ♦ చదువంబోలున్, 70

ఉ. అద్దమరేయిదాఁక పొల♦మారసి మారసి లేముఖాహతికిన్
నిద్దురఁగాచి యున్నమగ ♦ నిన్ జగనీలిపిసాళిజంత య
మ్ముద్దియ సేవసేయ దొక ♦ ముచ్చట యూడను మూఁగబోలె నే
సుద్దియు లేకకన్మొగిచి ♦ చూచుమనోగతిఁదోఁచు చెల్వునిన్. 71

సీ. పొన్నాకుపై తేనె ♦ సన్నచంద్రికమోవి
మాధుర్య మనక వే ♦ మాటుఁబోగడి
యామనిబుగబుగ ♦ లంగచంపకదామ
గంధంబనక పెక్కు ♦ గతుల నెన్ని
పడనున్నపండ్లసం పదపెంపుపాలిండ్ల
బీరం బనక సారె ♦ సారెఁదలఁచి
వెలియు నబ్రిచ్చాయ ♦ వలమానికచభర
ప్రకటనం బనక మా ♦ టికిని మెచ్చి

గీ. దినదినంబును గసికాటు ♦ చెనకువలన
దప్పిదీరని తమకంబు ♦ దెప్పరంబుఁ
బాప సమకట్టి భారుఁ డ ♦ వ్వాలుఁ దసతి
వెత్తుకొనిపావనిందందు ♦ నెడరు వేచె, 27

క. ఆతఁడేఁ దన్నగరీపతి
జాతరసాటించె భువి ♦ సర మనినతరసా
ఖ్యాతతవాతామయుని
ర్ఘాతాహతిఁ దూల గాలి ♦ గంగలకెల్లన్. 37

సీ. గోర్వెచ్చచమురంటు ♦ కొనిరి మస్తకముల
జలక మాడిరి నిశా ♦ మిళితవారి
కట్టిరి చిఱుతచా ♦ కములకొ్రంబుట్టముల్
కాటకదీర్చిరి ♦ కన్నుఁగవల
దిద్దిరి సిందూర ♦ తిలకంబు బటువుగాఁ
నక్కుఁగొప్పులవిరుల్ ♦ గ్రుక్కిరద్ధి
నింబప్రివాళమా ♦ ల్యంబులు వైచిరి
చిట్టిపట్టిధరించి ♦ రిట్టుసట్టు

గీ. తరుణధావనధగధగ ♦ ద్దసనమణుల
హత్తుకొలిపిరి లేఁతపి ♦ ద్యములడాలు
పర్వదినములఁ బామర ♦ ప్రమదలుదిత
నియమసంభావనారంభ ♦ నిభృతబుద్ధి. 74

క. ఎడ్డైతనవుఁగయిసేఁతల
రడ్డులు నడచిరి పురస్స ♦ రద్భార్యముగా
గుడ్డంబుచక్కఁ గట్టం
బడ్డమహాశక్తి దివ్య ♦ భవనంబునకున్. 75

వ. అమ్మహోత్సవం బజపరిధానంబగుటవిబుధసభయుంబోలియు మ హాసురోదారంబును, తమోవికృతివిధేయంబగుట విధుబింబంబు నుంబోలియు దారావియోగముదితంబును, బహుళధ్వని పరీ తంబగుట సత్కవిత్వంబునుబోలియు నసాధువర్ణసంభాధబంధు రంబయ్యెనయ్యెడ. 76

సీ. అంభోధరముక్రింద ♦ నసియాడు నైరావ
తియుబోలెసిడి వ్రేలె ♦ దెఱవయోర్తు
చెందమ్మికొలన రం ♦ జిల్లునంచయుబోలె
నిప్పుటేట జరించె ♦ నెలతయోర్తు
తొలుసంజయుండవ ♦ ర్తిలునంచయును బోలె
నీగబందిరిగుండ ♦ మింతియోర్తు
జలసీలిపై నెక్కు ♦ కలువమొగ్గయుబోలె
నసటూకునర్తించె ♦ నతివయోర్తు

గీ. కాంతయొక్కర్తు మూపున ♦ గండలిచ్చె
మారుగాలిచ్చె నొకసుధా ♦ మధువాణి
లలనయొక్కర్తు నోరితా ♦ ళంబులిచ్చె
శక్తిజాతరసద్భక్తి ♦ శక్తులెసగ 77

క. బత్తులు నునువాకత్తుల
మొత్తిరి పశుసమజముండ ♦ ములు చంపముతో
నెత్తురుధారలు ఘోరవి
పత్తిమిరనవారుణపరి ♦ భలు పరిబలంగన్ 78

తే. పెలుచ గలుచొక్కు చెలువల ♦ తలకునెక్క
దోన దిక్కులతలకెక్క ♦ దోడగెదమము
దేవిగుడిలోన నొక్కొక్క ♦ దివియదోప
దోన నొక్కొక్కచుక్కయు ♦ దోచె మింట 7

క. ఎడరగుట దెలిసిపాఱుం
బోడువడు గొనిచనియె మాఱు ♦ భూమికి నట సం
దడి బొమ్మనుచు పెండ్లాడెడు
వడువున గసుగాపుబూప ♦ వయసుమిటారిన్ 80

తే. కాపుగోడలు కంచంత ♦ కాపురంబు
బాలవంటికులంబుగా ♦ ద్పటిచియుటికె
మగని నటువెట్టి రెండవ ♦ మగని వెంట
సువిదలకు బుద్ధిపెడతల ♦ నుండుగాదె 81

మ. ఆకుమఱుంగుపిందెయయి ♦ యంతిపురంబుచుబోలెనున్న నా
కాకుముదప్రియాస్య భయ ♦ గాఢతరత్వర నేగుగాని లో
నాకలి దప్పియున్రవిక ♦ రాత్రియు నెన్నదు మన్మథాస్త్రకీ
లాకులతప్తచిత్తలకు ♦ లక్ష్యమె తక్కిననొప్పులెవ్వియున్ 82

సీ. కరిసకంఠీరవా ♦ క్షతనఖక్షతజర
త్కరిశిరశ్శుక్తశా ♦ ర్కరిలతలము
లంశాంతజంతుకం ♦ తాసృగువ్యాఘ్ర
ముఖగుహాభాంకార ♦ ముఖరితంబు
లశ్వద్విషద్విపా ♦ ణాగ్రనిగ్రహావహ
త్ప్రస్తరప్రసవపా ♦ రభమయంబు
లజ్ఞాతరవికర ♦ వ్యాపారభూరుహ
చ్ఛాయానపాయాతి ♦ శైత్యఖనులు

గీ. గహనఘంటాపథంబులు ♦ గడచి నడచి
యొక్కపక్కణ మీక్షించి ♦ యూరడిల్లి
యవరవర్ణస్నుషయు బ్రాహ్మ ♦ ణాధముండు
భోయకులమున గలసిరి ♦ పొలుపుదక్కి 83

తే. ఎన్ని జన్మంబు లేనియు ♦ జన్న పిదప
గాని పాపింపరానిధ ♦ రాసిలింప
జాతిగడెలోన నప్పాప ♦ జాతి తొలఁగి
కల్లు పెల్లాని వేటాడు ♦ గరునుడొరసె 84

క స్వఘ్రాణానిలసౌరభ
మాఘ్రాణింపగ మదాళు ♦ లాశ్చటరతిన్
వ్యాఘ్రాదికభయదాటవి
శీఘ్రగతిన్ మెలగు నసతి ♦ చెలువుడుదానున్ 85

మ. అతిమధ్యస్తన కుంతలస్తబక పీ ♦ ఠాగర్వదుర్వార యా
సతిచేమానమె యూనమయ్యెనిక ని ♦ స్సారసంబుపాణంబు దా
ల్చుతగుల్ గాదనిరోసి యావృషలివాకలుందూపుగొమ్మంటకా
హుతియాబ్రహ్మ గేంద్రకుంభిచమకే ♦యూధంబు నేణాబులున్

సీ. జళుకులువారలె ♦ స్సగదంచివెదురుబి
యృమును బువ్వులవలె ♦ నలతిలోవి
పార్చిడించినకొత్త ♦ నంటకంబతిమాత్ర
ఘాతశరావపా ♦ త్రముసజాల
పట్టించి పలువన్నె ♦ వన్యమిషంబులు
గుట్టువాలఁగనుంచి ♦ దొక్కటముగ
గాచినగురు నెయ్యి ♦ చేచాచజాలినం
తయుగుమ్మరించి త♦ త్తక్రపూర

గీ. మొకయలాబుశలాటుఖం ♦ డోదరమున
బూన్చియటుడించి తానును ♦ బొత్తుగలసి
సామిదప్పాన్నకబళముల్ ♦సామికొసగు
నగుచు జవులెచ్చరించుచు ♦ నిగురుబోడి 87

శా. కాపుంగెంజికురాకుబోడి పరశో ♦ కబంతప్రాపింపుడుర్
వ్యాపాదంబుననాత డొందుగడ రా ♦ పాజీవరాజాననం
దాపింఛచ్ఛదగుచ్ఛసచ్ఛవి మదాం ♦ ధన్ బంధురశ్రోణిపి
ణాపాణింధమపాణి నొక్కప్లవక ♦ న్యంగూడి క్రీడింపగన్ 88

వ. అపవిత్రంబగుపుత్రలాభంబు దత్కళత్రంబునందు సంభవించె నిట్లానష్టపూర్వద్విజన్ముండు కష్టమార్గంబున నెలసి నెలతయుం దానును బ్రాలుమాలిమృణాళనాళపేశలంబగు ఫణాధరపరివృఢ ఫణాఫలకతలిమతలంబున నంటసిలంబడ నెడనెడం బెక్కుపాత కంబులుపార్జించుచువర్తించివర్తించి యొక్కనా డొక్కరుండు నుం గుర్కురకుమారయుగళంబు గుపితశరభనిభంబగు దానిగళ గళాయమాన గళసిగళనియమితంబుగ గేలగీలించి యొంటిపా టున వేటపైగలతివుట మాటాడుచు సమీపాపవీమధ్యంబు జొచ్చి యాస్ఫోటించి పిక్కచెదరక దిక్కులుపరిభ్రమించియద భ్రమదవిభ్రమ భూయిష్ఠంబులగు మృగంబులం దెగజూచి యేచి కన్నిచ్చకువచ్చు పెక్కునంజుడులు చేవడించక కావడించి ప్రొద్దస్తమించునంతకు నిజనిశాంతంబునకుం బఱ తెంచునపుడు.

మాలినీ. కుపితశమనచక్షుః ♦ క్రూరమర్వారకీలా
స్ఫుటితమగువహ్నిన్ ♦ దగ్ధవాకీర్తియిల్ మ్రి
గ్గిపడియె మధుపాన ♦ క్షీబజాయాతనూజా
తపరిజనయుతంబై ♦ దైవదుర్భావదృష్టిన్ 90

చ. తనగృహ మిట్లపత్యపశు ♦ దారధనాదులతోడ మ్రగ్గగా
గని వెఱగంది కందికను ♦ గ్రంతలమంతలజొచ్చినట్లుబో
రనగడు బాష్పపూరములు ♦ గ్రమ్మగ నేడ్చుచుమూర్ఛవోయియు
ల్లస దెలిసెన్ వినిందితకు ♦ లవ్యవహార్తమనోబలంబునన్ 91

క. ఇఁలజడికిలఁబడి పలుమఱుఁ
దలదోర్చుచు వికృతమగువ ♦ దనమున లాలా
జలములు తిగెలుసాఁగఁగ
బలుకు నతండాలిగుఱిచి ♦ పరిచితరక్తిన్. 92

ఉ. ఎల్లరు నెల్లచోధనము ♦ లిచ్చి మృగాక్షులగొందు ్రిగాని యో
పల్లవపాణి! యేఁ బరమ ♦ పావనవంశమునిల్చి కొంటి నీ
నల్లనిరూపు నిక్కమని ♦ నమ్మి ప్రవంబందిగాక నేఁడు వి
ద్యుల్లతికాధికాభినయ ♦ పూర్వహుమాటయెరుంగనింతయున్.

ఉ. సన్నపుసిబ్బెముల్ గలుగు ♦ చన్నులఁబయ్యెదకొంగువాలఁగాఁ
గిన్నరవీణమోపి శ్రుతి ♦ గీల్కొన సారెలు చక్కనొత్తియు
ద్యన్నఖరప్రఘాణములఁ ♦ దంత్రులు మీటుచునాలపించునీ
తిన్ననియెల్గు నాచెవులఁ ♦ జేనియలొల్కుచవుల్ దలంచెదన్.

ఉ. ఈడజాతినాతికి హి ♦ హీం మహిదేవుడు చిక్కెనంచు నవ్వ
రాకకుఁ బోకకున్ జనప ♦ రంపర కెంపగుచూడ్కిఁ జూచి యం
బూకృతచూచరించుటకు ♦ బుద్ధిదలంక కలంకముక్తచం
ద్రాకృతిఁబోల్చునీముఖమునం ♦ దమృతస్థితిగాంచిమించుటన్.

ఉ. పుత్రులు లేరె యెవ్వరికి ♦ భూమి మదన్వయవర్ధనుల్ భవ
త్పుత్రులవంటివారు మును ♦ పుట్టరుగాక తదాస్యకాంతి, త
ద్గాత్రవివృద్ధి, తద్భుజయు ♦ గస్ఫురణంబు, తదుక్తిలక్ష్మి, త
న్నేత్రసరోజపత్రరమ ♦ ణీయత, చూపఱఁజొక్కఁజేయునే.

క. అని తన యాలిని దనయా
లినిగని మఱికాని కుడువవ ♦ లె గూడ జలం
బునుద్రావవలె ననుచునన
శనమున నతడేఁగఁజొచ్చె ♦ జనగహీనమహిన్. 97

క. కాఁగలపుణ్యుఁడు దుఃఖపు
వేఁగు వహించుటనె పోలె ♦ విషమాటవిలోఁ
దూఁగుచుఁదూలుచు నీరము
లీగుచుఁ దలవాంచి యురక ♦ యేగుచునుండెన్. 98

తే. నీచమగుమేను పొలుంగ ♦ వైచుకరణిఁ
బడి సరోరుహనేత్రున ♦ పొరకరణిఁ
నధమలోకంబువిడిచి య ♦ య్యమరపథముఁ
జూచుటకుఁబోలెఁ దనుతాన ♦ లేచు నతఁడు. 99

వ. ఇట్లనుద్దిష్టప్రయోజనుండై బహుయోజనంబులును నిర్భోజనుండు నిరంబుభజనుండునై యాకుజరుండు పెక్కుదినంబులాక్రాంతమహాగహనవిహారుండై యద్భోట నిశాటపతినక్షః కవాటపుటవిఘటనపటుచటులనఖరముఖరత్నాభలణాయమాన త్రిభువన భర ణడగు నృసింహాండుకసంహృత వైకుంఠనగరనివాసుండైనిజయుం చేసియుండునపుణ్యప్రదేశంబుం బ్రవేశించి. 100

ఉ. చేరువచేరువై కడుబ ♦ చేళిమమై తనుడాయుపూర్వసం
స్కారతపఃఫలంబునభ ♦ జద్వ్రజినావలినాశకృన్నృకం
ఠీరవదేవనిత్యసద ♦ నీకృతసంగమతీర్థరాజవా
ర్థారల నాడి తత్పరమ ♦ధామపతిఁ బలుమాఱు జూచుచున్ 105

సీ. ఒకయింత తప్పవే ♦ యక చూచుఁ బెలునాఁటిఁ
దలగొట్టుకొనిదుఃఖ ♦ జలధిమునుఁగు
బిలముతెలవుమంచుఁ ♦ బృథివిలోఁ జొరఁబాఱు
సమధికస్తంభోద్భ ♦ వము గమించుఁ
దిరియువాఁడును బోలె ♦ దెసలకుఁ జెయిచాఁచు
నొరగు నసాష్టాంగమ్ము ♦ దొప్పదోగు

హా! పోయితే! యని ♦ యఱచు భార్యగుఱించి
బహువిధాసక్తి ♦ బ్రాంతిఁ బొందుఁ
గీ. జేరఁగారానిదర్శన ♦ స్థితి వహించు
బాడబస్ఫూర్తి లోఁగొన్న ♦ పగిదినుండు
దానవారాతి కాఁబూని ♦ తనవతార
సకలమును మున్నె తాల్చె నా ♦ ధరణిసురుఁడు, 102

క. ఉడుగనిపస్తులఁ జెవులను
గడియలునడ మేను వడఁకఁ ♦ గాలము గడవం
బడమిఁ బుడమి వేలుపు వడి
చెడి పుడమింబడియె విగత ♦ జీవుఁడనయ్యెన్. 103

ఉ. ఈవిధమైన యయ్యధము ♦ హీనపు మేనపుడెక్కఁగాక ఘూ
కావలిదావకీలలగు ♦ నల్కలుమంగల మొల్కలెత్త దం
తావళజాలనీలమగు ♦ దండధరానుచరాగ్రిమబలం
బావలఁదోవలాఁచి వెస ♦ యాతనవుందనువాఁగి రేఁగఁగన్. 104

సీ. లలనాధరోష్టలా ♦ లాజలాన్వితమగఁ
గోరెమధ్యము పేరి ♦ కులము నెల్ల
వావివర్తనలతా ♦ వావంత దలఁపక
కన్నిచ్చవడ చేఁచెఁ ♦ గామవికృతి
జనులు పుర్వ్వఁగఁ దిట్ట ♦ నడికోర్చ యార్జించె
బశ్యతోహరవృత్తిఁ ♦ బసిఁడిపోగు
కన్న పెట్టియుఁ దోర ♦ గాచికొట్టియుఁజంపె
లెక్కకుమిగులు భూ ♦ లేఖవరుల
గీ. మఱియు నీరీతికూరుల ♦ మైత్రివడసె
నితరపాతకములు చేసె ♦ నెన్నియేని

వీనిఁబోదువుఁడు కట్టుఁడు ♦ వేగ్రయుఁ డనుచు
జమునిదూతలు బాధింప ♦ జడిసి యతఁడు, 105

క. ఆక్రోశంబొనరించె ది
శాక్రమన్నాదముగ వి ♦ శంకటగతి నా
త్మక్రమమగు నామొఱవిని
సక్రోధాక్రమణనిపుణ ♦ సంభ్రమ మడరన్. 106

మ. అమరద్రోహివిరోధి మన్నచ్చట ర క్తార్థంబుగా నిద్ధచ
క్రము విక్రాంతివహించి భాస్కరసహ ♦ స్రాకారమై వచ్చి య
య్యమదూతావళి హావళిం దెరల వి ♦ ప్రాధీన బంధప్రతా
నము ఖండించె నఖండశీతారసిఖస ♦ న్నాహంబు దిగ్గ్రాహిగన్.

క. శీకులును గాందిశీకులు
నై కాలానుగులు సుడుక ♦ నపుడరుదెంచెన్
శ్రీకాముక పారిషదా
నీకములు సుదర్శనాది ♦ నీరజములతోన్. 108

క. అరుదెంచి జముపురికిఁ జను
తెరువున మరలించి తెల్ల ♦ దీవితెరువునన్
హరిభృత్యులు నడపించిరి
గరుడాంచితయానమున ని ♦ గమశర్మాఖ్యున్. 109

సీ. ఉత్తాలఫణిభుగ్గ ♦ రుత్తాలవృంతాని
లాశాంతఘర్మాంబు ♦ వయ్యె మేను
పరిత్యగ్రముక్తాత ♦ పత్రిభవచ్ఛేష
వారితాతపమయ్యె, ♦ జాగుమాళి
నూత్రవతీశదో ♦ శ్వేతద్రదత్తావశా

భృగు భరద్వాజ ప్రి ♦ భృతికృతస్వస్తివా
గ్భరముఖరములయ్యె ♦ బార్శ్వతలము
గీ. లరుణకిణసహస్రాభ ♦ మభ్రగంబు
నగువిమానంబు పైనెక్కి ♦ నిగమశర్మ
తీండ్రిబుండేత్రుకోదండు ♦ తండ్రిబోలి
పరమధామంబునకుబోవు ♦ పథమునందు 110

సీ. ఆజానుదీర్ఘంబు ♦ లైహారిస్మణిమయ
స్తంభంబులకు గుల ♦ స్వాములగుచు
దివ్యగంధముల ను ♦ ద్రేకించి విన్యదం
కురరేఖలకు జోడు ♦ కోడెలగుచు
దలచుట్టుదిరిగిరా ♦ గలిగి పాండురపద
పత్రింబులకు బాంధ ♦ బంధులగుచు
సకలంబు వెలిగింప ♦ జాలి బాలార్కబిం
బములకు ననుబింబ ♦ పజ్క్తులగుచు
గీ. నాల్గుచేతులు గాంచన ♦ నలినమాలి
కలు నెడదకన్ను లాస్యప్రి ♦ భలుచెలంగ
గుముదుడనుపేర బరమేశు ♦ గొలిచినిచిలి
యున్నవాడాత డిప్పుడు ♦నోముసింద్రి 111

తే. పుండరీకుండు శంఖక ♦ ర్ణుండు వామ
నుండు కుముదాక్షుడును విజ ♦ యుండు జయుడు
సర్పనేత్రుడు ననుపార్శ్వ ♦ చరులలోన
హరికిగుముదుండు మానసీ ♦ యుతవహించు 112

క. అమృతమయమూర్తి బుధహిత
విమలవిభోద్భాసి మసృణ ♦ విలసనశుభల

క్ష్మానుహితవక్షుడు విధుడట
కుముదానందప్రదాన ♦ కుశలుడుగాఁడే 113

శా. ఏవంభూతమహాప్రభావనిధిలో ♦ కేశం జితక్లేశమం
దావిర్భావహసైకమాత్రదళితో ♦ ద్యద్దైత్యగర్వాంధకా
రావేశుఁ నరకేసరిన్ గొలిచి ని ♦ త్యప్రీతినున్నారువా
గ్దేవీవల్లభ ముఖ్యనిర్జరులు త ♦ త్క్షేత్రాధిరాజంబునన్. 114

క. ఆనెలవున నర్ధనిశల
వీనులకుందోఁచు నేచి ♦ విధినందనవై
మానికనాయకకృతఘం
టానాదము నృహరిబిగువు ♦ నగవుంబోలెఁ 115

క. ఆక్షేత్రంబున నృహరికి
దక్షిణదిశ నే వసించు ♦ రత్నరమతినీ
యక్షులతో నీప్రమథా
ధ్యక్షులతో నినగేశ్వ ♦ రాత్మజతోడన్

క. మాతృవధము పితృవధమును
భ్రాతృవధము గురువధంబు ♦ ప్రకటించియునో
ధాతృసుత యలిగి సురపుర
నేతృత దెలివొందు నెట్టి ♦ నీచుడు నచటన్ 117

క. కావున నరులకు దక్షే
త్రావాసమొనర్ప నైహి ♦ కాముష్మికముల్
చేవలతులగుచుదలకొను
నావుడు నా మృడుగుటించి ♦ నారదుడనియెన్

క. దేవ భవత్కృప నరమృగ
దేవమహాక్షేత్రమహిమ ♦ దెలిసితి నస్మ

ద్భావము ప్రమోదమేనుం
భావము గైకొనియె జనియె ǂ భ్రమమఱఁదమనుఁ 119

క. దైవము తీర్థము క్షేత్రము
నావాచయములు గుహుఁడు ǂ నడిగిన మీరల్
భావించి తెలుపుతత్త్వము
నావీనుల జొనపు మనుపు ǂ ననుబుర వైరీ 120

తే. అనుఁడు నుడురాజమకుటుఁ డి ♦ ట్లను నృసింహ
తీర్థమునకు భిదేళిమ ǂ దిక్కునందు
సిద్ధమానవవినుతప్ర ǂ సిద్ధి వెలయు
నాద్యమై ఘుర్మపీఠామ ǂ హాసవంతి 121

తే. తీర్థసార్థావతంస మ ǂ త్త్రిర మభిమ
తార్థదశ్రీల జంద్రభా ǂ గాఖ్య నంహ
నంహ దపమాచరించి ము ǂ న్నందె నింద్ర
డమరతతిలోన రుంద్రభో ǂ గాతిశయము 122

ఉ. తైర్థికు లర్థిగోల్వదగు ǂ దానికి యోజనమాత్రభూస్థలిఁ
దీర్ఘపదాస్పదం బఖిల ǂ దివ్యనుతివ్యవహారయోగ్యమి
ష్టార్థసమర్థనక్షమము ǂ నై తమమున్ విరియించు బాతకా
నర్థము పౌండరీకమను ǂ నర్థము దూషితరోషభూషణా 128

శా. నక్షత్రంబులకుఁ క్షపాధిపతికిన్ ǂ నాకుఁ ద్రికియామాచరా
ధ్యక్షద్వేషికి భానుపుత్రికి ǂ మరుత్కల్లోలినీవేణికిఁ
బక్షిశ్రేణికి బక్షివల్లభునకుఁ ǂ భాసిల్లు దానఁ సమ
సక్షేత్రంబులలో ననూనమగు నే ǂ తత్క్షేత్రమీక్షింపగన్

క. "ఇదమిత్థ"మ్మని యేనును
మది మితిసేయంగనేర ǂ మాసీశ్వర త

ఖ్యాదితపరిభావ మోపిన
విధమున వినిపింతు నీకు ƒ విను దృఢబుద్ధిన్

తే. జమునిచెలియలు నిర్ఝర ♦ శైవలినియు
బెరసి మెఱసిన నడుచక్కి ƒ బేరుగ్రుచ్చి
ఋసులు తెప్పినతీర్థము ƒ లెల్లబాండ
రీకషోడశకళ బోల ƒ లేక జడియు 126

సీ. పాతక వ్రాతభూ ƒ జాతజాతానలం
బాశ్రితాభీష్టపా ƒ కావసరము
విషధితాల్పర్యంక ƒ విహరణస్థానంబు
నిఖిలపుణ్యక్షేత్ర ƒ ముఖముగురుము
సముదస్మదాదినా ƒ నామరున్నాధంబు
వర్ణితాఖిలపుణ్య ƒ వైజనసము
దైత్యభిన్నగరయా ƒ త్రివరస్థానంబు
వాఙ్మనసామేయ ♦ వైభవంబు

ఆ. వె. వంకు వామదేవ ƒ వాల్మీకి వరతంతు
గర్గ గాధిపుత్ర ƒ గౌత మాత్రి
జహ్నుజామదగ్ని ♦ జాబాలి జైమిని
ప్రకరంబుపాండ ƒ రీకమనఘు 227

మహాస్రగ్ధర

కనవె గోడ్రాలుబిడ్డన్ ƒ గగనకుసుమమున్ ƒ గల్గసిరాయిమాటల్
వినవే ముక్తుండు వెండిన్ ƒ విపులబాడమనీ ƒ వింటివా పాండురంగా
వనిబానఃపుణ్యజన్య ♦ వ్యవహృతి గనవే ♦ వంకదుష్పంకశంకల్
ఏనరాశింజొచ్చునేర్లై ♦ వడివడియుడగున్ ♦ వారిజభూత్రినూతీ

తే. క్షితి గురుక్షేత్రముఖమహా ƒ క్షేత్రతలము
లందు జేయున నశ్వరం ƒ బగుచు నిగుడు

దురితతతి గిట్టి నిజశక్తి ♦ దునుముఁ గాన
మేటియా క్షేత్రమొకపరి ♦ పాటిగాదు. 129

క. దాన స్నాన నిధనఁ బా
పానాదులఁ జేయనెట్టి ♦ ఫలములు వెఱవో
నానవి సకలముఁ జేకుఱు
మానవులకు నందు నిమిష ♦ మాత్రమునందున్. 130

శా. ధర్మస్తేయము బ్రహ్మహత్యయు సురా ♦ పానం బగమ్యారహః
కర్మంబుల్ గృహదాహ ధేనువధవా ♦ క్పారుష్యముల్ మున్నుగా
దుర్మార్గుల్ప్రచరించుదుష్కృతతుల్ ♦ దూలుఁ మృగేంద్రధ్వనిన్.
మాగోన్ముల్ వడు లేటిమూకలన ద ♦ న్నామంబు వాకుఁ ద్రిప్పినన్

సీ. ఉరసిజాద్రిశ్రేణి ♦ సరసిజాసనురాణి
పూర్వకోటిగ మహా ♦ ద్భుతచరిత్ర
గజవైరి వాహను ♦ ర్గాదేవి పశ్చిమ
కోటిగ లస్తక ♦ కోండసీమ
భువననాయకి గాఁగఁ బొగడొందె యోజనా
ర్థము విస్తృతియుఁ దద ♦ ర్థంబు నిడుపు
గలిగిన తక్షేత్ర ♦ కార్ముకంబు ధరించి
జగదేకధన్వి శ్రీ శార్ఙ్గపాణి

గీ. తీర్థశరములు దొడివి యు ♦ దీర్ణకలుష
విషమలక్ష్యపరంపరల్ ♦ విఱుగఁ జేయుఁ
గాన నదియు శరణ్యమై ♦ దీనుమిగుల
నైహికాముష్మికాకాంక్షు ♦ లగునరులకు, 132

తే. ఆత్మనామవసచ్ఛతు ♦ రక్షరముల
యొసఁగఁ బురుషార్థములు నాల్గు ♦ నసఁగి వెస

తలలుముదిరినదురితదం ♦ తావళములఁ
పౌండరీకంబు హరిలీలఁ ♦ జెండివైచు. 133

శా. ఆక్షేత్రంబుననుండు నట్టనడుమన్ ♦ యక్షాక్షకేళీ రతుం
డక్షోభ్యుం డజరుం డనాదినిధనుం ♦ డక్షామరక్షోమయుం
డీక్షామాత్రకృతాఖిలుండు ననఘ ♦ క్షీణుండు కృష్ణుండు ప్ర
త్యక్షంబై యనుషంగ సురున్మ్రని యుమా ♦ ప్రాణేశుదోస్సిద్ధునన్

క. అచ్యుతమయ్యెడు నిఖిలజ
గచ్చరితుఁడు యోగిహృదయ ♦ గమ్యుం డచ్చో
నుద్భవమొందుట కీకథ
సద్భద్రాన్నోమన్న సుప్ర ♦ సన్నత ననుషక్, 135

ఉ. ఆ పురవైరి పక్కగల ♦ హాళి గుశేశయపాత్రి విన్న మున్
ద్వాపరముజ్జగిల్లుతఱి ♦ దాంతుఁడు శాంతుఁడు హృద్విపక్షశి
క్షాపరుఁడైక విష్ణుపద ♦ సాధ్వతభక్తుఁడునై జపించె ని
ష్పాపుఁడు పుండరీకుఁడనుఁ బ్రాహ్మణుఁ డొక్కఁడు దక్కజంబుగన్

సీ. పాతకంబులఁ బాచ ♦ బాగాళముగఁ జేయుఁ
గనుఁగొన్నమాత్ర మో ♦ క్షంబొసంగు
మ. మన్నిగ్గు పుష్కరం ♦ బునకు నెల్లిగ్గు పం
పకు నిది యనఁదగుఁ ♦ బ్రకటమహిమ
చింతాసరఃప్రతి ♦ బింబమై పర్వ స్వ
ర్గద్వారమునకంటు గరము మీఱి
యుగుఁజంద్రభాగ మ ♦ హాపుష్కరిణితటం
బునఁ జూత ఖర్జూర ♦ పనస జంబు

గీ. కాంచనయుతంబు నృత్యచ్ఛి ♦ ఖండికూప
దిష్టబరపుష్ట గాయద ♦ ఫీందిజుష్ట

మలస కల్హార పవన స ♦ మాగ్రిగ్రిదళము
నైన యాశ్రమమరించి ♦ యందునతఁడు. 137

సీ. నిండుమనంబున ♦ నుండునారాయణుఁ
డెఱిఁగించెనో నీట ♦ వఱలునునికి
నొసలిలోపలిచక్కి ♦ నెసగు చంద్రుఁడుదిద్దె
నో మింటవ్రేలెడు ♦ దీమసంబు
మూలాలవాల స్థలి ♦ లేలిహాసంబు
గొలిపెనో పవనంబు ♦ గ్రోలునేర్పు
కమలంబు లిరుమూరు ♦ గఱపెనోసూర్యావ
లోకనంబునకాత్మ ♦ లోగను ధృతి
గీ. యనఁగఁ దత్త్రిక్రియలయందు ♦ నలతలేక
భాగ్యకైవల్య సామ్రాజ్య ♦ భోగకాంక్ష
గాఢవిష్టానురక్తిఁ ద ♦ పంబొనర్చు
కుడిచి ముల్లోకములును గ ♦ గ్గోలుపడఁగ. 138

గీ. భక్తిసంయుక్తయను పోత ♦ పాలనొయ్యఁ
జెట్టుకట్టుచు మునిశాఖ ♦ నిట్టచూప
నిజమనోమార్గసంవస ♦ న్నీలవర్ణ
కైతవంబున లోఁ జేగ ♦ గలయు నూరె.

గీ. పుండరీకాఖ్యుడగుటనో ♦ పుండరీక
నేత్రభృంగంబు తనలోన ♦ నెలవుకొనగ
క్షితిసురేంద్రుఁడు తపమిట్లు ♦ చేయుచున్న
కాలమున నేగె ధర విష్ణు ♦ గనుగొనంగ.

గీ. డెందమునఁ బుట్టునలత ము ♦ కుందుఁ వలనఁ
దీర్చునూహించి చనుమహీ ♦ దేవికొనఁ గె

కలశపాథోనిధానంబుఁ ♦ గన్నుఁగవల
తెలివి బలితంపునమృతవ ♦ ర్తియును బోలె. 141

సీ. నీరజోదరయోగ ♦ నిద్రావరణసీమ
చతురంబు సితసామ ♦ జప్రభువునకు
ప్రాలుబ్ధబ్ధప్ర ♦ పాకల్పనము సూతి
కాని కేతనము పు ♦ ష్కరసదనకుఁ
గామధుక్సంధాన ♦ నీమధ్య దేశంబు
రసవతీ దేవతా ♦ విసరమునకు
గోత్రభిల్లోకచ ♦ కోరదృగ్గోత్రంబు
మాకురాస్థాన మ ♦ మర్త్యహారికి
గీ. కాయమానంబు బలిగృహం ♦ బగునసునకు
సకలవాహనలకు వా ♦ సికపదంబు
సారలోహంగము భూధ్ర ♦ వైరిబద్ధ
బుద్ధికరంగొంచియున్న దం ♦ భోళికర్ధి 142

చ. అమితపిశాచభర్త్రిపు ♦ రాంతకుఁ డొందిన రాజశేఖర
త్వముఁ బెనుగొల్లఁడచ్యుతుఁడుఁ దాలుచు శ్రీపతిభావముం మరు
త్క్రమనులు కూటిసేదలటు ♦ గాక సదా యమృతాన్నభోజులా
క్రిమము సుధాబ్ధిపుణ్యమునఁ ♦ గల్గినవంచు నుతించులోకముల్.

ఉ. ధేనువు గ జాశ్వగత్న సుద ♦ తి పృథుఖాఖిలవస్తుకోటివై
మానికభర్త ముగ్గొనియు ♦ మచ్చరమారఁ బయోధిలోఁతుగా
కొనసెనసకొల్పెనో బలు ♦ మొగుళ్ళవిప్లుపకరీషపిండికే
ఖానిభవృత్తి నత్తెలగు ♦ గాకలనీరవిద్రావ నేటికిన్. 144

శా. అంతర్మగ్నదిగంతదంతికటని ♦ ర్యద్దానధారాఘురా
ఘ్రాతంబుల్ నిజవేగభగ్నవపురుగ్రోగ్రాహముల్ మేఘుఘో

పాంతేవాసివిశంకటధ్వనులు నా ♦ గావాసగాహుల్ పయ
స్సంతానంబులు గ్రాలుపాలకడలిన్ ♦ జాగ్రత్ప్రచారంబులై

శా. మాణిక్యంబులు మున్నగానిగుడుభ్రా ♦ మ్యద్భంగసత్వంబు ల
క్షీణశ్రీగరలన్ జలద్విపకర ♦ చ్ఛిన్నప్రవాళద్రుమ
శ్రేణిం గర్వముడిగ్గి యూర్వదవసం ♦ శీర్ణంబులై కానన
క్షోణుల్ వోలె దలిర్చునిచ్చలుసుధా♦కూపారపారస్థలుల్ 146

క. తరుణప్రవాళశోణో
దరతలమై శంఖచక్ర ♦ ధరమైవరపు
ష్కరపుష్కలమై హరికర
సరసీరుహ మనగ గలశ ♦ జలనిధిచెలగున్ 147

తే. నూత్నవీచుల సముత్పోష ♦ రత్నపుష్ప
నికరనిబిడసమగునీరు ♦ నించి తెచ్చి
యబ్ధివేలాసమాభ్యాగ ♦ తాతురాచ
తార్థులకు నర్థిబాదార్ఘ్య ♦ మాచరించు

తే. వార్థి నావర్తగర్తప్ర ♦ వర్తులగుచు
నుదరరత్నాంశువులు గ్రమ్మ ♦ త్రిదశులమరి
తరులు నాకంగ దనుప్రాల ♦ తలను లమృత
సేకమున వెండి చిగిరించు ♦ చిగురులనగ 149

వ. ఇట్లగణితగుణాభిరామంబగు సముద్రోత్తమంబు సంగ్రామభీముం
డునుం బోలె బెనువాలుగంబులం గనుపట్టి కుశలభటవిముక్తం
బగు విశిఖంబునుం బోలె నెల్లకందాపులను మీనాంకపాటలస్ఫురితంబై
జరఠవిలోచనంబునుం బోలె నీరుపాపలం బొందువుటగలిగి పేదవడి
నపుడమివేలుపుం బోలె బలియింటివాకిటనడంగి వీరభద్రగదా
విదారితంబగు పూషార్కవదనగహ్వరంబునుం బోలె బలువరుస
బిగి దెరల నోరలి మతంగకులకన్యకయుం బోలె బలుకందగు

నిలుకడ దాల్చి విభావరీవిరామసమయంబునుంబోలె వెల్లదీవియ
లమించుటకు గుఱియై మఱియు నొక్కొక్కచోట గుముదో
దర విశదంబులు నొక్కొక్కయెడ నీలోత్పలమాలికామేచకం
బులు నొక్కొక్కకడ శుకచంచూపుటపాటలంబులు నొక్కొక
చక్క శుక్తిశబరోదరంబులు నరుణోపల పట్టంబులుం బొట్ట
వెంచుచు నిట్టలంబుగమిట్టించు వేలానిలసముద్ధూతనూతనశీకర
నికరంబులవలన నలినభవాండంబునకు గర్పూరకరండభావంబు
నుత్పాదించుచు నుత్తాలతాలస్కంధపలాశకులాసితద్యుతికూలం
కషంబులగు శైవాలవల్లీమతల్లికలనల్లిబిల్లిగొనునుల్లోపప్ర
వాళ శాఖాశిఖలవలన నుదవాసక్లేశంబున నుద్ధుకుడిచి వెలుపటి
కిం బుటమెగయుచును ద్దామఘూమద్ఘోరణీవ్యాజంబునం దలలు
వీక నీడాడంబాడమూపు నిబడబడబానలకీలాకలాపంబులశంత
నంతురితంబు సేయుచు సలిలకరటి చటులతరరదనశిఖరవిఘటిత
గర్భగిరిగైరికసంక్రమణారుణంబులగుమ్రానుసముదితరంగ కిశో
రంబుల చేతి బిహితావకాశంబై లక్ష్మీనారాయణశరీరారూఢవి
స్ఫురఘుస్మృణరజోరంజితంబును తదీయవిలుంఠనాతిధ్యాతప్రే
ఙాపీడనంబునగుతలిమతలింబువిలసనంబు వశీకరించుచు సాత్వి
కుగ్రియ విఘువిజృంభణముదితంబును బంటకారుపగిదింబ్రసన్న
శరీరంబును సత్యలోకంబు నాకృతిం గమలభూయిష్ఠంబునువిలా
సినీకరంబుకరణి వివిధమణికిరణపుంజరంజితోర్మికంబును బరబ్ర
హ్మంబువిధంబున సహార్యపదంబునై యొదవునాఅవకడలిపుడమి
ముద్దియకు దద్దయు బ్రియంబు పుట్టించె నిత్తెఱంగున 150

ఉ. ఎన్నగ నింతరత్నచయ ♦ మింతగభీరిమ యింత దానసం
పన్నత యింతశుద్ధియని ♦ బ్రహ్మయునోరుమెదల్ప లేనియ

త్యున్నతిగన్న పెన్గడలి ♦ నథ్రితమై వెలిదీవి చెన్నగన్
వెన్నెలమేటిలోన బ్రభ ♦ వించినకప్రపుగొండకైవడిన్ 151

శా. భూతాతంక మపేతపంకము బుధ ♦ స్తుత్యంబు నిత్యంబు వి
ఖ్యాతం బాతపశీతవాత సహ సాం ♦ ద్రానందయోగీంద్రసం
కేతం బాతతభూతిభూతిలకల♦ క్ష్మీకారితోరంబునై
శ్వేతద్వీపము దీపితంబగు జగ ♦ త్సేవ్యైకభవ్యోన్నతిన్ 152

అ. వె. వణకుగుబ్బలికిని ♦ వైడూర్యశృంగంబు
మొలచినట్లు మిన్ను ♦ మోచియున్న
తెల్లదీవియందు ♦ దీపించువైకుంఠ
పురము కనకవప్రి ♦ పరివృతంబు 153

ఉ. సారసువర్ణసీరమయ ♦ సాలవిశాలము సీలవర్ణసం
చారచమత్క్రియాచరణ ♦ శాలియునై పుపిచెన్నగుని మహా
మేరుపుకౌగిటం గొలుపు ♦ మిాఁక్ మహోత్కటకూటసంచర
ద్వారణరాజమై సొబగు ♦ దాల్చినరోహణశైలమో యనన్

సీ. త్రైవిక్రమాంఘ్రిమున్ ♦ తవిలి పీడినపద్మ
జాండఖండములీల ♦ నలరుగోట
పలుమాఱు గమనాధి ♦ పతిపూని డించుమం
దరములభాతి సౌ ♦ ధములు వెలయు
నిజవిహారార్థంబు ♦ స్పృహారియై హరిచేయు
వసతులో యన గేళి ♦ వనము లెసగు
శాంబరీ మత్స్యసం ♦ చారోచితాపర
శరధులక్రియ బద్మ ♦ సరసులమరు

గీ. నఖిలభువనాంతరాళపు ♦ రాధిదేవ
తా వితానంబు తత్సేవ ♦ కైవసించు

సరణి జూపట్టునురు నర ♦ త్నమయపూర్ణ
రాజవదనలు వైకుంఠ ♦ రాజధాని 155

సీ. జలధిపీచివాత్యఁ ♦ జలిదాఁకెఁగా యని
యక్కుచ సందంద ♦ యలమి మలమి
పా్రిమట్ట్రియూకొత్తి ♦ తాయిుడి బొంచెగా
యని సప్తపాత్రుల ♦ నునిచి యుకచి
వాపోయి హాపోయి ♦ పసినాఁడి యూఁకట
బెగబెగా యని యుగ్గు ♦ వెట్టివెట్టి
పెనుచీకటులుగ్రమ్మ ♦ పెక్కైటవసియించి
వెలుచెగా యనిపుల్లి ♦ విడిచివిడిచి

గీ. మంచిలక్షణములు పుట్టు ♦ మచ్చవారు
నేత్రములువిప్పనట్టియూ ♦ నెత్రిగంగు
వడులనేతెంచి నెఱ వ్రేతి ♦ శాడొంగునుదు
విలయహారి దెచ్చి పెనుతుం ♦ ప్వాసతులు 156

వ. మఱియు నప్పురంబు పలుదెరలుతిరిగినప్పుడు నాకోపస్థలంబును సత్తనపదంబునుం బోలె తెప్పువాఁరెగటిని గజగ్రాహణసంవిధానంబును సుదనంబుంబోలె పెన్కుకట్టులంగనుపట్టికురువిందమందిరంబుచు క్రొవ్వుమనసిస్వరుంబోలె హారికి నిరంగుహాయును మాధవునకు నుపవనవిశేషంబును చక్రికి శ్రీఖండతరుకోటరంబును నై యపరంబు మనిసిపూవాలుగంటి తమవుమెచ్చుచుం జొచ్చి వియచ్చరసంబాధబంధురంబు నిసర్గశృంగారతరంగితంబు నగు రాజమార్గంబున జనిచనిముందట నేత్రసన్నిహితజగత్త్రియంబునుంబోలె బహువిధజనాకీర్ణంబై యుదీర్ణవైభవంబున వర్ణింపందగి బృందారక ద్విరదంబు చందంబున వలభిదారూఢోపరిభాగంబును జాంగలక్షేత్రంబు వైచిత్రియవనిశామహి

తంబు నాటకసంధానంబునకై వడి శుద్ధమిశ్ర విష్కంభ సంభృ
తంబునుదధీచి శరీరంబుకరణి సురభిగోముఖావిద్ధంబునై యొప్పు
గూఢపదతల్పు దివ్యభవనంబు దలఁచి విరసజనహృదయంబులం
దగులువదనిబ్రహ్మవిద్యయుంబోలె నఃహ్వపరిహారంబున సప్త
కక్ష్యాంతరంబులతిక్రమించి ముందట. 157

సీ. వసుధా పరిభ్రాంబు ♦ నివహా ముబ్బెడు చోట
మొలగుబుత్తడికోట ♦ మెఱయు చోట
నిగిడియూఁగులఁ దెప్పు ♦ నెలకట్టుగల చోటఁ
గల్పకావిరి తోఁగు ♦ కెమ్ముచోట
పలుకులు మెల్కొలక ♦ ప్రాపు లూఁదెడు చోటఁ
గొలకులకోలకులు ♦ నోలకుఁకు చోట
గంధర్వగాంధార్వ ♦ గంధము వసు చోట
నగుచు కీరశుకములు ♦ గారెలు చోట

గీ. వనము యోగిన కేళ్యాలి ♦ కృగసమాంగ
సౌఖ్యసాపదనిగ పేయు ♦ సంపత్తిగాయ
సిద్ధి మలకించు చోట న ♦ శేషభువన
వివిధధర్మంబు లావిర్భ ♦ వించు చోట 258

క. బహుయోజనవిస్తీర్ణము
బహునాగరిజనయుతంబు ♦ బహువిధమహిమా
మహము నగునొక్కకేళీ
గృహమున నానందకోరి ♦ కితమానసుఁడై 159

మ కలదోఃకంకణరుఖుంకృతంబుల మరు ♦ త్కన్యల్ సుధాబిందుపి
చ్ఛిలనీహారమయూఖబింబసదృశ ♦ స్వర్ణాననశ్రేణిఁ వ
ర్తిలనొయ్యొయ్యసనూపనూగుషఁజభృ ♦ త్ప్రేంఖోళికఁ గలచ్చిని
ట్టలపుంజన్నవ బోలు మున్నొనగుముం ♦ డాచేసియుల్లాసిమై 160

క. దీపించువానిఁ ద్రిభువన
దీపకుఁడగువానిఁజంద్ర ♦ దినకరమయపీ
ఠాపాతదళితనిజభ
క్తాపద్ధ్వాంతప్రవాహుఁ ♦ డనదగువానిన్. 161

తే. నగవు నురువులు మణిపూర ♦ నలినహంసి
కుంతలగ్రాహములు నేత్ర ♦ కుముదరుచియుఁ
గలుగు తనుకాంతికాళిందిఁ ♦ గన్నతరుణ
తరణియనుబోని యురమురఁ ♦ ద్స్నంబువాని. 162

తే. పుండరీకతపోజాత ♦ భువనపీఠ
విన్నపముసేయు నజునాస ♦ వీథిఁ గేలు
సాచి హేమాద్రికంధరా ♦ సక్తమేఘ
మాలికంబగుగగనంబుఁ ♦ బోలువాని. 163

తే. లలితలక్ష్మీనఖాంకుర ♦ లాలనమున
గమ్రకల్హారదళగంధి ♦ గౌరవమున
నతులమై పష్యరత్నచం ♦ దాత్రిపమున
నొప్పుమీరిననునుసేస ♦ కొప్పువాని 164

తే. ఊరుయుగళంబుమీద జె ♦ ల్వారునడిమి
దానవంబునెపంబున ♦ దనుజసదన
నిర్మిత స్తంభసంభవ ♦ నిజపురాణ
పురుషహరిలీల దెలిపెడు ♦ పొలుపువాని 165

తే. అభినవాయాతు దనపుత్రు ♦ నజునిగాంచి
నంతసంబున నాభివే ♦ శంతజలజ
ముబ్బి వెలిగ్రాయు పుష్పాడి ♦ యొఱపునెఱపు
హాళదిపుట్టంబు కటిసీమ ♦ నమరువాని 166

తే. అడుగునడుగుల బొడముచి ♦ హ్నంపుమీల
మేనిచిప్పలువోలెనా ♦ నా నిలింప
కనకకోటీరహీరాగ్ర ♦ ఘర్షణమున
మెఱుగువచ్చిననఖపజ్క్తి ♦ మించువాని
తే. ఆద్యు బ్రిణవస్వరూపు వే ♦ దాంతవేద్యు
మోక్షవిద్యోపదేష్ట ని ♦ ర్ముక్తజనను
విష్ణు బ్రిభవిష్ణు నిత్యువ ♦ రిష్ణు గాంచి
మ్రొక్కి నారీజనోచితం ♦బుగ ధరిత్రి 168
క. మ్రొక్కి వినుతించె దనమది
సెక్కొను నెగులెల్ల నేల ♦ నెలతుకకన్నీ
రొక్కొక్కబొట్టు మెఱుగుం
జెక్కుల దిగజాఱ గోర ♦ జిమ్ముచు హాళిన్ 169
క. బలువేగునొప్పి విమ్మె
నిల పలికినపలుకుకతన ♦ హృదయము గలగెన్
నలినోదరునకు విలయా
నిలయూతాయాతచలిత ♦ నీరధివోలెన్ 170
వ. ఇవ్విధంబున నమ్మధుమథనుండు వసుంధరమీదంగల కనికరం
బునం దరంగితంబగునంతరంగంబు తదభిరక్షణంబున కభిముఖం
బుగావించి యటమున్న యకాండప్రళయంబగుపుండరీకుతపోద
హనంబు దురవగాహంబును ద్రిభువనదాహ దోహదోహళంబు
నగునని విన్నపంబుచేసి డాసియున్నవిరించిం గించిత్ప్రహసితాన
నుండై కనుంగొనుచు 171
సీ. శాంభరీకచ్ఛపే ♦ శ్వరకంఠసందీప్త
తాపింఛవల్లిమ ♦ తల్లియనగ
బవనపారణపతి ♦ స్ఫాటిక స్తంభజం
భద్విషన్మణిసాల ♦ భంగియనగ

సహసవరాహదం ♦ ష్ట్రాఖనిత్రప్రోత
కనకాక్షఘనకాల ♦ ఖండమనగ
గకుబంతకరివర ♦ స్కంధసింధుద్వీప
సాంసారికాసిత ♦ హంసియనగ

గీ. భూరిభూభృచ్ఛిఖోద్యన్మ ♦ యూరియనగ
నృగు భగీరథ భరతాది ♦ నృపభుజాగ్రి
ఘటితకాలాగరుస్థాన ♦ కంబనంగ
దగువసుంధర గృప బల్కు ♦ దైత్యభేది 172

శా. ఓయంభోరుహపత్రనేత్ర మది నీ ♦ యుద్వేగముం మాను నై
తేయప్రియనృపాన్వవాయముల మ ♦ ర్థింతుస్ భవద్భారముం
బాయంద్రోయుచు జేయుచున్ సుఖులగా ♦ మద్భక్తి యుక్తాత్ములన్
మా మామానుషమూర్తినై పొడము నా ♦ నాపక్రమక్రీడలన్.

సీ. కూర్మి సింహారావి ♦ దారితద్వీపకుంభ
కూటముక్తాసుక్తి ♦ గోస్తనములు
బటువుగ దాపాతని ♦ ర్భగ్నసైంధవశిర
స్స్రవదస్రకుంకుమ ♦ స్థాసకములు
శరలూనరన్నకేతు ♦ సౌవర్ణకింకిణీ
కుసుమగుచ్ఛచ్ఛటా ♦ గుంభనములు
ముసలమర్దితపదా ♦ తిసహస్రభూషాన
హీనరజఃపటీ ♦ వేల్లనములు

గీ. విజయలక్ష్మికి నైపథ్య ♦ విభద మొసగి
చటులరోషకషాయితా ♦ శయవిరోధి
యూధమథనక్రియా హేతు ♦ యుద్ధకేళి
దేలి సీకిత్తునానంద ♦ మోలతాంగి 174

వ. మత్కృతంబులు మదీయరచితంబులు నగు నగణితాహవక్రీడ నంబుల సక్రోధవిరోధివధం బొనరించి తదీయకంఠనాళకరాళ రుధిరధారాసారంబుల నీకుం దాపోపశమం బాపాదించెదపాప కారినిరసనంబు నాకు నవశ్యకృత్యంబగుట యెఱుంగువే యు త్తరంబగుభవద్భారంబు తొలంగించుటయకాదు. సముత్పాదిత త్రిభువనోపప్లవంబగు పుండరీకతపోదహన విహారంబువారించు తలంపునున్నయది. యిన్నలువ యిప్పు డిటమున్న తన్నిమిత్తం బని పనివిన్ననాఁడు ఎన్నికదినంబులన్నియు శుభోదర్కంబు లయ్యె నని పుడమిపడతి యడ లుడిపి సగౌరవంబుగా వీడుకొ లిపి పరమపురుషుం డంతర్ధానంబునొందె శతానందుండునుపాసం దంబుగ యథాస్థానంబునకుం జనియె నిట్లు 175

ఆ. వె. పుండరీకుతపము ♦ భూదేవిభారంబు
ఫలమునందఁజేయ ♦ దొలఁగఁద్రోయ
గోరి మర్త్యుఁడయ్యె ♦ శౌరిపదార్థమై
పురుషవరులు విక్రృతి ♦ పొరయుటొప్పు 176

సీ. వసుమతీభార ని ♦ ర్వాపణోద్యుక్తుండు
వర్ధితయాదవా ♦ న్వయపయోధి
దేవకీవసుదేవ ♦ శేవధి నందమం
దిరరసాగారవాస ♦ పరభృతంబు
పూతనా ప్రాణసం ♦ ఘాతవాతూలాంహి
శకటాంగవిఘటన ♦ చటులబుద్ధి
సమదతృణావర్త ♦ సంవర్తసమవర్తి
పాతితార్జునపాద ♦ పద్వయుండు

గీ. వత్సహృత్సాయకం బధి ♦ వ్యధితబకుడు
మర్దితాఘుండు కాళియ ♦ మానభేది

నిష్ఠురాసలపారణ ♦ నైష్ఠికుండు
కృష్ణుఁడాశ్రితలోక వ ♦ రిష్ణుఁడలరు. 177

సీ. కనుగట్టి గాంగేయ ♦ గర్భ డాఁ గురుమూర్తి
లాడించె వత్సాప ♦ హారణవేళ
నాలముందలఁబోవ ♦ శైలమెత్తెనిపూని కఁ
గేలిమై కందుక ♦ క్రీడసలిపెఁ
బాటించెఁ గంబాల ♦ యాట రాసక్రీడ
నాభీరభీరుమ ♦ ధ్యాంకపాళి
నెలయించె యక్షాక్షి ♦ విహారణం బలకాథ
రాజుకింకరశిరో ♦ రత్న రాజుఁ

గీ. దన్ను బిల్లించె సంగుష్ఠ ♦ దళితసర్ప
తనుసుదర్శనన మపి ♦ ద్యాధరేంద్రి
కశనజఠరచ్ఛలమున న ♦ గ్రిజుడు దాను
నందసూనుండు బృందావ ♦ నంబునందు. 178

వ. ఇవ్విధంబున నమ్మధుకైటభవిరోధి మాయామానుషవిగ్రహం బు సంగీకరించియు నమానుషంబులగు విక్రమవిశేషంబులం బ్ర వర్తించుచుండె. అంతనటమున్న యవ్వెన్నునకు మనఃప్రీణనంబు గావింపందలంచి విరించి నిఖిలభువనమోహినియగునొక్కశక్తిఁ బుట్టించుటయు నమ్మత్తకాశిని తదాదేశంబుననందుమఱందియగు శతగోపుండను గోపాలునకుం గూరిమిపుత్రియై పెరుగుచుండె. అంత దంతావళి మరాళ శిఖావళ గమనంబులగమకంబు దమ కుం దొడవగుచు నిగుడునడవడుల బెడంగారి బంగారంపుమెట్ట కెందమ్ములకు నెత్తురుంబొత్తుచుట్టంబులనం జూపట్టు చిగురుటడు గులును, దారలగౌరవంబును ముత్తియంబుల కొంందళుకును జంద్రమండలంబునఖండలావణ్యంబును సేవగించు చరణనఖము

కురంబులును, మకరధ్వజ శరధి శాలిగర్భ గోపుచ్ఛ కాహళా
సందర్భంబుల సౌభాగ్యంబు నానరించు చిఱుదొడలును, వలుద
తనంబులు సలపందనంబులు నిద్దంపుఁదనంబులు తద్దయుంగలిగి
కరికరాకారంబులై కరభనిభంబులై కనకకదళీమృదులంబులునైన
పెందొడలును, కరటశిరఃకఠినంబును రథాంగరమాధురంధరం
బును పులినఘనంబునగు జఘనంబును ఆవర్తవర్తులంబును వి
తాంతపున్నాగ లతాంతకాంతంబును నతిగంభీరంబునగు నాభీ
సరోవరంబును, అసితబిలేశయ బాలికంబునకు నేకలియై చలిచీ
మచాలునకుంబాలికయై శైలావల్లికిందల్లియై చెలువారునూగా
రును, ఆగడపలంగదియనైచి వీచీరేఖలంబోఁడో ప్రచికుసుమనా
రాచు కేళాకూళంగలజాళువా సోబనంబులఁ బ్రతిఘటించు త్రి
వళీవిభాగంబులును, కమలకోరక కనకకలశ కరికుంభ ప్రముఖం
బులగునుపమానద్రవ్యంబులకొ్రవ్వడంచి పచారించిపిక్కటిల్లి పెరిగి
నిక్కికక్కసించి కవజక్కవలఁ జెక్కువలలం బెట్టుచుఁ జూపట్టుదో
ర్మూలకూలంకషంబులగు కుచలికుచంబులును, ప్లక్షపల్లవవల్ల
భంబును చపేటపుటపరిస్ఫుటంబును నగు వేదీమధ్యనిభమధ్యం
బును ఫణిఫణాఫలక భాసురంబులును తాంబూలీదళతరుణంబులు
ను నైనిగనిగనిపసిండితగడుందెగడుకలయూలంబులును, కందర్పక
ళలచెన్నుసంబూవుగుత్తుల మెత్తునసోగఁదీఁగల బాగునఁబుజగలిగి
నబుజంబులును, కలువఱేకుల చెలువున జోకమీఱు వాలారుకొ
నగోరులును, పవడంపుం జివురులపగిదిఁ గలరక్తాంగుళిప్రవాళం
బులునుంగలిగి నెత్తురుట్టిపడుకరతలంబులును, కంబుబిబ్బోకావ
హంబును క్రముకతరుకమనీయంబును కోమలాంగులాతమమ్ము
కుళమోహానంబునగుకంధరాభాగంబును, సమ్మిశ్రవటఫలద్వ
యశోభాద్వైత నిబిడంబగు చుబుకంబును, చెక్కెరలధిక్కరించి

తేనెలం బోనాడి చెఱకురసంబుల నిరసించి మధురిమ నమరుసధర బాంధుజీవ ప్రసూనంబును, మొల్లల నుల్లసంబాడి యాణిముత్తియంబుల నుత్తరించి సుధాబిందువులఁ బలువరుసలసరసంబాడుపలువరుసయు. సంధ్యారాగరంజితంబగు కళా - జరేఖపొత్తువడయు నుత్తరోష్ఠపుటంబును, పరిస్ఫుటనాసికాసుగంధనిశ్వాసధారాధోరణీ నిశిత మార్గంబునుంబోని యయ్యూర్ధ్వోష్ఠబింబఫలంబుమీఁది నిమ్నభావంబును, సూనసాయకుదోనివిల్లును పల్లవకరవాలులాంగలాయుధంబును సామివికసితచంపకకోరకంబును నువ్వుఁబువ్వును నవ్వుచు నివ్వటిల్లు నుల్లసితనాసికాశిఖరంబును, చితమయూఖరేఖా సఖంబగునొసలును నింబకిసలయంబుల కపనయంబొందించుముక్కును, నరఁటిమొక్క మొదలియాకుతాకుల నెక్కసక్కెంబు సేయుచుఁగాయజుసింగిణులవంగడంబగు నెలవంకకన్నుబొమల కొమలును, చకోరంబులపరికారంబును జేరలతిరుచు సారసంబుల దారసంబును మీలమేలును మెఱుపులయొఱపును మరుతూపులకొవ్వును నుత్పలంబులయొప్పును కైరవంబులగౌరవంబును నేణనేత్రంబుల వైచిత్రియు విసూత్రితంబులుగా వించి మించుశ్రవణపుటకూప పతయాళువులగు విలోలవిలోచనంబులును, దర్పణంబులదర్పంబును సరోజంబులయోజయు సుధాకలశంబుల విలసనంబును నంబురుహబింబంబుల మదంబునుంబోపించి యశేషశుకాలాప పాణింధమస్వరభాస్వరంబగు వదనవలయంబును, శ్రీకారంబుల జోకయుఁ దొమ్మిదింటి లెక్కలయొమ్మికయు మోదుగు విరులసిరులును బోసరించి వాసివడయుశ్రుతిసష్కులికలును, నిష్కలంకంబులైనిబిడంబులై స్నిగ్ధంబులై నీరంధ్రంబులై నీలంపుగుంపులసొంపు లామతించు మంచి నెఱికురులునుం, గలిగి

వలరాజునెత్తపలకతళుకునంగనుపట్టువీపున నేపారియాపారిజా
తామోదమేనురవిలాసంబులభాసిల్లి వెండియు 179

ఆ, వె. వివిధయువతికోటి ♦ వేమఱుసృజియించి
యవ్విధూటి జేయ ♦ సజదుతలచి
కేలుదోయిగడుగ ♦ వ్రేళులతుదనంటు
జలకణంబులేమొ ♦ సతినఖాళి 180

తే. అంబుజాననపెందొడ ♦ లరటులాగుట
దానగలిగినలావణ్య ♦ నూనభరము
వలని పైజేకులోకరెండు ♦ వ్రాలిబోర
గిలబడినరీతి మీగాళు ♦ లలరుసతికి 181

క. మదిరాక్షిజంఘ లాగజ
గడలగు సింహాసనగాను ♦ కాహళులౌన
స్మరకునడక గీపెట్టక
పదనుదిపిసి రాగిదేటి ♦ పలుకకయున్నే 182

తే. కరికరంబులు త్వగ్దోష ♦ కల్మషంబు
సహనయింపంగ సతియూరు ♦ లైపొసంగియు
బుష్కరంబులతగులంబు ♦ బూనె చరణ
దంభమున బూర్వవాసన ♦ తలగు టెట్లు 183

తే. బిసరుహాసనకటిసీమ ♦ పృథుఃయగుట
నిక్కమటుగాకయున్న ♦ బైబె నెలవుకొనునె.
కాంచియును మధ్య మాయయు ♦ గమనాభి
లక్ష్మియు ద్వారవతియు ♦ సతి లక్షణముగ. 184

తే. సకియనాభియమునమండి ♦ జవ్వనంపు
బాలకృష్ణుండు వెడలింప ♦ బయలుపడిన

కాళియఫణీంద్రుఁ డేమొ రో ♦ మాళి మధ్య
విష్ణుపదమున నణఁగిన ♦ విధముగలిగె — 185

ఉ. మానవతీలలామతను ♦ మధ్యమమర్మ గజవైరి కుల్కఁత
ద్యానమరున్న దావళము ♦ యౌవనపుంబొదరిల్లుదూఱగా
గానగవచ్చు కుంభములు ♦ గావుగథా కుచకుంభయుగ్మకం
బౌనటులైనవల్లభన ♦ ఖాంకుశరేఖలు గల్గినీటుగన్ — 186

తే. వళులులావణ్యవారిధి ♦ వలన నిగుడు
వీచిలతికలు కాబోలు ♦ వెలది కేలు
విపులకంకణ మంగుళీ ♦ విద్రుమంబు
మత్స్యరేఖాంకితమునగు ♦ మహిమకలిమి — 187

తే. ముదితకరమూలములమొప్పు ♦ మ్రుచ్చిలించి
యూకయుండిననోకొనా ♦ నీకభవుఁడు
ఫణిగణావళుల దక్కఁగ ♦ పద్మరాగ
మోదమున వాలు మోపించు ♦ చున్నవాఁడు — 188

ఆ. నె కంబుపాణి తనకు ♦ గాంతుండు గాగల్గు
బెట్టిగి కంఠకంబు ♦ నింటి దాల్చె
నోకొ యొప్పుగాదె ♦ యుత్తమసతులకు
బతులు పూనినట్టి ♦ వ్రతముదాల్ప — 189

తే. సోమబింబాస్యదశనవా ♦ సోమతల్లి
యొప్పుచంద్రిక నెలడాలు ♦ గుప్పళించి
జిలుగు బలుచనివాసోవి ♦ శేషములకు
జెన్నొసగు గాదె యోటువంటి ♦ కన్నెకలిమి — 190

తే. అలరు దేనియ నానిచి ♦ మొలకగట్టి
శర్కరాబీజములు సుధా ♦ శాధభూమి

భావజుఁడు విత్తు మొలచిన ♦ పైరు పేర
వెదవిలాసంబు పూఁబోఁడి ♦ పెదవిపదవి 191

తే. దాడిమీబీజరాజి కెం ♦ దళుకు మొల్ల
మొగ్గలపిసాళమును ముత్య ♦ ములసుపాణి
తమ్మిపువ్వింట గొలువున్న ♦ నెమ్మివడయు
దంతురాలక సుస్నిగ్ధ ♦ దంతపఙ్క్తి 112

తే. క్షీరకంఠంబులని బ్రహ్మ ♦ వారువముల
గెంటసం బాడు నడగల్గు ♦ కిసలయోష్ఠి
సుస్వరము లెక్కఁగనునోటు ♦ సూపి నిత్య
పల్లవగ్రాహిపాండిత్య ♦ పరభృతములు. 193

క. వదనారవిందదళమున
మృదుగతిజనుమందహాస ♦ మిష చంద్రికలు
మ్మదదంతావళగమనకు
నుదధిశయనదృక్చకోర ♦ యుగహర్షదముల్ 194

తే. యువమనోజాంగలక్ష్మశ్రీ ♦ ముత్తరించి
గరుసువడమున్న మదనలాం ♦ గలికుహలము
కామినీమణిము క్కుటు ♦ గాకయున్న
నాసికాభరణపుగట్టు ♦ నాటునోటు 195

క. బిసరుహరజమున బైకం
దుసిమిన దగదగ వెలుంగు ♦ నుడురాజుక్రియన్
బిసరుహపాణిముఖాంబుజ
మసమాయుధసాధకుంభ ♦ మైజృంభించున్ 196

క. ఆవృత్తోర్మిలులితరా
జీవములకు మరుపతాక ♦ జీవంబనకున్

జీవంజీవంబుల కా
జీవంబులు చెలువకన్ను ♦ సిరుల మెఱుంగుల్ 197

తే. వాసుదేవాదినవశక్తి ♦ వైభవంబు
రుక్మిణీసత్యభామల ♦ రూపరేఖ
యిదియె వహియించు నన నల్వ ♦ యిడినపదునొ
కొంటిలెక్కన గను బొమ్మ ♦ లువిదకమరు 198

చ. పడతిముఖాంశుసిమ్మములు ♦ భాసురవర్ణ లలాటపత్త్రికం
బిడి ఋణలీల నైకొనియె ♦ నిందుడు నద్దము సాక్షిగాగనెం
న్నడొ జలజాత మప్పజత ♦ నంబుగ దీర్పనిబల్మినొక్కపే
రడుసున నీట నెడ నిల ♦ నగినదూగినవోర్చుచుండుటల్ 199

తే. సితకరశ్రీ బయోముహ ♦ శ్రేణి జేయు
కాంతమొగ మని శృతిపుటీ ♦ కైతవమున
లలువవ్రాసినశ్రీకార ♦ ములయుగంబు
వర్ణనాతీతరుచిమించు ♦ కర్ణయుగళి 200

సీ. ముఖమంబురుహమని ♦ ముమ్మరంబుగనప్ప
ళించుచ్ఛేసియదిండి ♦ లెంకలనగ
నాననచంద్రుని ♦ యంకకర్దమ మొక
కడకోసరించిన ♦ పాడవనంగ
నధరసుధాపూరి ♦ తాస్యహేమకలశి
మూసినసీలంపు ♦ మూకుడనగ
వదనపద్మనిధిపై ♦ వ్రాలినయువమానొ
మోహాంధకారస ♦ మూహమనగ
ఆ. వె. గలుకుదనముజాల ♦ దలుచుదనంబును
నెరులసిరులు గలిగి ♦ విరులపేవి

కీర్తిబుగులుకొనఁగఁ ♦ గిసలయాధరగొప్ప
కొప్పుకప్పుమీరి ♦ యొప్పుఁగొప్పు. 201

క. వలరాజుకేలివాలుం
బలుకయుబలెనలరు వేణి ♦ పాణింధిమన్నై
నలితాంగివెన్నుపట్టియు
ధళధళమనుకుంకుసంపుఁ ♦ ధగడున్ బెగడున్. 202

శా. ఈధారన్ భువనైకమోహనకళా ♦ హేలావిలాసంబులన్
రాధాకన్యక ధన్యకాంతిఁ దనరా ♦ రన్ దద్విశాశారతిన్
గోదుగ్ధాలకదివ్యమూర్తియగు శ్రీ ♦ గోవిందుఁ డంభోజినీ
మాధుర్యంబునకగ్గలించు నళిన ♦ మాత్రాకృతిం గైకొనున్. 203

క. ఆరాధామాధవులకుఁ
గోరిక లన్యోన్యహృదయ ♦ కోటరములనం
కూరితములయ్యెదినముఖ
వారిజగర్భములనుబ్బు ♦ వాసనలక్రియన్. 204

శా. చాణక్యప్రథిత ప్రభావ! సుషమా ♦ సర్వస్వపుష్పాస్త్ర! శ్రీ
వాణీనిత్యనివాసనేత్రముఖ సే ♦ నానాపథానాఖిల
క్షోణీనాథ చమూపనందన భుజా ♦ కోదండలంకారి య
క్షీణోదర్క జితార్క సూనృతలతా ♦ శృంగార చైత్రాగమా.


క. సకలస్థానసరోవర
నికరమరాళాయమాన ♦ నిజకీర్తివిభా
ముకురప్రతిఫలితదయా
సుకృతవితరణ ప్రతాప ♦ శుభముఖ్యగుణా. 206


మా లి ని.

వితరణరణదక్షా! ♦ వేదవేద్యాసపక్షా!
చతురమతివిశేషా. ♦ సారసంగీతపోషా!
క్షితిభుగధిపభోగా! ♦ కావ్యదత్తానురాగా!
క్షితిభయభుజగర్వా! ♦ భక్తికాభ్యాసశర్వా. 207

గ ద్య.

ఇది శ్రీ పరమ పదనాథ నిరవధికకృపాపరిపాక పరిచిత
సరసకవితాసనాథ రామకృష్ణ కవినాథ ప్రణీ
తంబైన పాండురంగమాహాత్మ్యంబను
పరమభాగవతచరిత్రంబునందుఁ
దృతీయాశ్వాసము.





శ్రీరస్తు.

శుభమస్తు.

పాండురంగమహాత్మ్యము

చతుర్థాశ్వాసము.

క. శ్రీద్యుతిసువర్ణరేఖా
విద్యోతితసదననికష ♦ విద్వదనీక
ప్రద్యోతన నుతగుణాంచిత
వేద్యారామానుజేంద్ర ♦ వేదాద్రీశా! 1

వ. ఆకర్ణింపు మానిలింపనదీకిరీటుండు హాటకగర్భసంభవునితో నిట్లని
యె అట్లు దినదినప్రవర్ధమానంబగు ననురాగంబు చిగురుగొమ్మ
నుం జేగమై కొనసాగుచునికిం దనికి రాధ మాధవునిం దనకు నధి
నాథుగాఁ గోరి గోవర్ధనాచల సమీపవర్తియగు ఋణవిమోచన
తీర్థంబునం దపంబు సేయం గడంగి. 2

సీ. సకలక్రొందొడిమ యొ ♦ త్తిన గంటగిలుమస్త
కం బెట్టు లోర్చెనో ♦ కటికుజడలు
కస్తూరితిలకంబు ♦ గాలివాటున నేర్చు
నొసలెట్లు సహిచెనో ♦ భసితమునకు
వజ్రాలనూలు నో ♦ ర్వని కటీతటి యెట్లు
తాళెనో పటుదర్భ ♦ దామకాంచి
జిలుగుమవ్వలు వింత ♦ బెళకిన గరుదాల్చు
తనువెట్టు లోర్చెనో ♦ ధాతువస్త్ర

గీ. భోరణమున కంచుజనముల గ్ర్చొ కనుపుగొంద
గొమ్మగావించె దప మట్టి కుంరనిష్ఠ
గడలి కంపించుకిరియ జగం బడలివణగ
దత్నమయజాతహేమంత తరుణా త్య. 3

శా. తత్తాదృఙ్మదజృంభమాణతరుణీ తారుణ్యసంపద్దశా
పోత్తుంగ స్తనసిస్తులోష్ణకవచంబుల్ పూనగానోచుటం
జిత్తానందము గల్గు భోగునకు నిస్త్రీరాశోగసంపాతమై
యుత్తాలంబగు సీతుకందవ కరం బుద్వేగ మొందింపగన్ 4

తే. చంద్రబింబాస్య కుచశైల జన్మభూమి
గన రారూపుబోలె న క్కడిదిచలికి
నించుకంతయు గంపింప దినముకొనుచు
ముజ్జగంబులు పచరింప మూటిలెక్క- 5

తే. పారదంబునం బోంచిన పసిండితీగ
పగిది రాజిల్లె రాధ చం పకసువర్ణ
వర్ణమగుమేను కుముదధ వళితుపాం
పటలకంచుకవేల్లన ? ఘటనకలిమి 6

తే. సన్యకాలాగరూద్వర్త నముల సతుల
చన్నుగొండల నుష్ణాగ్ని సంభవించె
మతిసమగుల్రలు ధూమాను మానకలస
నగ్నిసాధింతు రచలంబు లందు నెపుడు 78

తే. సురలు కళలెల్లగోరిలిన సోముతనువు
కప్పురముగుమ్మరించిన గనకకోవి
పువ్వుదేనియచనినయం భోరుహాంబో
యునగ మం చింకి బ్రహ్మాండ మగలె జలిని

క. అగులుం గుంకుమపువ్వును
దొగరుం జేలలును సీతుఁ ♦ దోఁపం గలవే
పొగ లేనిముర్మురంబులు
మగువలపాలిండ్లు బోఁగ ♦ మహనీయంబుల్. 9

క. పైనిగుడుమంచుతువ్వర
వానలచేఁ దడిసి కమల ♦ వనలక్ష్మి హరి
ధ్యాననిమీలితలోచన
యూనలరాధావధూటి ♦ కనుగలమయ్యెన్. 10

తే. కాలుఁ గాలును గేలును ♦ గేలుమోవి
మోవియును దార్చి పోఁగిస ♦ మూహ మమర
నూహ సేయంగ వోఁగి స ♦ మూహమునకుఁ
బొసఁగ మనసొంపుఁ జెలఁగుచు ♦ దెసగసఁగాదె. 11

క. శ్యామలకాంత గురుసన
ఘామ మెడకు సుఖమొసఁగుఁ ♦ దోరపుఁగన్నుల్
వే మొగుచుకగణి సౌధ
స్తోమ మమరెఁ గప్పఁబడిన ♦ సోరణగండ్లన్. 12

క. అంతవసంతము జితహే
మంతము దీపించి మత్త ♦ మధుకరకలభా
క్రాంత మురుపుష్పగసవే
శంతము సకలద్రుమములంబి ♦ సాళము చెలఁగెన్. 13

ఉ. కెంజిగురాకుజాలు వల ♦ కించిన ధాతుపటంబుచాయఁ జే
యం జను కెమ్ముపుష్పవుల ♦ నంటిన తేఁటులు భూతిభృజ్జటా
పుంజముఁబోలఁగా విపిన ♦ భూములలో మధులక్ష్మిపొల్చె నీ
లాంజనవర్ణుఁ గోరి తప ♦ మాచరించు మృగాక్షికై వడిన్. 14

క. ఆవిర్భవించె నీల
గ్రీవాలికకేలికేలి ♦ కేవలసఖమై
పూవులకారుడివోవం
గా వేసవి హాసవిపుల ♦ ఖరకరమగుచున్. 15

వ. అప్పు డప్పటుగభస్తి హస్తియుం బోలెఁ బద్మినీప్రమోదావహాకర
ప్రచారుండై, దవదహనంబు కురుమహీ విభుండునుం బోలె స్వ
గోత్రనిర్భేదనిపుణంబై, మల్లియలపెల్లు కన్నడ కవితావితానం
బునుం బోలె షట్పదవృత్తవిలాసభాసురంబై, సరసులు సరసు
లుం బోలె వనితావిహారమహనీయంబులై రహింపహించె. అంచ
లంచలం జంచలాచపలంబులును విపులంబులగు పడమటి పవ
నంబులు పొరుగులయుపవనంబులం బెరుగు కరువలివారువంబు
లకు గమనాధ్యయన గురువులుంబోలె వడిమెఱసిసుడిసెయసిత
యగు వసుధఁ గాఁడి నెఱియలు నాటిసం దదుడగవిస్ఫురితాంత్ర
లతామతల్లికలపెల్లునం బాతాళవ్యాళంబులు గానవచ్చె. పెచ్చు
పెరుగు ఖరకరకరనిపాతంబుల నాతప్తంబులగు నెలప్రులం దొరఁ
గి పరగువెలదివెన్నెల నీర్వట్టువెన్నెలపిట్టలు పొట్టలు నిండ నా
స్వాదించె. రక్కసజవ్వనులు మవ్వంపుమచ్చికలనిచ్చలు గ్రీడిం
ప నాప్రీడావతుల యతులనాభీ వివరంబుల నింకినవియుంబోలె
నదులయుదకంబులింకె. విచికిలమాలికాలంకృతమౌళిభాగులును
నారంజితధాతుపటల పదభాగులు నగుభోగులబాగున గుద్దు
మోచు నెఱచీమలచాలు చెమ్మయిమ్ములం గుమ్మరం దొడం
గె. వ్యావహారికసత్యత్వంబు ప్రకటించు ప్రపంచంబుచేత వం
చితులగు నెఱుకలేనికరటులకరణి హరిణంబులు మరీచికావీచి
కాపానవివశంబులై దిశలఁ బరిభ్రమించె, ముంచుకొనుసంపెఁ
గల సౌరభంబునకుం దాళని రోలంబంబులలీల విమోగిలోకం

బులుపిమ యవిముఖంబులయ్యె ఇసుక మెదుపు నెలవులంబన్నిన పసుపుటాకుంజప్పరంబుల లోనం గుప్పళించిన కప్పురంబుతోడి కురువేరుపరిమళంబులును జాజివిరులవలపును పట్టివేళ్ళవాసనలు గల ప్రపాపాలికాపఘన వర్జితంబులగుకలశోదకంబులు గ్రోలి సేదదేఱి తెరువరులు తాలవృంతానిలంబుల బలుపుకొలిపి మున్ను పరిక్షీణంబులగు ప్రాణపవనంబులం బోసరింపం జేసిరి. తత్కాలంబున. 16

క. ఆపద్మిని దినకరకర
తాపమునకు నోర్వ ఘోర ♦ తపమొనరించెన్
శ్రీపతియడుగుల గొడుగుల
ప్రా పొదవిన వారి దాఁకు ♦ భరమేలంబుకన్ 17

తే. ఇట్టులత్యుగ్రమగుగ్రీష్మ ♦ మేసరేగి
కాలవశమున దనుదాన ♦ దీలుపడియె
"బెచ్చునెరుగెట్టిదియు హెచ్చు ♦ పేర్చుటెల్ల
స్రగ్గుటకె" యని లోకోక్తి ♦ చాటుగాఁగాదె 18

క. దీపమణఁగ జీఁకటియును
గోపముడుగ శాంతిగుణము ♦ గోల్కొనుక్రియ నా
టోపోద్భటమగు వేసవి
కైపుసడిల దోఁచె గారు ♦ కాలము దళమై 19

క. ఆకాశతత్వతను డగు
కాకోలగ్రీవుకంఠ ♦ కాళిమయనగా
కోకిలనీలము జలధర
పాకము పర్యాయవృద్ధి ♦ బ్రబలదొడంగెన్ 80

సీ. ధళుధళుక్కున నింగి ♦ దాటించె బరుమారు
సీరాళ్ళ గొందిగ ♦ న్నియ [illegible]

పౌలస్త్యపవనసం ౯ పాతజాతప్రీతి
నివిరినమాత్రికుల ౯ కెలమివచ్చె
బ్రిధమోదబిందుసం ౯ భారంబు మందునూ
నియ యమ్మై బగిలిన ♦ నేలమేని
కుట్టుము మంతురసాని ౯ యనుబోలె గనిపించె
దోరంపుమణుల వి ౯ దూరభూమి

గీ. గెరలి సకిలించె షణ్ముఖు ౯ మయూరమావు
పరిమళము చూచె గరి శుల్క ౯ పల్వలంబు
గడిమి చిగిరించె గాజివం ♦ గడము ననిచె
నఖిలహితమైనమేఘోద ౯ యంబునందు 21

తే. కారుచిచ్చను భృగురాము ౯ కారణమున
బెటిలి నిర్వంశమైనభూ ౯ భృత్కులంబు
క్షేత్రముల వంశవృద్ధి రా ౯ జిల్లమఱియు
జలధగోదయవిప్రప్ర ౯ సాదలబ్ధి 22

తే. ప్రిబలువడగండ్లు నిండ్రిగో ౯ పములు జంబు
ఫలములును బోల్చె బచ్చిక ౯ పట్టులందు
వనధినీరాన దెరలు న ♦ మ్మణులనెల్ల
నంబుదంబులు వెలిగ్రాసె ౯ నలుగకనగ 23

తే. మోవిచెలువంబు గేదంగి ౯ పూవుతేకు
సోయగముసూపుకన్నుల ౯ సొబగు జికుర
బర్హి బర్హి ప్రభయు జూపి ౯ ప్రతిఘటించె
నంబుధరకాలసౌభాగ్య ♦ మంబుజాక్షి

క. సలిలంపువృద్ధజలధర
ములుఘనినయూతకోల ♦ మొత్తములకిర్యర

దొలువానశాఖ లెసగెన్
గలహంసకులంబులెల్ల • గలగంబడగన్ 25

శా. అద్రిగ్రామము లుర్వరాల బలఘో ♦ షాడంబరంబుల్ విమో
గిద్రోహం బావరింప వారినిధికెం ♦ గేలంటగా వాహినుల్
భద్రేభప్రతిమానమూర్తియగుచుః ♦ పాథోధరశ్రేణి కుం
భద్రోణంబులు గుమ్మరించె విమలాం • భఃపూరధారావళిన్ 26

క. పాపట తెఱ్ఱువు నడిగి నా
సాపుటముక్తాఫలప్రి • చారంబై రా
ధాపృథువక్షోరుహముల
పైపై బ్రిథమోదబిందు • పటలము నిగిడెన్ 27

సీ. పెరిగి సూచీముఖా • భేద్యంబులగు నంథ
కారధారాచ్ఛటల్ • గాలుకొనిన
గర్జజ్వరాపాద ♦ కంబులై దంభోళి
గంభీరరవములు • గడలుకొనిన
ముజ్జగంబుల మూచ్ఛ • ముడిగింపగా జాలు
సీదగాడుపులు బి • ట్టెగురుకొనిన
దుర్గమకర్దమ • స్తోమసంఛన్న భూ
ముల సోనవానలు • ముంచుకొనిన

గీ. జెదరకలిశాల గన్నవ • చ్చినవిధాన
నాకసంకేతముల కేగు • నడికిరేలు
కాయసంభవభాధాస • హాయమగుచు
స్వైరిణీకోటి నిర్భయ • స్వైరధాటి 27

క. త్రిదశగురుప్రతిపూనులు
నిది పగ లిది రాత్రి యనుచు ‡ నేఱుపఱుపలే

రు దళితహరినీలమణి
చ్ఛదనీలము మొగులు సూర్య । చంద్రుల మిగ్రింగన్
క. తరణిలయానంతరమున
గరమమరు దిగంతములను ‡ క్షీదోత్యతంబుల్
మరలగ ద్వైజసస్పృష్టికి
బరమాణుచయంబు గూడ ♦ బడుచందమునన్. 30
సీ. ఇంద్రచాపంబుగా ♪ దిది మౌళితలమున
సవరించుబర్హిపిం ♪ ఛంబుగాని
భిదురఘోషంబుగా ♪ దిది పాంచజన్యసం
జాతగంభీరఘో ♪ షంబుగాని
యాశ్రయించినబలా ♪ కావళిగా దిది
హారిముక్తాహార ♪ యష్టిగాని
యిదికోలమెఱుగుగా ♪ దుదిరి బంగారంపు
బసిమిగ్రమ్మెడుపచ్చ । పట్టుగాని
గీ. వృష్టిగా దిది కరుణాంబు ‡ వృష్టిగాని
నీలమేఘంబుగా దిది ♪ నీలవర్ణు
డౌర నా మ్రోల బ్రత్యక్ష ♪ మయ్యెననుచు
హర్షపులకితతనువయ్యె ♪ నవ్యభూటి 31
వ ఇట్లున వరతధ్యానధారాప్రవాహమగ్నహృదయయగునా గగ
నావలగ్నకు నిఖిలజగద్వలయంబును విష్ణుమయంబై తోచె
నంతభక్తవత్సలుండగు శ్రీవత్సవక్షుండు 32
సీ. అరచంద్రులోనిది ♪ హ్నాంశంబునుంబోలె
నుదుట గస్తురిబొట్టు ♪ పదనుకొనగ
గగనంబునందలి ♪ ఖరమరీచియుబోలె
నురమున గౌస్తుభం ♪ బొటపుమీఱ

సురభూజశాఖలఁ ♦ జుట్టుతేటులుఁ బోలె
　　　　గేలఁబచ్చలకడి ♦ యాలు మెఱయఁ
గోదమసంపెఁగ మొగ్గ ♦ తుదఁ బొద్నవిలిబోలె
　　　　ముక్కున ముంగఱ ♦ ముత్యమమర

గీ. నీలగిరిఁగప్పు వెన్నెల ♦ నిగ్గుఁబోలె
నవకమగుమేన హరిచంద ♦ నంబువొదువ
వివిధమణిభూషణప్రభల్ ♦ వెలయఫలిత
కల్పతరులీల రాధాయ ♦ గ్రమున నిలిచి. 33

ఉ. శ్రీదనరన్ గృపారసము ♦ చిల్కఁదపోనలజాయమానహృ
త్ఖేదము మానిపించి తన ♦ కేలను గేల్దమలించి నిర్భరా
హ్లాద మెలర్ప నయ్యువతి ♦ సర్వశరీరము నట్లు ప్రోచెన
య్యాదవరాజవంశమణి ♦ యద్రిజ నేతినశూలిపోలికన్. 34

క. రాధాసంగమముదితుని
మాధవుఁగని యోటువడిన ♦ మాడ్కిఁ దొరలె శం
పాధరము తనదువర్ణము
బాధితమగునేని వెలుకఁ ♦ బాఱుఘనుండున్. 35

క. నీలాంజనవర్ణుడు రా
ధాలీలావతిని బెనగి ♦ తనరెడుకరణిన్
గాలము శరత్సమాగమ
హేలాసౌభాగ్యమహిమ ♦ నేపువహించెన్. 36

సీ. కలఁకనీరంతయు ♦ గతకల్మషముఁ జేసెఁ
　　　　గతకాఫలమురీతిఁ ♦ గలశసూతి
పాపటదీర్చె భూ ♦ భాగంబు నాస్యాన
　　　　శాదంబుశకబాఘు ♦ చక్రధార

శిఖి తాండవము కళా ♦ సికఁ జేసి నడలించెఁ
గలకుటీకలపేరి ♦ కాసెబిగువు
లుడిగినజడివాన ♦ లుదయించె వెండియుఁ
గరిఘటామదవృష్టి ♦ కైతవమున

గీ. ఉల్లు శోభిల్లె మంకెన ♦ లుల్లసిల్లెఁ
గాలకంధరవాహంబు ♦ గజ్జరేఁగె
ముదితశతగోపకన్యకా ♦ వదనతులిత
లలితరుచిఁ బొల్చె రాకాక ♦ళాధరుండు. 37

క. చనుమొలకలుగల కన్యా
జనముల బుజుడించె బద్మ ♦ సరసీరేఖల్
సనవిలుతుమిట్టకోలలు
వనరుహాముకుళములు గాన ♦ వచ్చుటకతనన్. 38

క, అల రాధికాపరాధర
దళముల మదుభర్త నిలుచు ♦ దంతక్షతరే
ఖలు వోలెఁ గౌర్త్రమంకెన
యలరులపైఁ దేఁటులమూ ♦ నాసమయమునన్. 39

తే. పాంచజన్యంబు రాధికా ♦ చంచలాక్షి
కంధరకు నోడి యొగిటనో ♦ కాగ్రిఁగిపోవఁ
దన్గతధ్వని తద్భర్త ♦ దాయయనియొ
చేరె వృషభంబుకంఠకు ♦ టీరవాటి. 40

తే. పుండరీకుని రక్షింప ♦ భూమిభార
మణఁప నవనీతలంబున ♦ ననతరిలిన
యల్లునిగుఱించి వచ్చు దు ♦ గ్ధాబ్ధి యనఁగఁ
జంద్రికాపాండుజలధర ♦ చ్ఛాయ వొదలె. 41

సీ. కలుగకుండిన నేమి ♦ కడిమిపువ్వులతావి
సవిచినమరువమొం ♦ తటికి నోప
దొదవకుండిన నేమి ♦ మదకేకినటనంబు
చాలదె యంచల? ♦ సంభ్రమంబు
మెఱుపకుండిన నేమి ♦ మెఱుఁగులపోలప మే
తన్మాత్రమూలె? శాలి ♦ ధనధనములు
సుడియకుండిన నేమి? ♦ సోనవానలవెల్లు
గజదానవృష్టికిఁ ♦ గడమ కలదె?

గీ. కారుకాలానఁ గలిగిన ♦ గౌరవంబు
చౌకమై తోఁచె శరదృతు ♦ సౌష్ఠవమున
నురలి గొల్లింటి యధికారి ♦ యొసరిలిన
వెనుకయధికారియవి కావె? ♦ శుభపకములు. 42

ఉ. పాడియుఁ బాటయుంగలిగి ♦ పంకవిహీన మనోహరాంబువుల్
వేఁడినవెల్లచోటఁ బ్రభ ♦ విపగఁ భానుడు శీతభానుడుర్
గాఁడినమేఘకాళిమవి ♦ కారవు దూరము శేయ నెంతయున్
నాఁ డెమచూపె శారదది ♦ నంబులు నిర్మలవాక్త్రికాకృతిన్.

సీ. రక్షగట్టిరి ♦ మహీ రమణు లశ్వములకు
భూరినీరాజన ♦ పూర్వకముగ
ఫలకగ్రహణముఁ జో ♦ పదములగరిమంబుఁ
బరఁగె బాలకులకు ♦ గురువులింక
దుమికి చిచ్చరతోర ♦ ణములు దూరినవారు
దూఱఁగ్గెరి కృతాంతు ♦ తోరణములు
భుజియించెఁ బ్రజభోజ్య ♦ భోజనంబులు సిగ
బంటుగాఁ దొలికొ్రత్త ♦ వంటకములు

గీ. సకలదిగ్జయకాంక్ష బు ♦ ష్పాయుధుండు
వెలిగుడారంబులో వచ్చి ♦ విడిది చేసె
మురళి మ్రోయించె త్రిభువన ♦ మోహనముగ
రాధకింపుగ నాగ్నా ♦ రాయణుండు 44

వ. ఇట్లు నిజజలనిమజ్జజ్జంతుజాలంబులకు ఋణత్రయవిమోచనహేతువగు నాఋణవిమోచన తీర్థనబునం దపంబుచేసి రాధకృతార్థయయ్యె నయ్యాదవకిశోరంబును గృశోదరీసహాయుండై మాయాశబలితుండగు జీవపురుషుని పరసునవివిధభోగపరాయణుండై పరగుచుండెనయ్యెడబుండరీకుని ప్రకారం బాకర్ణింపుము

క. ఉపమింపగారానితప
స్తపమున గడువాడి మీరు ♦ ధర్మ్యసమున
స్తపనుడు కమలవికాస
బెప్పుడును నుడివోనితావి ♦ నింపువహింపన్ 46

క. ఆద్యశివాధిష్ఠితమై
యుద్యజ్జ్యోతిర్విలాస ♦ యుతమై స్వశిరః
పద్మోద్భవమై కడునన
వద్యము సారశశతార ♦ వనజనముదుగా 47

చ. జొటజొట ధారగావడియ ♦ చుం గడలెత్తసుధారసంబు గ్రుం
గుటగుట నప్పుడప్పటికిఁ ♦ గ్రోలుచు నాలుగు రెండుమూలలఁ
గుటిలతదాల్చుభోగినిగ ♦ గుర్వాడ మించుచు దక్షిణశ్రవ
స్తటవిసరత్ప్రమోదనిన ♦ దంబునఁ జొక్కుచుమబ్బుగ్రుక్కుచున్

ఉ. విచ్చినకమ్మదమ్ములకు ♦ విందులుపెట్టు వెడందకన్నులున్
బచ్చనిపట్టుఁ బేరురముఁ ♦ బ్రాకినమచ్చయుఁ బీలిసెట్టమున్
బచ్చికచాయయుం జిరుత ♦ పాయము గల్గువెలుంగు నిచ్చలో
రచ్చయొనర్పనాదలిప ♦ రాసునఁ దేలుచు వేశ్యనేలుచున్ 46

చ. గురుజనభక్తియుం గపట ♦ గోపకుమారపదాబ్జశక్తియున్
దరలగ బాపభూలుహాని ♦ తానము లీనముగా జెలంగుభా
స్వరతరయోగసీధువున ♦ సౌఖ్యమునొందుచు జిద్బిసాంకురా
హారణమొనర్చి భూమిసుర ♦ హంసముచాలబ్రశంసనొందగన్

సీ. తనమొగంబులు ప్రీత ♦ మినుకుమానికముల
గము లుద్భవిల్లెడు ♦ గనులు గాగ
దనకమండలువారి ♦ దనుజారిపాదార్ఘ్య
మలవరించుట కూట ♦ చెలమగాగ
దనమది నెద్దిదో ♦ చిన నదియొక్కొక్క
రూపాంతరంబున ♦ బ్రోదివడయ
దనకట్టునజినర ♦ త్నము సృష్టిదీక్షకై
కప్పినయదివోలె ♦ గప్పుదేర

గీ. వీచువీవన చేబూని ♦ వెనుక దనకు
జిలుతచనుదోయి యొరగుగా ♦ జేసిపలుకు
జెలువ గొలువంగ దోలుకారు ♦ కలకపులుగు
మాపురాహుత్తు నిలిచె బ్రా ♦ హ్మణునిమ్రోల 41

చ. నిలిచి నిలింపలోకతటి ♦ నీతటినీరజహేమనీరజో
జ్జ్వలబిసనాళఖాదనము ♦ వంకన పొంకముమీఱుక్రొవ్వునఁ
గళముగదల్పలేని తుర ♦ గంబు దటాలున డిగ్గి నమ్రతా
కలితశరీరునిం దిగిచి ♦ కౌగిటజేరిచె బుండరీకునిన్ 5

ఉ. చేరిచి సేమమే సితకు ♦ శేశయలోచనగోచరాత్మ నీ
వారికి నీకు నన్నవిని ♦ వారిరుహాసను బల్కు సమ్మహో
దారు డమేయభద్రసము ♦ దాయ నిదానము నీవువచ్చుటన్
పారసగర్భ యింకగొవ ♦ సాగుజమీ కుశలంబు మాదెసన్

క. అని పరమానసమిడిత
స్వనిమిషులర్చించునట్లు ♦ లర్చించె జగ
జ్జననస్థితిలయకారణ
జననజనీ సుజనమతి ర ♦ జనిరజనీశున్ 54

క. అర్చించి పిలిచి చేతులు
గూర్చి పురస్థలికి జూచి ♦ గోవిందాపదా
బ్జార్చారసపానవిధుం
డర్చితతదితరుడు క్షితిసు ♦ రాగ్రణి పల్కెన్ 55

సీ. విజ్ఞానవంద్యుఁడీ ♦ విశ్వవిఖ్యాత యా
త్మారాము సత్త్రిలో ♦ కాధికారి
స్వార్థసాధ్యజనితను ♦ దుర్నిరూఢమహామతి
యజ్ఞాదికర్మ్యుఁడీ ♦ ప్రాజ్ఞతముఁడు
సర్వావయవజనప్ర ♦ జాపతిజుఁడీ వేల్పు
ముఖ్యాత్ముఁడితఁడియీ ♦ మూలభూతి
దక్షాదికప్రజో ♦ ద్భవహేతు వీయయ్య
కర్మైకసాక్షి యీ ♦ నిర్మలుండు
గీ. శాంతుటీతండు వాఙ్మనః ♦ కాంతుఁడితఁడు
వంద్యుఁడీతండు సజ్జనా ♦ వళుల కెపుడు
ననగ వెలుగొందునీవు నా ♦ కతిథివైతి
వేను తొలుమేన జేసిన ♦ దెట్టినోము 56

మ. అరుణావిష్కృతిభాస్కరోదయము బ ♦ ద్ధామోదమంభోరుహా
కరముల్ వేలుపువిల్ ప్రవర్షణమునోం ♦ కారంబు మంత్రాక్షర
స్ఫురణంబున్ బ్రకటింపగా మొదల ను ♦ ద్భూతంబులైనట్టులీ
శ్వరుడే తెంచుటకున్ ద్వదాగమముహా ♦ సంసూచకంబయ్యెడిన్

ఉ. త్వాదృశులందు నందకము ♦ దాలుచు వేల్పు వసించునట్టుల
ర్చాదుల నూది యుండ దని ♦ యాడుదు రట్లగుటన్ సమస్తవ
స్త్వాదయ హేతుభూతి వెలు ♦ గొందెడు మీరు నిట కిట్టువచ్చుటల్
శ్రీదయితాగమంబు కడు ♦ జేరువయౌ ననినిశ్చయించితిన్. 58

క. నావిని నగుమొగమున న
ద్దేవజ్యేష్ఠుండు వాసు ♦ దేవప్రియుసం
భావించి సజలజలధర
రావ నిభ గభీరకంఠ ♦ రధ్వని బలుకున్ 59

చ. ఒసగెద నీకు వేడునర ♦ మో పరమవ్రత యెద్ది యేనియున్
మసలక యన్న నన్నయన ♦ మన్నిౘు డిట్లను నట్టిదేనియున్
బిసరుహగర్భ గర్భవవి ♦ భేదనుపై దలపుం దదీయసం
గసుఖ మఖండధర్మపరి ♦ కర్మము గూర్చి నొసంగు నాకొగిన్ 60

చ. అనవుడు నట్లయిచ్చి కమ ♦ లాసను డిశమశాలి బల్కునో
మునివర నీవు సేయుతప ♦ మున్ జపమున్ బెరరేప నెల్లినే
టనభవదగ్రవీధికి గ ♦ డారపటుం డిటవచ్చుచున్నె యా
యన నినునేలినాడు పరి ♦ తార్థుడనీవు చతుర్థసంపదన్ 61

క. నీయీక్షేత్రము నో ముని
నాయక దేవర్షి నరగ ♦ ణ హార్దితప
శ్శ్రేయసవదాన్య మగునని
పోయె బయోజాతసూతి ♦ పోయిన నతడున్ 62

ఉ. ధాతదలంచి మొ్రక్కియున ♦ దాతసరోజదళాక్షు గాంచిలో
బ్రీతిపెనంచి యన్నలువ ♦ పల్కులు సత్యములౌ కొకవాక్కథా
ప్రోతమకుందు డెందు నను ♦ బోటికి దక్కునె దక్కకేమి భ
క్తాతుర తాపహారి దనుజారియు ♦ నావినమే బుధోత్తముల్

సీ. అవచూడబ్రాహ్మబ ♦ ర్వ్యమున నొండొంటి సి
క్కమలంటి చల్దిచి ♦ క్కమాదలిర్ప
బంటకార్వ్యాలిదమ్మి ♦ దంట కొంటసమాడు
వెడదకన్నులకాంతి ♦ వెల్లివొడువ
మెఱుగుబెక్కులమీఁద ♦ మిట్టించి మొసలివా
గడమద్దికాయల ♦ తళుకు లమర
వక్షస్థలమున శ్రీ ♦ వత్సకౌస్తుభమ్మై జ
యంతు లిందిరతోడి ♦ వంతువడయ

గీ. నిమ్ననాభియు త్రివళివ ♦ ర్ణితజఠరము
కరకలితచిత్రభస్త్రశం ♦ ఖములు నమర
మన్ననంబున నేప్రొద్దు ♦ మలయుచున్న
ధూర్తబాలుడు నామ్రోల ♦ దోఁచునొక్క 64

క. అనియోగతి మీమాంసా
వసిమానసమృగము ద్రిప్ప ♦ వైష్ణవరత్నం
బునకు నిజదక్షిణేక్షణ
వనజచ్ఛద మదరె శుభని ♦ వహాపిశునంబై 65

తే. నాఁడు మఱునాఁడు నశ్వప్రి ♦ నందనుండు
ధాతమాటల చందంబు ♦ దానవారి
తనకడకు వచ్చురాములు ♦ తలచితలచి
ముచ్చటలయేటితరగల ♦ మునిగిమునిగి

వ. మూఁడవనాఁడు యథాకాలప్రబుద్ధుండై పూర్వాశ్రిత సిద్ధా
శ్రమంబున బద్ధపద్మాసనాసీనుండై 67

క. కరివదనదేవతామిళ
దరుణాభచతుర్దళాఢ్య ? వాదిమసాంతా

షడ్గుణయుతమగు నాధారాం
బుజమునం గలుగువలపు ♦ బుగులుకొనంగన్. ౬౮

క. పూనం దటిత్ప్రభ షడ్దళ
మై నలువ వసింపం బాది ♦ లాంతక్షరసం
ధానస్ఫుటమగుస్వాధి
ష్ఠానాబ్జమువంక వెడల ♦ సత్సౌరభముల్. 69

క. డాద్యము ఫాంతము మునునీ
లద్యుతియుం బురాణపురుష ♦ లాలితము సుధీ
వేద్యము నగు దశపత్రస
ముద్యన్మణిపూరకమున ♦ ములవడఁ దావుల్. 70

క. శైవము ద్వాదశదళ
భావళితకంఠంబు కమ్ర ♦ కనకచ్ఛాయా
శ్రీవహము నౌ ననాహత
మే వేళం బెడనిగంధ ♦ మిగురొత్తింపన్. 71

క. పదియాఱురేకులం గాను
బడి స్వరములు పొందంబులుగాఁ ♦ బగను క్రాంతి
ప్రదమై సురమునినుతమై
పొదలువిశుద్ధముగం బొంక ♦ ముగఁ బరిమళముల్, 72

క. దళయుగమున హంసంబులు
పొలుపొందం జిదంశమగుచు ♦ భూరిమణిప్రభా
వళిం దగునాజ్ఞాపురమునం
గలవాసన లేసరేంగి ♦ కడలుకొనంగన్. 73

ఉ. ఇంతకు నూర్ధ్వమై పరసు♦నిక్క నభోముఖమూర్తిం బోల్చి య
త్యంతవికాసశాలియయి ♦ యాద్యశివాశ్రియమై సహస్రప

తాఁ గింశరచిత్సుధారసమ ♦ హారురభక్తి నమాచరించు న
ద్దాంతరపుష్పవనం గలుగు ♦ తోరపుగంపులు పెంపుమీరఁగన్.

చ. కనదరుణప్రభావిభవ ♦ గర్వ మఖర్వముగా నొనర్చుచుం
దనువు తళుక్కునన్ మెఱయ ♦ దత్సరసీరుహహస్తికేరిణి
చ్చ్చిన వశి నెక్కి నిక్కి నిజ ♦ జిహ్వికఁ జాబిలలోనమధ్యసం
జనితసుధామయూఖసుధ ♦ సప్పుకరాధిక కోంగలి సోలగన్.

క. హృన్మణిసూత్రాకృతియగు
చిన్మూర్తిఁ బురాణపురుషు ♦ శేషాహాసుం
గన్మొగిచి లోనిచూపున
సన్మాన్యుచిత్తుఁ డమాదు ♦ సముచితమున గసన్. 76

దండకము.

కడిదియసురు ధేనుకున్ దేరుకుత్తుకలగ గ్రోలి సంస్తంభితోస్తంభసం భూతశౌర్యాగ్నిచేఁ గాంచి గోలోకముం గాచి గోవర్ధనక్షోణిభృత్కందరక్షోణిఁ గ్రీడించు పిన్నాటిపెన్నాటకంబైన కాంగ్రిన్నులన్ గల్గు పెందమ్ములన్ సల్లతన్ జల్కునెమ్మోముల జాబిల్లి శోభిల్ల నుత్ఫుల్ల గల్లద్వయిన్ హాస్త్రి ముక్తిస్త్రి నర్తించుచున్ మూకరాకార రేఖాభిరామంబు నౌ కుండలంబుల్ సముగ్రప్రభా మండలంబుల్ చలింపన్ నిలింపాళిగా నాకృతిన్ మానసంబైన మాంసహారపింఛంబుతో నైక్యముంబొందుచునిక్కంబు చే నవ్వయై కొప్పుగప్పట్టఁ గప్పట్టగా గోరి మెంటన్ మహాఫాల పట్టంబుపై నెట్టుకో, నిగమకమల గంధము ల్సంధిలం జేయునానాపుటన్ బ్రస్ఫుటస్ఫూర్తి నర్తింప దృప్యద్ధనుస్సంపదల్ పెంపుమీరంగ రంకమ్రుచిన్ శాక్వరస్కంధబంధుత్వ గంధంబు రూపించుమూపుల్ పుణ్యయింప నింపారు రేఖాత్రియీ మైత్రి నేత్రప్రియంబిచ్చుచున్ గంబుపాకంబుపం బంధురంబై వల త్కంధరంబొప్పఁ గప్పెక్కునీలంపుగంబంబులంబోలు బల్గేలు లీలా

రి భూషావళిం జాలభాసిల్ల నుల్లోకసౌందర్యధుర్యస్థితిన్ విస్తృతం
బౌనరస్నీమజీమూతమై హారవల్లో పలశ్రేణి రాణించు మించుంబు
రాణింపగా జేయు నచ్ఛోన యుచ్ఛానజానుచ్ఛవిన్ దుచ్ఛముం
జేసి కంజాతవాసాంఘ్రికంజాతలాక్షాంకశంకావహంబైన పంకేజ
రాగం బిగుర్పంగ శ్రీచరణయుగళహాటకంబైకసద్ధాటికోద్యత్తు
లాకోటిబాలార్కటాడుచున్ జాటు నాచాటతంజాటిముప్పేటగా జుట్టి
నన్ దీగచుట్టుల్ గటిన్ సంఘటిల్లన్ దటిల్లేఖ లేఖర్షభుం జేరి
రంజిల్లునా నుల్లలత్కాంచిగోయుక్తి యుత్కృష్టమై హెచ్చుగాని
చ్చకున్ వచ్చుచున్ గచ్చకాంతుల్ కరాగ్రస్థితాజాండషండంబు
లోనా గడన్ జిత్రిభద్రుంబునన్ నిల్చి [illegible]ల్పుగా గల్పకస్వ
చ్ఛగుచ్ఛంబుసత్తాత్రికమైనిత్యముం [illegible] త్తిగా [illegible]నియున్నాడనన్
భవ్య [illegible] బు సవ్యేతర హస్తంబునం [illegible] మ్మగా దివ్యభూషావిశే
షార్భ[illegible]ల్ గమ్మ [illegible]దెన్నాల్ గమ్మగా [illegible]ద్రిదిక్పాలకస్తోమ
స్తుతుల్ స్వస్తిలంబు [illegible] రాకి [illegible] కాసుధాభానుభానూ
జ్జ్వలజ్జ్వాల [illegible] కృదా [illegible] ఘుంబుమో
ఘుంబుగా మేఘునీ[illegible]రన్ దోరణుల్ గట్ట, యాదవరమ
[illegible]నాథసంజాతకంజాతజాతుం [illegible] డాంఘ్రి [illegible] భవద్విశ్వవిశ్వం
భరా భాగుండా [illegible] గ [illegible] నుంబాసవామోదమాధుర్యధు
ర్యసురస్త్రీ [illegible] లద్వయీ [illegible] యాకూరచక్రాం
కుశ [illegible] కారసర్వస్వనిర్వాహకుం [illegible] చేన ర్వహాంగ ప్రభాగుర్వచే
నోషధుల్ గన్న [illegible] ఖ్యుండుపుండే [illegible] కోదండ
లక్ష్యాభుండించద్దరస్మేరసారుండుదారుండువానోత్తమన్ నీలయన్
బాలయున్ లక్ష్మియున్ పక్ష్మలాక్షీశిరోరత్నమున్ భూమియన్ భా
మయున్ బ్రేమం గ మించి వెన్నాడంగా మించి పంచాబ్జుండయ్యున్
గడున్ బ్రోడ బోడలుం జూడగా లేని సెన్నిక్క నిక్కంబ యా
విష్కరింబూపి దీపించియుండన్. 77

క. కనుదెఱచి తనదులోనం
గనఁ దేజము మ్రోలఁ గాంచి కమలాసనుఁ డా
డినయట్ల నిక్కమయ్యెనె
విన గననిది క్రొత్త యనుచు వెసనుత్థితుఁడై 78

సీ. చామర ధ్వజ శంఖ చాప ప్రముఖచిహ్న
లలితపదార్పణాలంకృతమహీ
దళితోపరిత్వగు జ్జ్వలదంశుమత్ఫలా
స్తంభాభిరామోరు దండయుగళు
వరదానముద్రాబ్జ ధరణభూషితకటి
న్యస్తకుంచితసము న్నతభుజాఢ్యు
సింహావలగ్నుల క్ష్మీపరిహాసి తో
యజగర్భగర్భవృ త్తానలగ్ను

గీ. జలదసంకాశు నిర్వ్రీడ జఘనదేశుఁ
గోటికందర్పలావణ్యు గుణశరణ్యు
విష్ణు నిజభక్తవర్ధిష్ణుఁ గృష్ణుఁ గాంచి
పలికె సాక్రోశుఁడగుచు నా బ్రాహ్మణుండు. 79

చ. పఱచిన దేవకీసుతుఁడు పక్కనసవ్వనఁ గ్రమ్మఱిల్లిమైఁ
దఱచుగ రోమహర్షణము దంచితభక్తిభరాకులత్వ మే
ర్పఱచుచుఁ గేల్మొగిడ్చి పలు పల్కులతళ్కులసన్న వెన్నెలన్
బఱపుచుఁ బ్రస్తుతించె ముని బాధవిభంజను భక్తరంజనున్ 80

మాలిని. విధి శివసనకాదుల్ వేదముల్ గూడి నిన్నో
మధుమథన! యితం డీ మ్మాడ్కి వాడంచు నెన్నన్
విధురులయినచోటన్ నేర్చునే? గాఢమోహాం
బుధి వడిఁ బడుచున్నా బోఁటి నీ పాట మెన్నన్ 81

తరల. హరిహయోపలభూధరాకృతి § నంద మొందినయట్టిసీ
యురుభృగుస్తుతిపాత్రమున్ గట ♦ కోజ్జ్వలంబు నఖాంకుర
త్వరుచిమిత్రమునైనపాదము ♦ నందునించె నంగని
త్యరతిబూని తలంతు దాపని § దాఘువృత్తినివృత్తికిన్ 82

భుజంగప్రయాతము

స్ఫురన్నాభిగర్తప్ర ♦ భూతాంబుజాతో
దరక్షోణిలో వేల్పు ♦ తాతన్ విధాతన్
నిరాతంకసర్గైక ♦ నిర్ణేత గంటే
హరీ తాతకుం దాత ♦ వై యుంట యొప్పున్ 83

స్రగ్విణి. నీతిమై వెన్నయా ♦ నేతవై రత్నసం
ఘాతదివ్యౌషధీ § గ్రామముల్ భూతహృ
త్ప్రీతిగన్పట్టవే § స్ఫీతహర్షోత్కటన్
భూతధాత్రీగవిన్ ‡ బూతన ఘాతనా 84

లయగ్రాహి

ఆగమసముద్ధరణ ‡ రాగరసలంపట సు § భాగమనియామక ♦ సాగరి
మకారీ
భోగపదపీనిహిత ♦ భాగవత భూగగన ♦ భాగపరిపూర్ణపర § భాగవరపు
రగ్రా
త్యాగగుణధుర్య ముని ♦ యాగపరిరక్షక హలాగతసమిద్విజయ ♦ సా
గతమతాగ్రా
ద్యోగకలితాలకలు § పాగకులిశాంక కొన § సాగినకృపామనుపు § యో
గిహిత మమ్మున్

మ. రవిధామంబులు సిద్ధమంత్రములు చంద్రజ్యోత్స్నికల్ సన్మణి
ప్రవరశ్రేణులు భవ్యభేషజతతుల్ § పాథోధరంబుల్ సుధీ
భవనిస్తారక సేమమిచ్చి జగముం ♦ బాలించుమర్యాదనీ
యవతారంబు లశేషలోకహితచర్యాధుర్యసంచారముల్ 86

ఉ. అంజనపుంజనవ్యతర ♦ మైతగునీతిరుమేనికప్పుక
ల్మింజులుకంగ జేకుఱుజు ♦ మీ కమలేక్షణ సూక్ష్మదృక్కులా
గంజభవాదివృద్ధులకు ♦ గాఢతరాక్షరలక్ష్మి యొదుగా
నంజనుగాదె కప్పుకత ♦ సంతమనుదోషనియక్షరస్థితుల్

క. కమిచి యణురేణుతృణకా
ష్ఠముల బరిపూర్ణవృత్తి ♦ సమకూరెను నీ
యమితమహామహిమాబ్ధికి
గమలభవప్రముఖులెన్న ♦ గాబున్నదముల్ 88

పృథ్వి. జగత్పతి భవత్పదా ♦ బ్జయుగభక్తిసంయుక్తితో
గగుర్పొడువ నన్యథా ♦ గతియెఱుంగ కెవ్వాడు నీ
యగణ్యగుణకీర్తనం ♦ బధిగమించుటన్ మించెనే
నగాధభవసాగరం ♦ బతడు దాటునొక్కత్తునన్. 89

క. భవదంఘ్రిదూరులకు బు
ణ్యవసతి సులభంబె వెఱతు ♦ నన్యభవంబుల్
సవరింప యుష్మదల్పా
ప్రవణమతిం జేయునన్ను ♦ బరధామపతీ 90

క. జయవిజయపూర్ణపార్శ్వ వి
జయ జయ కల్పవధురీణ ♦ సమదదనుజరా
డ్జయసంరక్షితభువనా
జయ జయ సగుణాగుణాత్మ ♦ జయ శార్ఙ్గధరా 91

సీ. నడతునీక్షేత్రంబు ♦ నకు జెయిచాచియ
ర్చింతునీనమ్మిన ♦ సేవకులను
మొక్కుదునీపాద ♦ ములకు జిహ్వావీధి
నీనామములు వక్కాణింతు నెపుడు

నర్పింతు నీసేవకై సర్వదేహంబు
జింతింతు నీలీల • జిత్తసరణి
దనివోక నీచక్ర • దనము సంవీక్షింతు
నీయవధానంబు • నెమ్మివింతు

గీ. బ్రహ్మరుద్రాదికులగు గాన • బడనినీవు
నేడునామ్రోల నిలిచితి • నీలవర్ణ
వర్ణనాతీతమత్ప్రగ్భ • వహిన్నృత్త
పుణ్యపరిపాక మేరికి • బొగడదరమె 92

శా. నిత్యస్ఫూర్తిసనాథులైరి విధికం • టేకాలముఖ్యుల్ కృత
జ్ఞిత్యానంద యనాదిమూర్తివగునీ • చేదత్సనాథత్వసం
పత్త్యావిష్కృతి నాకుఁగల్గు దత్ప్రియుండనే కాననే
మృత్యుక్రూరభయంబు బాసితిని నాకెమ్మోనీద యాసంపదన్ 93

మ. అనిలోకత్రయమోహనుండగురవా • ప్రాణేశునెమ్మోమునం
దనచూడ్కుల్ నిగుడంగ భూమిసురర • త్నం బూరకున్నంత నే
మునుగా ధాత్రుసమన్వితాఖిలమరు • న్ముఖ్యుల్ తగ • మ్రొక్కిమా
డ్పున కేలింపగ నమ్ము నీశ్వరుగుణం • బులుసారగీర్తించినన్

క. విని ముగ్ధహాసరుచి రా
ననుడై తనచుట్టునున్న • నాముం రా
జనికాయముతో బలుకుఁ
దనుజారి మహీసురాస్య • దత్తైకఖుడై 95

సీ. దాంతుండు సత్యసం • ధాధురంధరుడు మ
ద్భక్తుండుపితృహితో • ద్యముడున్నైన
యుద్ధరామరసూతి • కీప్పితంబొసగ నే
వచ్చుచో మీరెల్ల • వారునిలని

కర్మిలిసాహాయ్యా । మాచరించుటకునై
యేతెంచినారు నా । కెవ్వరేని
హితులు వారలపను । లెల్ల మీాయవికాన
పరతాపతప్తులు ♦ పరముదేక

గీ. ముదితు లస్మత్ప్రశంసాభి । ముఖులునైన
వారు నాభక్తులగువారి । వారియందు
బ్రీతిగలవారి నే నుద్ధ । రింతు గీడు
వలన వారలకంటె న ♦ వశ్యమగుట 96

క. సద్భక్తసేవచేతఁ
మద్భావము తుష్టిగన్న । మాఱికి పెరుగులా
న్యద్భూతప్రతిమార్చల
ముద్భరితముగాదు నిక్క । ముగ దలపోయన్ 97

మ వలనా యేటికినాశ్రయించిమనగా । వాసీరముఁ సీరమున్
దలవెట్టె పచరింపనేటికి సమి । ద్దానంబు దానంబున
చ్చలమా యేటికి నెత్తిగొట్టకొనగా । సన్న్యాసము న్న్యాసమున్
గలి దేవ లుమఁగీయభక్తిరుచిభ ♦ జ్ఞశ్రేణి కళాంతమున్ 98

తే. సర్వధర్మవిహీనప ♦ చారుడైన
నాత్మ మద్భక్తిగలదేని । యతడు చూపె
వాకు నత్యంతహితుఁడు సు । శ్లోకరతుడు
నిఖలధర్మప్రవర్తన । నిశ్చితుండు 99

ఆ. వె. అస్మదంకధారి । యగుభక్తవరుమేను
నాకు గూర్చినట్లు । నాకులార
వదలకేవసించు । వైకుంఠనగరంబు
నందుగోలుపదంత । రంగమునకు 100

క. నా కు ను భక్తుఁడుండుఁ
బాయక యేఁ దివసింతు ♦ భక్తునియందుఁ
బాయిరువురకుం గలుగుఁ
గాయపాశానుకూల్య ♦ కౌసల్యంబుల్. 101

ఆ. వె. మహితపుణ్యులైన ♦ మద్భక్తవరులకు
గానివాఁడు నాకుఁ ♦ గానివాఁడు
భాగవతుల నన్ను ♦ భావించి యొకటిఁగాఁ
గన్నవాఁడు నన్నుఁ ♦ గన్నవాఁడు. 102

క. మీ మొనె మద్భక్తిగుణ
చాత్రియము గను ... సుసు ♦ సత్యంబు ...
పాయంబులు మద్భక్తుని
కై యుట కేఁచుట స్వ ♦ యచ్చరులార. 103

మ. సురకర్మాది హింస ... త్వసుతు వ్యా ... సున్ శౌనకుఁ శ్రీపరా
శరు రుక్మాంగ ... సరమా ♦ జానిఁ వసిష్ఠున్ బురం
దరపుత్రిఁ గుకుదాల్భ్య ... ♦ దంచేయుమద్భక్తిత
త్పరుఁ డీపుణ్యుఁడు పుండరీకుఁడతసన్ ♦ భావింతు మేల్పులఁ

ఆ. వె. వినుఁడు మీరు నేఁడు ♦ గనరానియీహితం
బీతపస్వివరుని ♦ కత్తునేఁడు
యొద్ది వేఁడె భక్తుఁ ♦ డర్థియు యొసఁగంగ
గట్టివాఁడఁ గేలఁ ♦ గంకణంబు. 105

క. అని దేవకీ కుమారుఁడు
మునివదనముఁ జూచి పలుకు ♦ మోదాంబుదగ
ర్జనమునఁ బ్రసాదసాగర
జనితధ్వని యనఁగ నిగుడు ♦ సంసారభటిక. 106

ఉ. నీపితృభక్తి నీతపము ♦ నీవనిశంబునొనర్చునర్చయు
ద్దీపితహర్షుఁ జేసె జగ ♦ దీసురనందన నన్ను నీకు నా
రూపము భక్తిమున్నవన ♦ రోహణశైలము చాలదక్కఁ గాం
క్షాపరిపూర్తిగా వరము ♦ సంగద వేఁడు యథారుచిప్రభన్. 107

క. భాగ్యమునై యిహపరపరి
భోగ్యార్థమునై యగణ్య ♦ పుణ్యమునై వై
రాగ్యజ్ఞానోన్నతులగు
యోగ్యతములపాల వాలి ♦ యుండుముజుమ్మీ 108

వ. విశేషించి నీయెడం బ్రసన్నుండనై యున్నవాఁడ నభీష్టదృష్టిఘ
నాఘసంఘము మఱియుఘృణాగుణంబునకు భాజనంబవైతివి. జగ
జ్జాలంబున వస్తుజాలంబు నీకుదుర్లభంబులే దనిపలుకుయదువల్ల
భుపలనం ప్రబోధితుండై. 109

సీ. పుండరీకుఁడు పల్కె ♦ బుగ్న్వదాభముతైన
సిరులు నీకుఁ గామింపఁ ♦ జేరి కల్గి
విడిచి గుల్మాసముల్ ♦ వేఁడువెట్టి గలాఁడ
నిఖిలకర్మభుఁడగు ♦ నీవు నన్నుఁ
గరుణించితు పరమిత్త్రుఁ ♦ గాతు నీనేరుతు
ననియున్కి భయము మేది యున్నతాగ్ర
మగ్నంతు నిపుడన్న ♦ యట్లు యస్మన్నమ
చిహ్నమై తన్మహా ♦ క్షేత్రతీర్థ

గీ. పుణ్యతలమున నిలువు నా ♦ మనవిఁజేసి
సకలజనులకు మోక్షదా ♦ య్యమునొసఁగుచు
నిదియ నాకోర్కె జగదేక ♦ హితము నిదియ
దీని మీఁటిన సిరి యొల్ల ♦ దేవదేవ. 110

వ. అని వెండియు నతండు చాపలాతిశయంబునఁ జర్వితచర్వణంబు
గా సర్వసుపర్వసుప్రార్థితంబగు నీరూపంబు కృపాపరతంత్రం
బగుచు నాకుఁగనఁబడుటకు భూతవ్రాతంబులు ప్రభూతాద్భుత
రసమగ్న మానసంబులగుచు నున్నయవి. భవదీయంబగు నకా
రణ సుకృతత్వంబునకు నియ్యంతయుఁ గలఁడె యుత్తరంగంబగు
సంసారతరంగమాలి మునుంగుచుఁ బొనుంగుపడి యనంగీకృత
విజ్ఞానజ్ఞానవిలాసులై గోషంబులఁ జేసిన కరువులనందగు నలసు
లకు నెలసులభంబు నధికఫలంబును నగు యుష్మద్దర్శనంబు భవ
భయదర్శనంబు నుపసర్గజలధి వర్గస్పర్శనంబు నపవర్గ దర్శనంబుం
మనగుఁగాక. ఏతత్క్షేత్రంబు నీయాజ్ఞ నశేషక్షేత్రవిశేషోత్తం
సంబగుఁగాక. ఈతీర్థంబు నస్మన్నామాంకిత సమర్థంబున నుత్త
మంబగుఁగాత మనుచు. 111

ఉ. ఆనతసాంఘ్రియై యోగులు భార్గవజేయమునీంద్రు శాంభవీ
మానుషవేషధారి దను ♦ మానసమునన్ స్మృతి బిగ్గనప్పవచున్
పీరులఁ దాఁకునగ్రహం వేమఱు చూచుచుఁ బల్కఁజిల్కఁ బూ
దేనియసోన నల్లునలఁ చెప్పెలఁ దేలెడు మేలిపల్కులన్. 112

సీ. అతిదుర్లభంబువేఁ డితి దుర్లభుఁడనైన
నేనికుదక్కుట కానిపర్వ
త్వత్ప్రార్థమాగ నీ స్థలమున పరివార
యుక్తుఁడనై నిల్చి యున్న నన్ను
సేవించువారెల్లఁ ♦ జిరపుణ్యవంతులు
నిహపరసుఖలాభ హృష్టమతులు
కలికాలకల్మష గహనకూపారోప
దాకోలకంపులు గళితధన్యంబు

గీ. నయ్యెనను సర్వదివ్యోత్త ♦ మాస్పదాఖ్య
బూని యాక్షేత్రముసు దీర్థ ♦ మును సమస్త
భువనవర్ణితవిఖ్యాతిఁ ♦ బొదలుగాత
మెల్లపుణ్యస్థలములకు ♦ నెక్కుడగుచు 113

క. త్వన్నామచిహ్నితంబగు
నిన్నెలయె తెల్లదీవి ♦ యనునంతకు న
మన్నిచి భక్తవాంఛా
భ్యున్నతులొసఁగుచుండెనాకు ♦ యుక్తవ్రతమున్

సీ. విమతధాతృసుత యప్పు ♦ డనిమిషు లసురారి
కృపకునచ్చెరువొంది ♦ కేలుమొగిచి
పరమేశ యోభక్త ♦ పరతంత్ర
భావానువర్తి యనబ్రహ్మ ♦ సనక ముని స్తు
నరచేతనుఁజేసి ♦ యమరవారలకెల్ల
నపవర్గమొసఁగుమీ ♦ యమరు లెల్ల నట్లు
వేలు విశ్రాణన ♦ సోలంబు మాచన
కాంక్షితమాత్ర ♦ కారణంబు

గీ. నీకె తగు నీతనికె తగు ♦ నిట్టులగమ్య
పూజనమయుఁగఁ బూజించ ♦ పొగడువడయు
నని మురద్వేషిఁ బుండరీ ♦ కునిఁ బొగడుచుఁ
జనిరి సమ్మర్థముగ నిజ ♦ స్థానములకు.

ఆ. వె. పొగడి రఖిలమునులు ♦ జగము లానందించె
నాటపాటచూపి ♦ రమరరమణు
లాదినంబు సుదిన ♦ మయ్యు సార్థకము మ్యై
విబుధతరుల తాంత ♦ వృష్టి సురిసె 116

సీ. శిఖిపింఛధారియై ♦ చేకోయి కటినిల్పి
హరితీర్థమున బశ్చి ♦ మాభిముఖుడు
క్షేత్రంబునందు బ్రా ♦ గ్దిగభిముఖుండునై
రెండుమూర్తులు దాల్చి ♦ చుండునతని
పరపీఠమైయొప్పు ♦ ఫణిభర్తరమ గొల్చు
హ్రీయన శ్రీ యన ♦ రెండుగడల
జామరహస్తయై ♦ ఛందోమయాకృతి
ఖగలోకనాథు డ ♦ గ్రమున వెలయు

గీ. దక్షిణంబున సనకప్ర ♦ ధానమునులు
దాను బొగడుచు సేవించు ♦ దమ్మిచూలి
ఱేన రుద్రులు సేవింతు ♦ మెడమవలన
వెనుకనుండు దురింద్రాది ♦ విబుధవరులు 117

వ. వత్సా శ్రీవత్సలాంఛను భక్తవత్సలుంబు నీవు నెఱింగినయదియ
కదా వినుము త్తెఱంగున మెఱుంగుటొల్లియగొల్లదొర కరకలిత
చిత్రభస్త్రజలజశుక్తియు విరచితవిసతము క్తియు గుటిలకో
మలనీలకుంతలనికరుండును నపరిమిత కరుణాకరుండును గటి
తటఘటితతోస్త్రంభ యుగళుండును జటులనిశాటగళ నిగళుండు
ను మకరకుండల మండితకపోలఫలకుండును యదుకుల తిలకుం
డును ఖుల్లకాశక్యసఖ్యాభిరామమృదులోరుద్వయుండును నద్వ
యుండును బుండరీక ప్రభృతిమునిజన సేవ్యమానుండునునమా
నుండును నఖండజ్ఞానానందైక విగ్రహుండును విదళితగన్ని
గ్రహుండునై పంచాబ్దంబును పంచశరసహస్రాతిశాయివిలస
నసరంబును నిచ్ఛాదిగంబరంబును నైన ప్రాయంబును నవర
త్నసానుప్రాయంబును బాహ్యాభ్యంతరిక ద్వారాష్టకవిస్పష్టంబు
నదభ్రంబు నభ్రంకషంబును శరదభ్రశుభ్రంబును నగుమహా

ప్రాసాదంబునందు వాసవ వైశ్రవణ వైవస్వత ప్రముఖ మఖభుగలఘుకిరీటమణిగణ ఘృణిమంజరీపింజరీకృతంబగు శేషపీఠంబు నధిష్ఠించి చరణద్వయాంతరాళోపలాలిత గోయష్టి లతామతల్లియై భువనత్రితయ కామిత కల్పవల్లియు నైన తన యాకృతి యవికృతభావంబునం బ్రభవింప దత్తీర్థమధ్యంబుల నంగీకృతాధ్యాసీనుండై వాసుదేవాదివ్యూహంబులు జ్ఞానక్రియయాదిశక్తులు వసురుద్రాదిత్యాది మరుద్విశేషంబులు నశేషనిగమంబులు నఖిలసిద్ధాంతంబులు సమస్తతీర్థసార్థంబులుసకలమంత్రరహస్యంబులు సర్వగంధర్వ స్వరసారస్యంబులు విశ్వవిశ్వాధికైశ్వర్యంబులు ననశ్వరసంపదలుం బాదలి సేవింప బెంపు మెఱసియుండె నని నెంజియు గుండలికుండలుం డిట్లనియె 118

క. నారద ధృతహేమరసా
సారచ్ఛురితంబు విష్ణుసదనం బది వే
దీరచితాంతర్ త్రికతతి
భూరమణీమణికిరీట కముం బురుడించున్ 119

క. అలతీర్థస్థలిక్షేత్ర
స్థలిలీలావిగ్రహద్వితయయుతుండై భా
సిలు పౌండరీకవల్లభు
దలచిన గనుగొన్న గరగ గతను లిహాపరముల్ 120

క. వినబడదు చెవులగన్నుల
గనబడదత్యుగ్రనారకవ్యథచేతన్
బాలుగుపడి జడియుదువైష్ణవు
దనవధినరితప్రవర్తియయ్యు గుమారా 121

చ. ఇరుగడలన్ ద్విరూపముల ♦ గృష్ణుడు దైత్యుని గాకరిష్ణు డ
ప్పురుసుననుండ నన్నడిమి♦భాగమునందు వసింతు రెవ్వరా
నరులు మనుష్యరూపభర ♦ణంబున గ్రిడయొనర్చు యక్షకి
న్నరగరుడోరగద్యుచర♦నాధులుగాగొని మొక్కగా దగున్

ఉ. ఎయ్యది దివ్యసేవ్యతర ♦మెయ్యది మానిమనోభిగమ్యమౌ
నెయ్యది నీవునేను భజియింపగ ♦నింపగు నెల్లనాడు నా
దయ్యపువెల్గుసుమ్మ సత ♦ తస్థితి వెల్గెడుపుండరీకవా
స్థాయ్యల బ్రిజ్వరిల్లుచు జ ♦గత్త్రియమమృణ్రుతదాహదక్షమై

మ. అలసంబుల్ మునిగాట్ప్రిక్రతములుప్రా ♦యశ్చిత్తముల్ పాతకం
బుల నిర్జింపగ విష్ణుభక్తియ తగున్ ♦ బో దానికిం బూన బా
ములపల్గాటులు చీరలం దుడిచినం♦బో నేర్చునే మాంత్రికా
కలితాహిప్రతివీరమంత్రపదరే ♦ఖాశ్లాఘచేతంబలెన్ 124

సీ. జగదధిష్ఠానంబు♦సచ్చిదానందాత్మ
కము సందనందనా ♦ఖ్యమ్ముతోత్ర
తీర్థస్థితము పృధ♦గ్థపితంబు నృసింహ
రామ మత్స్యాదివి ♦ గ్రము లెట్టి
యవి యసదగియుండు ♦నట్టిదయగుదాని
హేతికు లఘుతమః ♦ప్రోతమతులు
గాంచి యర్చలయం దొ ♦ కటిగాగ దలచి వి
కత్థనంబొనరించి కగరుసులేని

గీ. రౌరవంబులడింది పా♦రంబులేక
వనరుమరుగాని విజ్ఞాన ♦ వంతులైన
వారు శిలగాగదలచ రె ♦వ్వారు దృష్టి
గోచరబ్రిహ్మమనిచూచి ♦ కొలినియుచికి 125

శా. ఆవాణీరమణుండు ప్రార్థనము సే♦యన్ దేవకీదేవియం
దావిర్భావమునొంది యేరికి నల♦భ్యంబైన లేవన్ జగ
జ్జీవాతుస్థితి నుండునిండుదొర పి♦స్మేరాననున్ నిత్యసం
సేవం దెల్పుజితేంద్రియుండు తమముం♦కించుగనుండ త్త్వమున్

తే. భక్తిగద్గదరీతి వా♦గ్భరము లొలయ
నటనమునగూడి గోపికా♦నాథుమ్రోల
నిలిచి కీర్తించుపుణ్యుండు ♦ నలినబంధు
దళనమొనరించి తత్వప♦దమునకరుగు 127

క. హరి సోపహార లక్ష్మీ
శ్వరు నెవ్వరుచూచు రట్టి♦వారలు సకలా
మరపూజ్యులు వారందున
బొరసినపుణ్యము లగణ్య♦ములు గుణజలధీ 128

క. ఇతిహాస పురాణ కథా
శ్రుతిస్మృతులు నందగోప♦సుతుకట్టెదురన్
సతతము పఠియించుమహా
మతి పరమపదంబు నందు ♦ మతిమన్ముఖ్యా 129

క. తీర్థమునవాడి బ్రహ్మ
భ్యర్థితలీలావతారు ♦భక్తాధారున్
బార్థసఖు గొల్వగలమో
క్షార్థులకున్ గలవు సచ్చి♦దానందంబుల్ 180

సీ. భ్రూణహాఖండును సురా♦పుడు బ్రహ్మఘాతియు
గురుతల్పగ స్తేయ♦గోవధోప
జీవి పితృద్రోహి ♦శిశుహంత పరదార
రతుడు నిందకుడు స♦ర్వస్వభోక్త

సర్వాతిక్రాంతుండును ♦ సర్వాభిమర్శి హే
తికుఁడు సర్వాపలా ♦ పకుఁ డశుచియు
నిజధర్మవిద్వేషి ♦ నీచుండు పాషండ
ప్రవణుండు స్వేచ్ఛావి ♦ హారహారి

గీ. కృతమెఱుంగనివాఁడు నా ♦ నృతము లేని
వాఁడు నమ్మినఁ జెడఁజూచు ♦ వాఁడు మొదలు
పాపకారుల కేనియుఁ ♦ బౌండరీక
తీర్థహరిమూర్తియుగ మిచ్చు ♦ దివ్యపదము. 181

చ. అలఁతపిసాళినవ్వు మధు ♦ రాధరబింబఫలంబు తమ్మిఱే
కుల నగుసోగకన్నులు ప్రి ♦ కుంచితకుంతలచారుఫాలమున్
బలుచనిచెక్కులం గలయుఁ ♦ బర్వినకుండలరత్నకాంతులున్
గలశిఖిపింఛలాంఛను మొ ♦ గంబు గనందగు ధూపవేళలన్

క. క్షణము క్షణార్ధమైన ద్రి
క్షణలలితంబగుపయోధి ♦ శయనునదనమీ
క్షణ మొనరించుకృతికి నా
క్షణమున గల వతిలసుకృత ♦ జాతఫలంబుల్. 133

సీ. మఱవ్వంకమురుప్రతో ♦ మఱలి యొక్కొకవేళ
మోహించు భువనైక ♦ మోహనముగ
గ్రీడించునొకవేళఁ ♦ దోడిబాలురఁ గూడి
యక్షీణగతిఁ గుబే ♦ రాక్షకేళి
నవరించునొకవేళ ♦ జలవిహారముచాలఁ
జేరి మభీమరథిగ ♦ భీరవారిఁ
గొలువుండునొకవేళ ♦ నలినసంభవ పుండ
రీకాస్మదాదులు ♦ ప్రీతి గొలువ

గీ. సురగరివృవాహనమున నా ♦ కొక్కవేళ
వేడ్క వేంచేసి మెఱయుఁ ది ♦ ర్వేఘులందు
నెన్నికల్పంబు లరిగిన ♦ యేనయేండ్ల
వెలయుపాప్రియంబుగలకొయ్య ♦ విట్టలయ్య. 134

శా. శ్రీరంగంబున ద్వారకన్ గయఁ గురు ♦ క్షేత్రంబునన్ నైమిశా
ఖ్యారణ్యాంజనశైల పుష్కర మహేం ♦ ద్రా సంతశయ్యాహారి
ద్వారశ్రీపురుషోత్తమంబుల నయో ♦ ధ్యన్ సేతు గంగాభిసం
గారూషస్థలిఁ బాండరీకమున ♦ ప్రైత్యారాతి యుండు గడున్

క. హరియుత్తరభాగంబునఁ
బురుషుఁడు దాఁ బాపమైన ♦ బుణ్యంబైనన్
సురకాని యెత్తు చేసినఁ
బరిణతమై మేరుకు ధర ♦ భారముఁజూపున్

సీ. సమ్మార్జనమునధ్వాం ♦ తము నుపలేపనం
బున మహాపము రంగ ♦ మున విచిత్ర
సుకము దీపాంకుర ♦ ప్రకటనంబునఁ బాము
పదపద్మతీర్థాను ♦ భవనసుకతస
సంఘుయు నూదస్య ♦ పరిసేవనంబున
ధేనువు మోక్షంబు ♦ తెరువుగనిరి
గాన నేతత్పరి ♦ కల్పనంబునఁ బాండు
రంగాధిపు ధుఁ జే ♦ రంగనలయు

గీ. ననిన నారదు డిట్లను ♦ నభవ జ్ఞాన
విరహితంబులు జనములు ♦ వీని కట్టు
మనుజకృత్యంబు చేకూరె ♦ మధువిరోధి
యెట్లు వరమిచ్చె నని వేడ ♦ నీసుడనియె. 137

ఉ. మూర్తిమదిక్షుకార్ముక రస ♦ ముజ్జ్వలకీర్తియుఁబోని చంద్రికా
స్ఫూర్తి వెలుంగఁ జేయుచు న ♦ భోవనకేసరి చంద్రుఁ డుబ్బఁగాఁ
గార్తికపూర్ణిమన్ యమున ♦ ఖామణి మున్నొకనాఁడుచూళికా
నతిన్ తపింపఁగుచ్ఛఁగాస ♦ నంబున భీమరథీతటంబునన్. 138

మ. సురలీలాహతులుర్వ నరాంగనలుచన్ ♦ శ్రోత్రిత్రికన్యల్ స్మర
జ్వరపీడాళియవై తనుంగొలువ రా ♦ సక్రీడఁ బెన్ప్రోడయై
కరలీనోల్లక లంగుళీచలన రం ♦ ఖత్యాంతులై క్రాలఁగా
మురళీనాదవినోదకేళిఁ దవిలెన్ ♦ మోదంబుసాదంబుగన్. 139

క. ఆనాదము దవ్వున జగ
తీనివసనశ్రీహరోపు ♦ ధేనువొకటి సాం
ద్రానంద మొదవ విని తన
మేనమఱచి కురిసె నహరి ♦ మీనాష్ఠంబుల్ 140

ఉ. కానసగంధవాహదా ♦ గంబగుటన్ వెస నొండుతత్పయః
ఫేనకణంబు వచ్చి ముర ♦ భేదను పాల్గొ నలంకరించె శ్రీ
జానియుఁ బ్రాంతమానినిజ ♦ సౌధమునందు సుఖించుచుండె నా
ధేనువు లెస్సగా మునిసి ♦ దేహమునూర్ధ్వభవాంతరంబునవిన్ 141

క. హరిసంశ్లేషతితనిజను
గ్ధరసోత్కరఫేనకణకృ ♦ తపరమసుకృత
స్ఫురణంబున నొకవైష్ణవ
నరునకు దనుజాతమగుచు ♦ వసుధం బుట్టెన్. 142

వ. సుశీలాభిధానయగు నబ్బాల గుణభాస్వరమై యన్నోచిత
కాలంబున. 143

ఉ. తాళి విభుండుగట్టినమొ ♦ దల్ పతిదేవత యాసుశీల పెం
గోలతనంబునన్ మగని ♦ కొట్టిన దిట్టిన రట్టుచేసినం

దాళి దినంబు రచ్చరణ ♦ తామరసంబులు గొల్చు సేలయున్
బోలునె యీపెకంచు గృత ♦ బుద్ధులు వృద్ధులు ప్రస్తుతింపఁగన్

సీ. రూపహీనుఁడు మహా ♦ క్రోధను డతిలోభి
బద్ధమత్సరుఁడన్య ♦ బుద్ధి మాయి
చంచలస్వాంతుండు ♦ సకలబంధువిరోధి
బహుళశపథోక్తిలం ♦ పటుఁడు శఠుఁడు
సంతతావిశ్వాస ♦ సస్యప్రరోహుండు
గర్వపర్వతమస్త ♦ కస్థితుండు
కలహాశనుండు త ♦ ర్కక్రియాకుశలుండు
సంగతోన్మాదోత్త ♦ సాంగకుండు

గీ. నగుననేనియు నటునంటి ♦ మగనితోడఁ
గాపురముసేయుసతి దొడ్డ ♦ గరితయగుచు
గసిడికోఁతకు నోర్చి లో ♦ విసిగికొనక
ధాత దూరక, తండ్రి సే ♦ తకు నగవక, 145

శా. ఆతీవ్రాంశుని వేఁడికోర్చి మను ఛా ♦ యాదేవియుం బోలె న
త్యాతివ్రత్యగుణాభిరామయగు నా ♦ భామాలలామంబు సం
ప్రీతిం జేయు ననహ్యదర్శనములన్ ♦ బిర్వాకులం బెట్టుదు
ర్జాతుల్ వీతదయానయుల్ దనుచితా ♦ చారంబులన్ నిచ్చలున్

ఉ. కొన్ని గొణింగి కొన్గొనిసి ♦ కొన్ని తుటారములాడి మానరా
కెన్నక నిన్ని నాళ్ళకిపు ♦ యున్నని కూటికి బిచ్చపాటిగా
మ్మన్న 'మహాప్రసాదము'ని ♦ హర్షరసోల్లసదాననాబ్జయై
యన్నలినాక్షిభర్తయిడు ♦ నన్నియఁగై కొనుముక్కుధాన్యముల్

సీ. చతురసమ్మార్జనా ♦ చరణంబు తొలి రేటి
ప్రాఁచివన్నియతోప్రు ♦ వడుటగాఁగ

గోమయగోముఖ ♦ శ్రీముంగిటఘటించు
టలు ముఖమజ్జన ♦ కలనగాఁగ
గమనీయపూర్ణకుం ♦ భముల పూర్ణాప్తి
కుచలికుచాకల్ప ♦ రచనగాఁగ
సన్నసంపాదనా ♦ గ్నాగ్ని బుట్టినధూమ
పటలిసంస్కారధూ ♦ పంబుగాఁగ

గీ. విఘటితకవాటకద్వార ♦ విశదనయన
యర్చితాధరగేహాళి ♦ కాధరోష్ఠ
భాండగోపనయవనికాం ♦ బరపరీత
యింతి గృహలక్ష్మినత్యంత ♦ కాంతిదనరు 148

సీ. ప్రస్తుతంబని పదా ♦ ర్థములు రజులవేఁడి
కొని తెచ్చి యమ్మించు ♦ కోమటిండ్ల
మూసిమల్లడిచి గు ♦ మ్మలకొల్చుపై మెత్తు
లూడ్చ్వ్రు పన్నైన ♦ నుండుగాని
మెట్టిచుట్టంబేని ♦ యింటికే తేర రెం
డవసూతకము దెల్పి ♦ యవలజోనుపు
మునుపరిశితముచే ♦ సినపైడి రాకున్న
ముచ్చిచ్చునను వేగు ♦ వచ్చుదనుక

గీ. "వనరు శాకాయ లవణాయ ♦ వా" యటంచు |
బెనగు ధూళిః పరగృహే ద ♦ పి యనున స
|మించి యీగకు గాటు, పా ♦ మునకు బలియు
నొసగడని భర్తకె పొక్కు ♦ నువిద మదిని 149

వ. ఇవ్విధంబున నవ్విధుబింబవదన వివిధ కుటిలాచార చతురుండగు
జీవితేశ్వరు నీశ్వరుంగాదలంచుచు దనుపాసనంబు తనకు నిహా

పర సిద్ధిసంసూచకంబుగ నిండుడెందంబునం గో చరింపం జేయుచు
గీర్తితచరిత్రింబునం బ్రవర్తిల్లుచుండ్రు నంత 150

క. అటనొకనాఁ డాభూసుర
కుటుంబినీసదనమునకు ♦ గుహానావటువున్
బటువగు మైఁజిగి దెగడుఁ
బటువగు నొకవటుఁగు వచ్చె ♦ భుక్త్యాపేక్షన్ 151

వ. వచ్చిన నమ్మాచ్చెకంటి గెంటని నెయ్యంబు లియ్యంబగు నంతఃక
రణంబున నడలు గడలుకొనఁగా గ్రమాంత రాసక్తుండగు ప్రాణనా
థుండు తనుంబిలిచినయట్లన లోనింటిబోనమానితొంగి చూ
చుతఱిం బొడకట్టి బొట్టునకు మేధావి మేదునలవాటునం గందిన
యంగుళీద్వితయంబు దేటిగుట్టినం బృథగ్వర్ణమూర్తులగు సంవ
త్సరికలుగల జలరుహంబన బ్రశస్తంబగు హస్తం బెత్తి స్వస్త్య
స్తుతే యని యాశీర్వదించుటయు గృతనమస్కారయై యాసా
రసామోద మృదులస్వరంబున నిట్లనియె 152

సీ. ఎందుండి రాక యిం ♦ దేతేర గతమేమి
గాత్రిసార్థిభావంబు ♦ గానవచ్చె
నగునన్న నట్లని ♦ మొగసాలనుండు
డాయన యూరక లేదు యా ♦ మార్గమునకె
కావింతు నన్నసం ♦ స్కారంబు మీా రార
గింతురుగాని వే ♦ గిరమె యనుడు
మాణవకుఁడు పల్కె ♦ మగువ! నేఁడెన్నాళ్ళ
నుండియు గుడువ గా ♦ డొదవకునికి

గీ. వేఁడియగుదాక నోరువ ♦ మాడ్కిగలిగె
బులిసినది కడ్డెనన్నంబు ♦ పోకయంత
యొసఁగి తృష్ణార్తుఁ జేసచల్ది ♦ మెసవనైన
ప్రాపముడిపించుకొందు ద ♦ పంబుకలిమి §153

తే. అనుడు నెలనాగ యిట్లను ♦ ననఘ నీకు
జలిది యే నెట్టు లిడనేర్తు ♦ క్షణములోన
వంటగావింతు భుజియించి ♦ వలయునెడకు
నేగు నా విని సతి బల్కు ♦ నాగపడఁగు

తే. త్రోవ గమియించుచోట నో ♦ పూవుబోఁడి
యవరవర్ణ సమాచార ♦ మైన జెడదు
బ్రాహ్మణ్య మీతడ వేఁటికి ♦ బ్రాణరక్ష
నెఱపు మొకయింత మెతుకిన్ని ♦ నీళ్ళు నొసగి

తే. వాఙ్మనఃకాయకర్మప్ర ♦ వర్తనముల
సంభవించినపాపంబు ♦ సంహరించి
యతిథి గృహమేధికిచ్చు శా ♦ శ్వతసుఖములు
వినవె యభ్యాగత స్స్వయం ♦ విష్ణు వనగ

తే. అతివ తీర్థదరత్వర ♦ నరుగుదెంచి
త్రోవ నాకటివేళకు ♦ దొరకకునికి
కాంచ నీయూన యే గూటి ♦ కలన జఠర
వహ్నినోక యేన కా దెట్టి ♦ వాడు నెరియు 157

వ. నాతోడంగూడి యామువడుగులు బంగులయ్యును వశిచెడక కడకమెఱసి యేము సంకల్పించి మున్నే తేరసముకట్టినపుండరీకంబునకు బాండురంగ సేవా సావధానులై చనిరి. నేను కూటిబీద తోడుదప్పిన తెలుంగున నిచ్చటం దడసితి వెండియు వినుము

క. తరుణి క్షుధాతురాణాం
నరుచిర్న చకాల మనుచు ♦ నరు లాడుట లో
నరసి వివేకింపగ దగు
తెరువరులకు బాయసంబు ♦ తిరసిన గలద 158

ఆ. వె. ఎంతబాండశుద్ధి ♦ యెటువంటిగృహశుద్ధి
యెట్టిచిత్తశుద్ధి ♦ యిచటచలిది
కూడు చిక్కునెడ బు♦రోడాశమునకు నో
యమ్మ సాటివచ్చు । సదియుగాక

క. అనుచితశతము లొనర్చియు
దనువులు దక్షించు కొనరె । దమశమ తేజో
ధనులగు గాధిసుతాదులు
తనప్రాణము నిలుపుకన్న ♦ ధర్మము గలదే

తే. తొలుత నేవేడినప్పుడు । చలిది నీకు
ననఘ పెనెట్టులిడుదా ♦నంటిగాన
యశనశేషస్థితికి సంది ।యంబువలదు
చాలుజాలదో యను వృథా।శంకవిడువు 162

క. సతి యాత్మస్తుతి యతిగ
ర్హితమని నాపెంపు దెలుప । నే నొకడ మనో
గతి దృష్టిగనిన భువన
త్రితయమ్మునకు బరితుష్టి । తిలకించు జుమీ

వ. అని యంతనిలువక. 164

క. పెట్టకపోనని యాకట
దొట్టిగిలంబడుచు । దారిప రజని వే
నట్టింట గూరుచుండిన
నెట్టు ననం జాల కమ్మ్రు । గేకుణ భీతిని

సీ. పరిహరించుట కీడు । తెరువరి బసిబిడ్డ
నర్థి నాకటిచేత । నలయువాని
బర్యుషితమును సమర్పణసేయ జాల బా
పము రాదె యుపచార ♦ పరతమెలగ

మిన కొక్కటిచ్చి పొ ♦ మ్మనినఁ బోవునో పోవ
దక్షప్రియానవి ♦ హ్వలుండితండు
చాలునో చాలనో ♦ చలిదియు మజ్జిగ్రాప్ప
పాథేయ శేష ♦ మల్పంబె యగుట

గీ. జాలకుండిన నగు, జెట్ట ♦ బాలుండితండు
కొసరి గొంతెముకోరికల్ ‡ కోరెనేని
యిడక పోఁబోల, దిడఁ బోల ♦ దీరు డివియ
బేరురాకున్న బైద్ధికకు ♦ ల్పొసఁగుచున్నది. 166

తే. వంటయగుదాక నుండ ♦ ఁడ వడుగు బండి
మీఁదఁ బోవుచున్నాఁడు ♦ మేటిధాటి
నైన దయ్యెడుఁ గాకేమి ♦ యప్పటికిని
మీఁదు గడగట్ట నేలంచు ♦ మించుబోఁడి. 167

శా. రారన్నా యని శుద్ధిముచ్చలగు గో ♦ త్రాదేవతాపుత్రి వి
స్మేరాగ్నిప్రభు గూరుచుండనిడి మో ♦ ద్ప్రేపట్లుగావించి నీ
రారం బండినపాత్రరాజనపుది ♦ వ్యాన్నంబునొక్కింత వా
ర్తారాగాతముగుండయుఱ్చి యొసగన్ ♦ రంభాపలాశంబునన్.

తే. ఒసఁగె యవ్యంజనంబు ద ♦ ధ్యోదనంబు
నారగింపు క్షమింపుం ♦ డనుచు బలికె
ముదిత యదిత్మాత్మభావసం ♦ పదయు బోసి
సలిలపరిపూర్ణ మగుగిండి ♦ నిలిపి చనిన. 169

క. చేనాపోసన మున్నుచు
ధ్యానంబొనరించి యతండు ♦ తగుననుమతి బం
దానినచే గొని మెసగున్
బాణాహుతి విరచితముగ ♦ బర్యుషితంబుల్. 170

తే. తిరిగి చూచినయంత నా । దిమ్మరీడు
సిక్థ మొక్కటియేనియు ♦ జిక్కనీక
మ్రింగి మీదులుచూచుచు ♦ మృదులఫణితిఁ
బిలిచి యిట్లను శరదిందు ♦ బింబముఖిని. 171

తే. చూడు మీసారిభాండి మో ♦ శోభనాంగ
భిన్నటంబొందె దాటిద ♦ ప్పినదియొండె
గలుగు లేకుండ నూడ్చి తె ♦ మ్మలఘుజఠర
జాతవేదంబు హెచ్చె నీ ♦ స్వల్పభుక్తి 172

చ. అనుటయు సంభ్రమంబడర ♦ నంగన తొల్తటినాటియామినిం
దనకని వండి డించికొని ♦ నాథుడు పల్లియ కేగు నెంజిలిం
దనికి భుజింపకున్కి భరి ♦ తంబయి యట్టుక నట్టుకట్టి యొ
ప్పునభినవోదనంబొన,గ ♦ బూని తదాజ్ఞానుశ్రావమూఁకుటన్
తే. ఒసగి యెడపేర్పులోఁ గాఁగు ♦ చున్నయాల
పాలు వడ్డించుటయు మాని । పాల వేళ
మఱలి వారలచేతికి ♦ నందియిచ్చు
వడువున భుజియించె వడు విప్ర ♦ కంటకంబు. 174

క. భుజయించి మఱియుఁ దెమ్మని
గజిబిజిసేయుటయు సతియు ♦ గలఁగక వికస
న్నిజవదనయగుచు హస్తాం
బుజములు మొగిడించి పల్కె ♦ భూసురసూతిన్. 175

శా. అన్నం బొండొకలేదు చల్దియది ♦ విన్నత్వశ్రమారూఢ తె
మ్మన్నం దెచ్చెద సాధుగుప్తములు న ♦ వ్యంబుల్ కబాయంబు లిం
దెన్నే నున్నవి క్రొత్తయట్టికల గా ♦ దే లేచి వార్వంబు వే
గన్నిర్మించెదఁ గూడుఁ గూర మఱియుం ♦ గైకోలుమేల్భుక్తికిన్

ఉ. నావిని నాతి బల్కు గుహ ♦ నావటు వోవనితామతల్లి యో
పావనశీల తెలపరి ♦ పక్వము లెన్నియు దెమ్మిగా దనన్
లేవడియైనభుక్తి గొని ♦ లేవడిగంబడ దాక లింతయున్
భావనమాచరించుకత ♦ నన్ దడవున్ నిలఙ్గాలదిచ్చటన్. 177

మహాస్రగ్ధర,

అనినన్ వఙ్క్రింపఁజొచ్చెన్ ♦ హరిణనయననిం ♦ డారుడెందంబుతో వే
గన భావిప్రాణనాథా ♦ గ్రహసహమతితోఁ ♦ గమ్మనై కారమై నే
తన వండంబొల్చి చే ♦ తం దడవిన దుమ్మూరై ♦ తాఱుటల్ లేక సద్యో
జనితంబుల్ వోలె జాలం ♦ జవ్వులొనవ్వసము ♦ చ్చ్యండి కాప్రాప పట్టుల్. 178

వ. ఇట్లునాగ్రహణప్రణపుగ ప్రాధికృతంబులు ప్రాణవల్లభసమ్య గ్భిరక్షితంబులు తనుపహితగణ గానహంబులు సచ్చిదమ్రుద్రా ముద్రితంబులు నై ద్విజనవితరణంబులగతి మహితభాజనని హితంబులు, ననుగక్త వధూహృదయంబులపగిది నతిస్నేహపిచ్ఛ లంబులు, నుపవనంబులయుపమ సురభిష్యంబులు నైన పిష్టవికా రంబులు నిర్వికారుండై భూసురకుమారుండు నిరవశేషంబుగా నాహరించియు, వెండియు నవనితాననంబగు మిథ్యాలజ్జాభినయ నంబునఁదనబహుభో కృత్వంబునపత్లోకకలుషితంబగునని విశం కమానమానసుండునుం బోలె గానందగు నాపొట్టినెట్టిక సీల దిట్టబడుచు కడుపునిండమి యెఱింగితపంగితాస్వాంతరంగమై యాకురంగనయన యిట్లని వితర్కించు, 179

,క ఇసుమంతగాని లేడీ
పసిశాలిదు కూడుకూటి ♦ ప్రాయము నాడి

గ్లెసరి బహుభక్ష్యరాసులు
మొసగెడి విసువడు ప్రీతుష్టి ♦ మేకొనఁడుగదే 180

ఉ. మాయపుబిడ్డ యీనిసువు ♦ మానిసిపుట్టువుగాదు దేవతా
నాయకుఁడో చతుర్ముఖుఁడో ♦ నాభవబాధము లూడ్పనున్న నా
రాయణమూర్తియో? యెఱుఁగ ♦ రాదొకయించుకయున్ బుభుక్షపై
జేయిదొలంగఁ దప్పములు ♦ సెల్లె సమస్తమునంచు నివ్వెఱన్.

చ. తలఁచు మనంబులోన నసు ♦ ధామరయాజకధర్మపత్ని ని
ర్మలకనకావదాతముఁగ ♦ శాశ్వతరాలఘులీలమాలికో
జ్జలము జగత్కృగూచరణ సాక్షి ముదక్షిమదంగభాగతా
తిలకితవిభ్రమం బగు నను ♦ దీర్ఘమహాత్త్వము దివ్యతత్త్వమున్.

క. సతి యీగతి "శ్రీయమిచ్చే
స్థాతా శనా" త్తనుటయొఁగి ♦ మంతసవుల సఖిలీ
ప్సితవితరణగుణశీలం
చతురం బ్రోద్ధిఁప దత్ప్ర ♦ సాదముకలిమిన్. 183

సీ. ఒక కొన్ని నడియంబు ♦ లొకకొన్ని వరుగులు
నొకకొన్ని తేఁగుల ♦ నొలుపుఁబప్పు
లొకకొన్నిద్రిబ్బడ ♦ లొకకొన్ని తాలింపు
లొకకొన్నివిధముల ♦ యుప్పుచేరు
లొకకొన్ని కలకల్పు లొకకొన్ని బజ్జులు
నొకకొన్నిగీతుల ♦ యూర్పువగలు
నొకకొన్ని సిగరులు ♦ నొకకొన్ని యంబళ్ళు
నొకకొన్ని బహుల పూ ♦ పోత్కరములు
గీ. వివిధఫలకంద మూలంబు ♦ లవియుఁ గొన్ని
మూరుఁబిండులు నొకకొన్ని ♦ మొక్క కొన్ని

యూరుగాయలుపచ్చళ్లు ♦ నొక్కకొన్ని
పెరుగు పాత్రైన నేతులు ♦ పెచ్చు పెరుగ. 184

చ. అమితములై మహాన్నసము ♦ నం దపుడన్నభుత మొందుచున్నయ
న్నములు సుపక్వగంధముల ♦ నందములై యటువోవుచోట స
య్యమరతరుప్రసూనతతు ♦ లంగనపైఁ గురియంగఁ బుట్టుగం
ధము లిటుజిగ్గుచోటఁదగుఁ ♦ దద్ద్వితయారదితోపగూహముల్ ।

శా. ఆలీలావతినిత్యసత్వ శమ థై ♦ ర్యౌదార్యసంశుద్ధులం
జాలన్ మెచ్చి మహత్వమందొలఁగి ♦ సాక్షాత్కారముం బొందెను
ద్వంలాలోలకృప జపాప్రసవకాం ♦ తిభ్రాంతికృల్లోచనా
బ్జాళిం దాశ్రిత రాధకాసురతరా ♦ గాంకూరుఁడా శౌరియుఁ 186

సీ. నీలంబు భక్త్యాను ♦ కూలంబు హరిదంత
చేలంబు నవనీత ♦ చోర మాది
మూలంబు గిరుగాపి ♦ శాలంబు కృతజగ
జ్జాలంబు శ్రితలతా ♦ వాల మమర
మేలంబు భవనవో ♦ త్కూలంబు తల్పిత
వ్యాళంబు శిక్యావ ♦ చూ శమమిత
లీలంబు హ్రాళమరు ♦ త్సాలంబు సితసఖ
ఫాలంబు వరదాన ♦ శీల మఖిల

గీ. కాలజంఘాల మసురకృష్ణ్యాళ మతిక
రాళ మాపత్పయోదవా ♦ తూలము నగు
యదుకులసరోమరాళంబు ♦ నతివఁగాంచి
నతియు నుతియు నొనర్చె న ♦ న్నగధరుండు. 187

ఉ. ఆసతిఁ బల్కె నీహృదయ ♦ మారయఁ గోరియ యిల్లొనర్చితిఁ
గాసి కుశేయూనసలు ♦ గన్గిరదోగు యు గ్గలవిమ్మనీ

చేసినభాగ్య మేసతియు ♦ జేయదు నీయెదుటన్ మునీశ్వరా
భ్యాసదురాసదంబగు మ ♦ దాకృతియీఁగతి నుల్లసిల్లుటన్. 188

క. సుచరిత్రి నేఁడు నే చే
తి చలిది భుజియింపఁ జాల ♦ దృష్టిగ్రోద వెడిం
బచరణగా దిమ్ములమును
రుచియింపకు శబరివిందు ♦ ద్రోవదివిందున్. 189

క. అతిమానుష మసిధారా
వ్రతమగు మనువంటి నిప్పు ♦ వంటి దిది యసఁ
బతిదేవతవై మన నీ
గతి భావారూఢమయ్యెఁగా ♦ జగములకున్. 190

చ. తనుశతకోటులెత్తి బహు ♦ తపమ్ము వినిర్మించి చేర్మిగాంచినన్
కనఁగనలేనిలేపలెకు ♦ నీ యభాగ్యము భాగ్య మీవు పా
స్టనసముసం దోసర్చితి వా ♦ కానొక యగ్నప నన్నుగూర్చి దా
వన సమకూరె జూసున్మ సుజ ♦ సత్రిజనందితచర్య నీదెసన్. 191

తే. అతివ తొల్లింటిపుట్టువు ♦ సంగు నొక్క-
పూని వేలిమిజన్నమై ♦ మన్ననాఁడు
నామన్మురవేణునాదంబు ♦ న మది గరఁగి
తొరఁగఁ జేసితి సుస్నిగ్ధ ♦ దుగ్ధరసము, 192

క. అపాలనురువు పవన
వ్యాపారముచేత వెరలి ♦ వచ్చి సిలిచె నీ
లాపింఛచ్ఛవి భక్తిత
తాపింఛమదీయమాళి ♦ తటి గుచలిరుచా 193

క. దాన బయస్సంతానము
గానంబున నన్ను దనుపు ♦ గానసమృతి చెం

దాఁగిన తల్పలమున గాఁ
దా నీకును దక్కితిఁ గమః ♦ దను మదిఁబొదలన్. 194

ఆ. వె. ఒక్కఁ డకృత సత్క్రి ♦ యుండను విప్రుండు
గలఁడు ఘోరశకన ♦ కలుషబుద్ధి
వసుధనెల్ల దిరుగు ♦ వసుధానువను పేర
పట్టణమునయందు ♦ బుట్టువడుగు. 195

సీ. ధనవంతుడయ్యు న ♦ ద్వాహంబుచేఁ గోగి మూ
తులునాకు పెంపితం ♦ తువ్రుల దగిలి
కులవంతుడయ్యు బె ♦ ద్ధల బాసి గిహారించు
బాషండమండాను ♦ బంధియగుచు
మతిమంతుడయ్యు నా ♦ మ్నాయముల్ చెవిబెట్టఁ
డశ్లీలఖలన ♦ వ్యసన మొసగెఁ
స్థితిమంతుడయ్యు ల ♦ క్ష్మికెగాక తిరిమ్మరు
పలుగూడు మరిగి యా ♦ స్వాలభజంచి

గీ. తలచు బ్రహ్మస్వ దేవస్వ ♦ ములకు నెగ్గు
కుష్ఠు జెచ్చిడి పేలాలు ♦ కొంక దిప్పరు
గ్రహణకాలంబులందు మ ♦ గ్గడు జలముల
సెబ్రిచెంచడ మాబ్రాహ్మ ♦ ణబుద్ధిపుడు, 196

వ. వాఁడొక్కకంగావ నొక్క వెలయాలికిఁజిక్కి మహామండలకుండలంబగు పాండరీకంబునఁ గొండొకకాలంబుండి యొక్క పెనుఁబండువునఁ గన్నులపండువగు మదీయనై వేద్యపరికల్పనంబు ధూపోత్సవానంతరంబున నెడముగాచి చూచి తననలయు తెలుంగునం జని బహువిధంబగు కాలంబుమని మదిని తనువువిడిచి యత్యుత్తమంబగు ధరామరనంశబునంబుట్టి పుట్టిన నాటనుండి

యుఁ జనువుచనువునచతురుండై నిందుప్రియంబున నిన్నుం
జెట్టవట్టించి యిట్లున్నవాఁడు వినుము, 197

శిథిలత్వమొందిన ♦ చెంగావిజడముడి
చిలుకూడి నెలపువ్వు ♦ చెంపసంట
గంజాళమను బుద్ధి ♦ గరమున జందెంపు
జిలువ బట్టినసది ♦ జలదరింప
నెచ్చట బ్రభవించె ♦ నేజెద్ది యనిపల్కు-
రసభసోర్మ్రుల జగ ♦ జ్జంతులలుక

గీ. బాణిపుత శిసుపాత్రింబు ♦ శాంక్తనైది
కుటుంపుపైనున్నకిన్నర ♦ నాలుకగోరిచి
యతిరహఃకేళినుండియు ♦ నరుగుదెంచె
భూరిజయగౌరవపురుష కాల ♦ భైరవపురుషు 133

ఆ. వె. అరుగుదెంచి యమ్మ ♦ హానదిని వీక్షించి
చేతులెత్తిపెట్టు ♦ చిట్టుముడిచి
ఘోరకోపవేగ ♦ ధీరోర్మ్రులుల్లియంగి
బలుకు నిల్లుక్షేత్ర ♦ పాలకుండు 134

చ. నిలునిలు తుంగభంగవగ ♦ నిమ్నగనుంగొని సాధ్వనాతిపి
హ్వాలమతు లైరి క్షేత్రితల ♦ వాసులు దానికి గోపగించెనిన్
వలమురితోల్పు డింకనిట ♦ వచ్చుటమానుము మచ్చకంటి నా
నిలిచి నుతించు నన్నది వి ♦ నిశ్చితకార్యగతిన్ జగత్పతిన్ 135

సీ. జగదుద్భవస్థితి ♦ క్షయ హేతువెవ్వ డా
దేవాది దేవుండు ♦ దిక్కునాకు

గ్రహనిగ్రహ మీఁగి ♦ కరిఁగాచె నెవ్వఁడా
త్రిభువనాధీశుండు ♦ దిక్కు నాకు
సుదిపదంబునొసంగి ♦ ధ్రువుఁగాచె నెవ్వఁడా
దృఢదయామయమూర్తి ♦ దిక్కు నాకు
ద్రౌపదిబన్నంబు ♦ దలగించె నెవ్వఁడా
దీనమందారుండు ♦ దిక్కు నాకు.

సీ. నెవ్వనిపదాబ్జమునజని ♦ యించుజలము
మజ్జనకు దైనశివుఁ డాత్మ ♦ మౌళి నిలిపె
నమ్మహావిష్ణుఁ డాకృష్ణుఁ ♦ డాగుణాఢ్యుఁ
డేనసేయందను డే యొంగు ♦ దిక్కు నాకు 136

తే. శరణమును నమ్మ నమస్కారము ♦ జ్ఞానము నుపాస్తి
భక్తిమతిమైత్రి కైంకర్య ♦ భావకలన
సకలనెయ్యదిక్కు చ ♦ కొల్చినన్ను
బ్రోవుమని పల్కఁ గృపఁబల్కు ♦ దేవుఁడేటి 137

ఉ. రమ్ము గదమ్ము నోఁచి మఘు ♦ రప్రియభాషిణి సన్నుగన్నమీఁ
దమ్మున్నశ్రీయున్ భయమున్నుగల ♦ దా? నలదాతురవృత్తిమన్నియో
గమ్మున నీవు దేశము ♦ గ్రిమ్మ సమజ్జనజన్మజాడ్యపా
శమ్ముల దెంపు నింపు మని ♦ శమ్ము సుభద్రలుభూతకోటికిన్

క. అస్మత్పేత ప్రస్థితి భవ
భస్మాంగజ గంగకంటె ♦ పావనివగుచున్
భస్మీకరింపు లోకా
పస్మారపాప్రియదురిత ♦ గాఢశతమున్ 139

చ. అని వనజాక్షు డీకరణి ♦ నా సతియిచ్చిన దత్కృపారసం
బును నెమనాస నుత్రనకి ♦ [illegible] సమాగగ గత్రిదేశమున్

ధనువున నారియై నిగిడె ♦ దానిశరంబు గరంబు దాకినన్
దనుగు జనుంగు వ్రీలు గను ♦ దూలుజగజ్జనజన్మలక్ష్యముల్

క. ఎందు బ్రవహించెనస్మ
న్నందన యత్తీర్థవిభుపు ♦ నరసింహాఖ్యుం
జెంది యమునందనాత్మ
నందమగుఁ బద్మగర్భ ♦ నందన వింటే

క. అదిమొదలుగను సరస్వతి
తుదగాగలతీర్థములకు ♦ దొరయై నడుమన్
బొదలు ఋషివృషభ సేవిత
పదుడగుహరి మెచ్చు తీర్థ ♦ పతి మానిపతీ

క. సాక్షాత్కరించి పద్మద
ళాక్షుడు వేంచేసియునికి ♦ నత్తీర్థకులం
బ్యక్షును మసారతరశా
లక్షితము క్షేత్రవళుల ♦ లంతిం బోలున్

క. వెన్నుడు ప్రత్యక్షంబై
యున్నయెడకు దక్షిణాశ ♦ నొకపులినతలం
బున్నది మిన్నదికడగను
నున్నది గన్నది శుభంబు ♦ లొసగంబొసగన్ 144

ఆ. వె. ముందు నందగోపు ♦ మందయందు జరించు
మాపధన్య యోర్తు ♦ గోపకన్య
విష్ణుభుక్తముక్త ♦ కృష్ణుడచ్చట నుక్కి 144
యెఱిగి యేగుదెంచె ♦ నెఱుకమించి 515

క. విప్రవధూచితశుచివే
షప్రధితశరీరయమ్మై ♦ జకప్రస్మనిసా

భిషా ప్రియస్మితవికసిత
దీప్రనిజకపోలయగుచు ♦ దేవుసమోప్రిలన్. 146

సీ. జలధరశ్యామకుం ♦ తలకలాపమునకుఁ
బాటింపమియె నవ ♦ ప్రసవకలన
ద్భ్రతనీలోత్పల ♦ దళచంచదక్షుల
కామోలసంబె కా ♦ లాంజనంబు
కుంభికుంభస్థూల ♦ కుచమండలికి జ్ఞాన
ముద్రాకరమె మత్య ♦ ములసరంబు
గగనసోదరవల ♦ గ్నప్రదేశమున కో
డ్యాణబంధంబె యొ ♦ డ్డాణమిడుట

గీ. గాఁగఁ దపమాచరించున ♦ క్కలువకంటి
యంగలతిక నిరాకల్ప ♦ యయ్యు నసురె
శారదారంభవిమలాభ్ర ♦ సరణి కరణిఁ
బ్రకృతిమధురంబులకు వేష ♦ రచనలేల?

శా. లోకేశస్థితలోకవాసకృతిసా ♦ లోక్యంబునర్చింపల
క్ష్మీకాంతాంఘ్రియుగంబుఁజేరుతమి సా ♦మీప్యంబు సద్భక్తిర
తాకారిందనరూపుగా నిలుపుటన్ ♦ సారూప్యమున్ బుద్ధినా
కౌకశ్శేఖరుఁగూర్చియున్కి సతి సా ♦యుజ్యంబునొందుంతుదిన్

శా. స్నానాలుకప్రిమవాసితాచలర్షుకీ♦సాంద్రాంబువుల్ ధ్యానసం
ధానాధీనవపుర్విలోకననితాం ♦ తప్రీతసారంగసం
తానంబుల్ మృదుపాదపల్లవతలో ♦ద్యత్కాంతిలాక్షారస
శ్రీనద్ధాచలతుంగశృంగములు మిం ♦ చెందత్తపస్సంగముల్. 149

ఉ. ఆభగవంతుఁ డంతఁ గరు ♦ ణార్ద్రమతిఁ సతిమోప్రిల నిల్చెన
భ్రాభ్రమదభ్రమబ్భ్రమ ♦ నంతము శాంతము కాంతివంత మ

క్షోభ మలోభ మప్రతిమ ♦ శోభనశోభియునైనమేనునా
నాభరణంబులంగుసుమి ♦ తామరభూజమునోజరాజిలన్ 150

ఉ. ఆశరదిందుబింబసదృ ♦ శాసన సూనశరాసకోటిసం
కాశు రమేశు రాగరస ♦ కశ్మలగాత్రియు సుప్తనేత్రియుఁ
బేశలబంధకైశికయు ♦ భీతిముదశ్రునిపాతముఖ్యచే
ష్టాశబలత్వసక్తతను ♦ కంపయునై కనుమ్రింపు దాల్చుచున్.

తే. పృథులవిజ్ఞానరసపూర్ణ ♦ భృగుశుకాది
భావనాదీర్ఘికలయందుఁ ♦ బరిణమించు
జలజదళనేత్రుపాదాంబు ♦ జములు గేల
భీతమృగపోతలోచన ♦ బిగియఁబట్టె 152

క. కరకలితనిజపదాబ్జయు
విరళతరత్రపయునైన ♦ విధుబింబముఖిన్
వరసంఛాదితఁ జేసెఁ
గరుణాగుణహారి శౌరి ♦ కన్నుల నగుచున్ 153

సీ. తనుఁ జూచి శిథిలబం ♦ ధకబరీజయుగుటప
య్యతివకు ముక్తకే ♦ శాహ్వయంబు
దయచేసి తత్పార్థి ♦ తములైనవరముల
నొసఁగె యప్పుసిగాపు ♦ టసరబుద్ధి
చిఱుగుబ్బలాని త ♦ త్క్షేత్రరాజమునకు
నీశానదిక్కున ♦ నిరవుపఱిచె
వెన్నుఁడు తను నది ♦ వేప్రపల్లెలో రాక
తర్కించు దొష్ట్యంబు ♦ దలఁచి నగుచు

గీ. దానికరములచేఁబీడి ♦ తంబులైన
పాండురంగేశుశ్రీపాద ♦ పల్లవములు

నంగుళీమధ్యతలరేఖ ♦ లంటియుండు
గంగప్రవహించునీటిడాఁ ♦ కలునుబోలె 154

క. ఆముక్తకేశదర్శన
మోముమునికులసార్వభౌమ ♦ యొసఁగు న నేక
శ్రీమూర్తిగానఫల మా
భామిని శ్రీమూర్తిగాఁగ ♦ భావింపఁదగున్ 155

తే. అనుడు వేలుపుదాపసి ♦ యాసుశీల
పుత్రిలేచందమునమోక్ష ♦ మునకుఁ జనిరి
ప్రియుతసందనుఁ డెవ్వఁ డే ♦ పగిదినతఁడు
నృహరికృపఁగాంచె నసఁ బల్కు ♦ నీలగళుఁడు 156

క. మునివర! విను మత్యన్భుత
జనకచరిత్రమైన జనని ♦ చనినపిదపఁ ద
త్తనయులు మురభిత్పదప!
త్తనయులు గురువాక్యకరణ ♦తత్పరబుద్ధిన్

శా. భైమీతీర్థనివాసు ♦ సకుశలున్ ♦ బద్మేక్షణున్ యాదవ
స్వామిన్ సామజవత్సలుం గొలిచిరై♦శ్వర్యంబు నలబొల్చి వా
రామిన్ దన్ సకళత్రపుత్రముగదీ ♦ వ్యస్మార్తులై తత్తనూ
గ్రామం బెక్కిరినాపుడున్ మఱియునా ♦బ్రహ్మర్షి పల్కెన్ శివున్

ఉ. హాళిమనంబునం బెరుగ ♦ నాలయి బిడ్డయి బంటుపైదమై
మూలధనార్జనంబు నిలు ♦మింగిలిమై గళదప్పుదర్పతన్
వాలినవారి కెట్టులపవర్గము♦భర్గ! ముకుందుఁడిచ్చె నిం
కేల? కలాస మేల? జడ ♦ లేల కమండలు వేల? దండమున్.159

క. వారలటుగాక కారణ
పూరుషులై యట్టిసతికి ♦ బుట్టుటనొతుదిన్

జేరిరి గృహస్థులయ్యును
సారసదళనయనుమేని ♦ సాయుజ్యంబున్ 160

వ. అనిన నాజగదీశ్వరుండు సురమునితో వెండియు నిట్లనియె. 161

ఉ. హారివిచార! నీవనిన ♦ యట్ల పురాకృతపుణ్యసంపదన్
వారలకావహిల్లె మాని ♦ వల్లభ! దుర్లభమయ్యు నయ్యుమ
ర్త్యారివిదారిమేనఁ గల ♦ యంగలపూనిక వారయేల! యె
వ్వారు గృహస్థధర్మదశ ♦ వర్తులు వారలసొమ్ము ముక్తియుఁ.

సీ. పరిణతయగుని ంతి ♦ ప్రతికూలగా జేని
తనయుండు తనయాజ్ఞ ♦ దాఁటఁడే ని
నిజసహోదరులు వి ♦ నీతులైమని రేని
కోడలోరుపుదక్కి ♦ గొణఁగదేని
కూఁతు రీలువ్రునందుఁ ♦ గొదవచూపదయే
ఋణమనుపాతకం ♦ బెనయదేని
తేజోగరిమ పరా ♦ ధీనతఁ జెడదేని
నిందాంధకారంబు ♦ నెఱయదేని

గీ. న్యాయమున మొల్లములపెల్లుౕడాయునేని
యతిథిసంతర్పణంబింట ♦ నమరునేని
సముచితాచారమునుగొన ♦ సాగునేని
కలదె గృహమేధి ధర్మంబు ♦ కంటె మేలు 163

క. ఏనోహర మొక్కయుపా
ఖ్యానము గల దేతదర్థ ♦ మదియును వినినన్
మానివర! నీమనంబున
నూనినజడ నుడుగుననుచు ♦ నుగ్గ్రిడు పలుకున్ 164

తే. వింధ్య సుమరాద్రిపోటికి ♦ వివిధతార
కములు మొలపూసలుగఁ బెరు ♦ గమదిఁదలఁచె

నెన్నఁ డటమున్న కాశిలో । నన్నుఁగొలిచి
ఘటజమగు తేజ మింపొందు ♦ నటజమునను. 165

వ. అస్తంభతపోధన భావవిజృంభితుండగు నకుంభసంభవునకునజ
స్రశుశ్రూషా వికస్వరహృదయంబగు శిష్యసహస్రంబు గలదం
దుఁ బ్రియుతుం డనుమునితనయులయుతనియుతులనువారలప్పా
రికాంక్షికిం బ్రేమాస్పదులయియుండి రంత నొక్కకాలంబున
నమ్మునిలోక పాకశాసనుండు నిజాంతర్గతంబున నిట్లనివిత
ర్కించు. 166

శా॥ ఈనా శిష్యులలోన వీరిరువురుఁ ♦ హృద్యానవద్యోదయ
జ్ఞానానూనవిచారవాగ్విభవతే ♦ జఃక్షాంతి శాంతి ప్రథా
సానాథ్యంబునఁ గానిపించెదరు మ । త్సత్కాశయుల్ వీరి స
న్మానింపందగుఁ బాణిపీడనవిధా ♦ నశ్రీల వాలాయమున్.167

శా॥ వానోనిగ్రహమెన్న రాఁకలియునీ ♦ర్వట్టుఁ గణింపర్తులల్
మూసెం గా యన రంగముల్ బడలినం ♦ బాటింప రట్లుండ సీ
యూసాయంబుగ వానిశాత్యయముగా ♦ నామ్నాయముల్ గ్రోల్చు
నాసీనుప్రచలాయితంబుయినలే ♦ దాహా! వితర్కింపగఁ [చోఁ

క. వీరలకుఁ దగిన మగువలు
ధారుణిఁ బొరయంగ లేర ♦ భాతృతనయులు
న్నారఁట సకరగ్రహన లు
గాఁరట గొనివత్తు వారిఁ ♦ గమలజుచేతన్. 169

వ. అని నిశ్చయించి యాసత్యవ్రతుండు సత్యలోకంబున కరిగి, 170

సీ॥ శశిరేఖఁ గైకొన్న ♦ సౌవర్ణగిరిపోలె
మినుకుఁజేడియఁగూడి మెఱయువాని
నసురేజ్యుఁబాటించు ♦ హాటకాద్రియుఁబోలె
నంచచెంగటనుండ ♦ నలరువాని

శారదాభ్రములంటు ♦ భూరిశైలముఁబోలె
వెలుపుఁగైసేఁతల ♦ వెలయువానిఁ
గరుబిభంబులమీఁది ♦ కాంచనాగముఁబోలె
వెలితమ్మిగద్దియ ♦ వెలయువానిఁ

గీ. బోడవులన్నయుఁ దనయంద ♦ పొడమువానిఁ
గడయునడుమును మొదలునే ♦ ర్పడనివాని
సచ్చిదానందకందమై ♦ హెచ్చువాని
నలువఁ జుళుకితపాథోధి ♦ తెలచెసుతుల. 171

క. తెలచిన మొలచినకృపకుం
గలఁచినమదితోడ సతని గములఁ
స్థలిని నిలిపి పలుకులపస
ధళధళలు ముఖప్రఘూణ ♦ తలపులఁ బోలయఁగ. 172

సీ. హుంకారములు లేవె? యుపపురంహరహారో
త్పాటనంబునకుఁ ♦ బొల్పుడపుగాక
భూరిభంగములు లేనె ♦ గాఢీలవింధ్యగ
ర్వస్తంభనమునకు ♦ రావుగాక
చులుకాకృతులు లేనె? ♦ జలరాశి నిశ్శేష
శోషణక్రీడకు ♦ జోరవుగాక
జారరాగ్నులు లేవె? ♦ జటిలాపి వాతాపి
తనుదాహమునకు నెరు ♦ ర్కొనవుగాక

గీ. నిష్ఠ నీమాడ్కి లోకప్ర ♦ శస్తిగాంచి
దుష్టనిగ్రహ శిష్టసం ♦ తుష్టి హేతు
రోషభీషణ రేఖాని ♦ రూఢగాథ
లీలఁ గ్రీడించుపోడలు ♦ లేరుగాక. 173

తే. భువనసంభవమపసర్గ ♦ నిహవశాంతి
త్వన్ముఖంబునఁ జనఁ బెద్ద ♦ తనముతోడ
నిందుధరుఁడన హరియన ♦ నేననంగఁ
బ్రోవుగంటిమి మిత్రావ ♦ రుణకుమార! 174

సీ. అని యాదరించి య ♦ మ్మౌని వచ్చుటకుఁ బ్రయో
జనఁము సద్విశదోక్తి ♦ సరణిఁ దెలిసి
యీవర్థియగుటకు ♦ నిది యెంత యనిశతా
నందుండు మున్నొక్క ♦ నాఁడు నిఖిల
యువతిసృష్టికి నెక్క ♦ డవుగాక యని తన
యాత్మనిర్మించి గా ♦ యత్రి యనియు
సావిత్రి యనియుఁ బ్ర ♦ శస్తనామములిడ్డ
కాంతుల నొసఁగఁ ♦ కొనియతండు

గీ. వారి నటఁదెచ్చి తనకూర్చు ♦ వారిఁగూర్చి
యయుత నియుతుల కెంగించ ♦ నంను నయుతుఁ
డొల్లఁడయ్యె నిజోద్యోగ ♦ మొల్లకున్న
నియుతునకుఁ బెండ్లి చేసెఁ గ ♦ న్నియలదోయి. 175

క. తన యాజ్ఞగూడ శతధృతి
తనయామణిఁ గైకొనని హ ♦ తనయాసయునిన్
మునుచుట్టు వెడలనడిచెను
ముని కనలి కఠోరవర్ణముగ బలుకొలయుఁ 176

సీ. కుటిలాలకము లుచీఁ ♦ కటిపోవ్రగులగునైన
జిహ్వాదిప్రకాశ్యముల్ ♦ చిత్రగతులు
మధురోష్ఠములు రాగ ♦ మహితంబులగు నైన
భావముల్ నైరాగ్య ♦ శోభనములు

గురుకుచంబులుగర్వ ♦ భరితంబులగు నైన
హతదుర్వికారంబు ♦ లంచయుంబు
లలవోకనడలుమాం ♦ ద్యమయంబులగునైన
నంతరంగములుబో ♦ ధాస్పదములు

గీ. పొగరుజూపులు చపలంబు ♦ లగునయ్యెన
నిండుమనములు మిక్కిలి ♦ నిచ్చలంబు
లవుర! వీరలకన నొప్పు ♦ నతివలందు
నిలిపి సమబుద్ధి ప్రియమూని ♦ నియతమాని. 177

క. ఈతడిటులుండ మునుపటి
యాతఁడుహృల్లగ్నగురుకృ ♦ తానారదుఁడై
సీతనగసవిధవసుధకు
నేతెంచి మనోగతమున ♦ నిటులూహించెఁ 178

చ. చిలుకలు కమ్మఁదెమ్మెరలు ♦ శీతమయూఖుఁడు దేఁటులావిగా
గల సనవిల్తుసాధన్న ♦ కాయము వేలముపట్టు లంగనా
కుల మటుగాన ద్దాని విడి ♦ గొట్టక తృట్టెకదొట్ట వీతరా
గులమని విఱ్ఱవీఁగెదరు ♦ కొందరు బోఁడలునా సగండ్లై 179

క. జడలఁట చుట్టంగట్టం
గడవ సమఁట మేనఁగప్పఁ ♦ గా పాయమటే
యడవులనవయుతపస్వికి
గడుసౌఖ్యమె? కోరుసతికిఁ ♦ గలయికతగునే? 180

సీ, ఉర్వీధరములెక్కి ♦ యులుకనే? కుచకుంభ
యుగమెల్లఁగాకతా ♦ నులుకుమన్న
వాఁడికైదువులపై ♦ వ్రాలనే! నడుచూపు
వాలొల్లఁగాక తా ♦ వ్రాలుమన్న

మఱిన్నిటసుడివడి ♦ మునుఁగనే? నతనాభిఁ
గనన్బొల్లఁగాక తా ♦ మునుఁగు మనిన
బెడఁగారుకాలహిఁ ♦ దొడుకనే? నూఁగారు
తోడుసొల్లఁగాక తాఁ ♦ దొడుగుమనినఁ

గీ. జెప్పి గురుఁడేమిపనిచినఁ ♦ జేయలేనె
కావె తనసొమ్ము మామక ♦ కాయకర్మ
గతులు మెట్టోయనంగ లిం ♦ గంబుగట్టు
జంగమ నంగనలఁ గూర్పఁ ♦ జనదుగాక. 181

ఆ. వె. నెయ్యుఁడట్టిపనికి ♦ నియుతుఁడ తగుఁగాక
గృహితకంటె వేఱె ♦ కీడుగలదె
గురుహితంబునూఁది ♦ యుఱిఁబడ నేనోప
ననుచు బ్రహ్మచర్య ♦ మయుతుఁడూంది 182

మ. సుముఖాంతఃకరణంబు మత్సరము నిం ♦ తృప్తిక్యంబునుం బాసిధౌ
తమణీదర్పణరీతిఁ జెన్నుగఁ దదం ♦ తర్గగ్నమై యాదిత
త్వముదీపింపఁ దపంబొనర్చు జటిల ♦ వ్యాఘ్రం బనాఘూర్తితపు
ష్పబాణచందంబగు మేన నూననియమభ్రాం ♦ తృప్తాగ్నిఁ దగ్గించుచున్

క. సర్వాతిరిక్తధృతియగు
నుర్వీసురసార్వభౌము ♦ నుగ్రతపమునం
బర్వె భయజ్వరదాహ మ
ఖర్వోద్ధతి నిఖిలభువన ♦ గర్భములందున్ 184

క. మినుమినుకు మినుకుమనియెన్
బెనుమినుకులబరణి ధరణి ♦ గిట్టూటాడెన్
వననిధులు విరిసె గురిసెన్
గనంగనమనుచు నిప్పు ♦ సెలు గుప్పులుగన్ 185

ఉ. అత్తఱి నిప్పుదొక్కినటు ♦ లౌదలఁ దేల్గొనినట్లు లావయు
వ్వెత్తుగ ♦ ద్రావినట్లు విబు ♦ ధేశుడు మాణవకోగ్రనిష్ఠురు
జిత్తమునం దపించి యతి ♦ శీఘ్రగతిన్ క్షితికేగుదెంచె త
ద్వృత్తము మానిపింతునని ♦ వృద్ధమహీసురవేషధారియై 186

సీ. జీర్ణచైలాకృత్తి వే♦ష్టితశాస్త్రశకలికా
వారపేటికఁ గొక్క ♦ వటువు పూనఁ
గంబళ కట బ్రుసీ ♦ కాషాయకరకంబు
లొక్కయంతేవాసి ♦ యుద్వహింప
నామ్లికాఫలసాగ ♦ యవసక్తుతండుల
సూపాదు లొక్క శి ♦ ష్యుండు మోవ
సమిదాజ్యపూరకీ ♦ చరుకుచస్రుక్స్రువ
చయ మొక్క ఛాత్రుఁడు ♦ సంగ్రహింపఁ

గీ. దలఁగుదా మొసఁ బౌసఁగిన ♦ గళముతోడ
జంటవెన్నాడు క్రేపుతోఁ ♦ జాలసలసి
నడుచు ధేనువునొక చిన్న ♦ వడుగు వొప్ప
నయుతు నాశ్రమవాట మ ♦ య్యతిథి డాసి 187

క. శిరసువడంకఁగఁ దెల్లఁగ
నరసిన గృహమేధినియును ♦ నడచెఁ దదంగం
బిరువుకొని పట్టుచాలక
జరకొంత విగ్గమించి ♦ చను దెంచు క్రియన్ 188

వ. ఇట్లు కుహనాహితాగ్నియుఁ ధైర్ధికవేషాభినయనిపుణుండు నగు
నాఖండలుండు తత్కపటభావతరంగితంబగు తదాశ్రమంబునఁబట
కుటికామండప మధ్యంబున నధ్యాసించి మధ్యాహ్నిక క్రియా
చరణానంతరంబునం బ్రాణాగ్నిహోత్రప్రీణనంబు ననుసంధించి
యతిస్నిగ్ధవర్ణముగ్ధాకృతియుఁ జతురపదవిన్యాసధన్యాసికయునై

కవి కవితయుంబోలె నున్నహోమధేనువునకుఁ బథశ్రమంబునో
సరించుచు నుచితగతి నొక్కించుక తడవు విశ్రమించి సఖాతుం
డై మొత్తమొత్తన చని యెండకండ క్రొవ్వుదఱుఁగునత్తఱి సరి
త్తీరంబునకు సాయంసంధ్యాసముపాసనార్థంబు నిర్గమింపనుద్యు
క్తుండై ముక్తసమాధియగు నయుతునికడకుం జనుటయు నతం
డతనికి నాతిథేయంబు ప్రియంబున నాచరించి సుఖాసీనుఁ గావించి
యాగమనకారణంబడుగుటయుఁ గృత్రిమమునిధాత్రీసురపుత్త్రు
నకిట్లనియె. 189

చ. అమృతభుగాస్పదంబు విశదాప్సరమున్ నవపారిజాతము
ఖ్యమహిజరాజిరాజితమనంతఫలాయితనంబు నిత్యర
మ్యము నగునొక్కయాశ్రమము హైమనగోపరిసీమ నుల్లసి
ల్లు మదధివాసమై మదమలోభమక్రోధము మొల్వ దచ్చటన్

క. శ్రీసఖులు సుగుణరత్నా
వాసులు సమవర్తనప్రవర్తులు నయ్యున్
నాసరివారలు గనిమనఁ
గా సుఖినై యేనొసర్తుఁ గాపురముచటన్ 191

తే. అఖిలధర్మంబులందు గార్హస్థ్యమెన్న
నుత్కటంబని తన్నిష్ఠ నొప్పగలిగి
జగతిఁ దీర్థాచరణబుద్ధి సంచరింతు
ధ్రువతపోగామి! యీమేను ధ్రువముగాను 192

ఉ. కంచి భజించి శేషగిరిఁ గన్గొని యాదినిరంగధాముఁ గీ
ర్తించి ప్రయాగమాధవును దించి గయాప్రియుశ్రీగదాధరున్
గాంచి కరిద్విపన్నగశిఖామణికిన్ బ్రణమిల్లి వార్థినే
తెంచిన కొయ్యవేల్పుఁగని దక్కులతీర్థములెల్లనాడుచున్ 193

ఉత్సాహ. వచ్చివచ్చికల్పకంబు ♦ వంటియొంటివానిఁగ
న్నిచ్చవచ్చు గ్రుచ్చికౌఁగి ♦ లించి యాదువాని మో
విచ్చునచ్చుగంటివాని ♦ వింటి వెన్నమ్రుచ్చు న
ప్పచ్చవిల్తుఁగన్నతండ్రిఁ ♦ బాండురంగవిట్ఠలున్ 194

వ. విని యద్దేవాదిదేవు సేవింపంజనువాఁడనై పైబాడ సపరిచ్ఛదం బుగా నేగుదెంచితి నీవెవ్వఁడ వెద్ది యభిలషించి భువనభయానకం బగు తపంబాచరించెదు వాచంయమవంశకంఠీరవంబ! యీశరీర సాదంబునకు నాపికారణంబగు నీహృదయం బని యుచ్చరించుట న నోరువొక్కుచున్నయది యున్నయట్ల నోడుపుమనుడు నవ్వాఁడు విట్లనియె 194

క. ప్రయుతుఁడను మునికుమారుఁడ
నియతుండను వాఁడ నియుతు నగ్రజుఁడ గతి
స్మయవిస్మయావహతపో
నయతి వెలుఁగుకలశిజన్మ ♦ నికి శిష్యుండన్ 196

క. కులశిఖరినిభులు తనకుం
గలశిష్యులలోన నెల్ల గారవమారం
గలశీసుతుండు కరుణా
కలశీతలదృష్టి బెరయఁ ♦ గామునుఁ జూచున్ 197

ఉ. దాతయు దైవముం గురుఁడుఁ ♦ దల్లియుఁ దండ్రియు నై యభేద్యవి
ద్యాతిశయంబు రాఁ జొనిపి ♦ యమ్ముని మున్నొకనాఁడు ధాతృసం
జాతలసత్స్మితాస్యజల ♦ జాతలజాతలతాంతసాయక
ద్యోతల నొక్కయిద్దరుత ♦ లోదరులన్ మముఁ జూచి యిట్లనున్. 198

క. మీకని కొనితెచ్చితి నాతిమనల మీ
కాసను వేఁడి యున్న ♦ నలి

రోకుట్టిలార సాణి
స్వీకృతి జ్యేష్ఠానుపూర్విఁ ♦ జేకొనుఁడనుఁడున్. 199

క. అనఘగుణగణ శేవధులగు
ధవళాక్షుల కీఁడుదలఁచి ♦ వారాదరణ
వ్యవహృతికి మాఱుమొగమిడి
యవుగాదని కొన్నిమాట ♦ లాడితిననినిన్. 200

క. ఆడినఁ గూడినకినుకన్
వీడినజడముడియుఁ బొగలు ♦ వెడలెడుమాపుల్
పోఁడిమిగొనునిట్టూర్పులు
వాడిన వెందమును మెప ♦ వడియుఁగెమురునై 201

క. శపియింపఁగఁ దలఁచియు నా
త్తపసియుడిగెఁ గటవదలఁ ఁచి ♦ తానె యుడుగుపా
ముపగిది శిఖవిడినంతనె
విపులామరవిపులకోప ♦ విషముందడుగన్. 202

క. నను వెడలనడిచి నాత
న్మునికి వివాహంబొనర్చి ♦ ముని కనకవిభా
జనకతనుద్యుతివిభవల
వనరుహాభవమూనసోద్భ ♦ వల నాకవలన్. 203

క. సలసలమను కోపజావె
గ్గలపుంగినుకయును నసటు ♦ గలపడినడి నిం
దలఁచుంటిచూచుకొని యే
నిలు వెడలితి సంక్షోభ ♦ యత్నినభీతిన్. 204

ఆ, వె. విషనిభంబులైన విషయాభిలాషంబు
లెల్ల జెల్లఁబెట్టి ♦ యేనుబ్రహ్మ

చర్యధుర్యవృత్తి ♦ నవరించుచున్నాఁడ
నుగ్రతపము మోక్ష ♦ మొందుకోర్కి. 205

క. అనుడుఁ దరహాసరసమునఁ
దనవదనజరద్విధుండు ♦ తారుణ్యము పై
కొన మందాందోళనమే
ళనమున శిరము మఱి మాయ ♦ లాఁ డిట్లనియెన్. 206

చ. ప్రియుతుఁడు మత్సఖుం డతని ♦ ప్రాభవమున్ భవమున్ సుధీజన
ప్రియజనకంబు లాగుణా గ♦రిష్ఠుని జ్యేష్ఠతనూజుఁడౌట మ
న్నయనయుగంబు హర్షసుధ♦నానె నిసుంగనుఁగొన్న సాధుబో
ధయుత భవద్విరుద్ధచరిత్రంబు శ్రవఃపుటసూచి యయ్యెడుర్.

చ. కులధర్మం బెడలించి శ్రీగురునకున్ ♦ గోపంబు పుట్టించి మి
త్రుల సౌభ్రాత్రనివాస దేశముర ని♦తోఁ బుట్టులం బాసి ని
శ్చలతన్ వ్రేలెద వుట్టిగట్టుకుని ను♦స్సాదంబుసుమ్మాస్మర
జ్వలనజ్వాలిక సోఁకనీక నిలుపన్ ♦ జ్ఞానామృతస్యందమున్. 280

చ. చలనవిహీనవృత్తి నడి♦సన్న పరాశరుఁడాదియైనయ
య్యలయల రాయివంటిహృద♦యంబులునీరుగఁజేయు బోయపూ
విలుతున కెంతదొడ్డపని ♦ వెన్నల బెల్లనికాసినంతలో
పలన కరంగి పొంగు పసి♦ బాలురచిత్తము మెత్త చేయగన్. 209

మ. లలితాగారవిహారులై మణిమయా♦లంకారులై శీలవ
ల్లలనాలలితులై యమూల్యమృదుచే♦లద్యోతితాకారులై
కలమాన్నప్రియులై సుగంధధరులై ♦ కందర్పనింబోనిభూ
తలనాదుల్ జనకాదు లొందిరికడ ♦ తత్త్వాదృగానందముల్. 210

మ. కలలోవార్తలు విప్పిచెప్పెడుక్రియన్ ♦ గాథాపురాణార్థముల్
దెలుపన్ నేర్తురుగాని నేరరుసుమీ ♦ తీవ్రవ్రతాచారశ

ష్కలుదైయుండెడుముండధారులునుము♦క్తుల్ డాయఁగా.
యలకజ్జాయము తోయమింతచదరం♦బాతత్పరిష్వంగముల్

మ. వరసారస్వతపట్టభద్రులు కవుల్ ♦వర్ణించి వర్ణించియుం
సరసావంతయుఁ గానలేరు తుద యో♦షావిభ్రమాంభోధికిన్
విరసాంతఃకరణుండవై యెటులుగా♦నిందించె దో యయ్యత
త్పరసాకార ముదారమన్మథకళా♦సర్వస్వశృంగారమున్. 212

సీ. కీలారముననుండి ♦ పాలెంటికే తేర
బహుధాన్యములు చేలఁ ♦ బండియొరగ
నెడనెడఁ బొల్లిండ్లు ♦ పడుగులు వాడమఁ గ్రొ
త్తార్థులెయర్థించు ♦ నర్థులలరఁ
బరిచారకాకోటి ♦ పనిపాటుపాటింపఁ
జెట్టాపుసందడీ ♦ నెట్టుకొనఁగ
గాఁగినుకాంతయు నిజ ♦ పాద్భవంబున మహ
సత్యనిష్టుఁడు దన్ను ♦ సాక్షిగోర

గీ. నిత్యనైమిత్తికములు ♦ నిర్ణిద్రబుద్ధి
నాచరించుచు పరిభుక్త ♦ మా త్మభార్య
భక్తినిడ భుక్తిగొనుచున్కి ♦ ముక్తిగాని
నిగురవంటిది హాలినం ♦ టిదియుఁ గాదు 213

క॥ అని తనునీక్రియ బోధిం
చినజరఠతపస్విపలుకు ♦ జిత్తాభోగం
బునఁ బెనఁగనీక ప్రియుతుని
తనయుండయుతుంటవిగేవ ♦ దల కిట్టనియెన్. 214

ఉ॥ పుక్కిటిబోవరింజనువు ♦ పుత్తడిహత్తిన పెద్దనైనమా
నొక్కొకవేళపాటవను ♦ నొందఁ గేందినఁ జక్కఁబెట్టువా

రక్కటా! యొక్కటిక్ బెడఁకి ♦ గూడిన గీడన నెవ్వఁడో పుఁజే
రుక్కున నేఱుఁ బ్రాఁచన ♦ నొక్కఁడు వంకలునొక్కశక్తుఁడే? 215

క॥ ఏ ప్రాకారణముగఁ దన్నుఁ బ
హిష్కారమునొందఁజేయు ♦ నిల్వ లన్వైరిక్
శుష్కీభూతకరణప్రా
త్పుష్కరుఁడీతఁడనఁగ నన్ను ♦ బొందగునే? 216

క॥ మమకారదూరునకు మి
త్రములు గళత్రములు నన్న ♦ దమ్ములు ననుబం
ధములపరిష్వంగము ధ
ర్మమె మైకొన యెఱుఁగు నగవు ♦ మ్మొలయు నగమే 217

తే॥ గాఢవిజ్ఞానమయమనో ♦ గూఢమైన
నిర్మమునిధైర్య మతనుండు ♦ నేగడు గొన
దానధారాకరాళకాం ♦ తారదంతి
కుంభముక్తాహారణమొనఁగూడునెట్లు. 218

క॥ అకుటిలగుణవాసన తో
నకలిగి మరువంపులేఁగొ ♦ నయుఁ బోలినశ్రీ
శుకు నెన్నఁ గేమి? సారె జ
నకు నెంతురు పరముఖోప ♦ నతవిజ్ఞానుల్. 219

చ॥ మునిజనభాగధేయమగు ♦ మోక్షమాపక్షము లేక పల్కినీ
వనఘవిచార! సారె గొని ♦ యూడెకు బూడిదబొట్టువోని యా
చెనటిగృహస్థధర్మమది ♦ చిమ్మెట సింగమొ? గాజురత్నమే?
కనకశలాటుకాధమము ♦ కల్పఫలంబె? చలంబులేటికిన్. 220

ఉ॥ సంపదచేతఁ గాని కొన ♦ సాగవు సువ్వె గృహస్థధర్మముల్
సంపద పూర్వజన్మవిక ♦ సత్సుకృతంబునఁ గాని చేర దా

సంపదచే(?)యున్ స్మరవ శంపనుఁజేయు మహాత్ముఁ నేనియున్
జంపకు నన్నుఁ గన్నుసిమి♦చంపుడు ముంపుఁడు బోధగాథలన్

శా. కందర్పాస్త్రములంచు నంచితతటి♦తాండంబులంచున్ సుధా
మందసందములంచుఁ గాంచనలతా♦మత్తల్లులంచున్ సుధీ
బృందంబుల్ ధ్వనివిందలందెగడునీ♦బింబోష్ఠులం దెల్లనా
నందాభాసమె గాక భాసితచిదా♦నందంబు పెంపొందునే? 222

చ. కురులసిరుల్ మెఱుఁగుఁజను♦గుబ్బలనిబ్బరముల్ మొగంబువి
స్ఫురణము లిందనీలమణి ♦ భూధరశృంగ కురంగలాంఛనా
దరవశదృష్టిఁ జూచెదవు ♦ తాపసవంశవతంస తజ్జరా
భరమున వచ్చు తెల్పుఁబను♦పాటు వళీవలనంబు నుండఁగన్.223

క. కులమొల్ల గోత్రమొల్లక
గలకంఠులనొల్ల నొల్లఁ గలుములు బాధా
నలహుతదుర్భవబాధా
నలమతినై కందునొక ధ♦నము చేసనుచున్. 224

క. ఒకటికిఁ దదియుఁ బదింటికి
నొకమాఱును గాఁ గదనదు ♦ యుక్తులకుఁజలిం
పక నొడువుపడవు దృఢసి
ష్ఠకు నలరియుఁబలుకుఁ గపట ♦ సంయమి కినుకన్. 225

సీ. పంగకుఁబోటులో ♦ భగ్నస్తునకు నీఁగి
బోయకుఁ గరుణాన ♦ పుంసకునకు
నంగనాసుఖమనె ♦ లక్షించు తెఱఁగయ్యె
నాబుద్ధినీయందు ♦ నటకునికి
నెటులైనఁగమ్మని ♦ విదివోలు నిదివోల
దని తెల్పఁ దెలియుచే ♦ యసహాయాసుధ

నిమ్నాభిముఖమైన ♦ నీటినెవ్వాఁడొప్పు
త్రిప్పి యొప్పగుచోటఁ ♦ దిరుగఁజేయ
గీ. నెలమి గుడిమ్రింగువానికి ♦ దలుపులప్ప
డములు గాకుండునే? యగ ♦ స్త్యమునిపనుపు
మీఁటి యూరక కిఁగుర్పన ♦ మిన్నుముట్టు
నింతమేటికి నా మాట ♦ యెంతపాటు? 226

ఉ. వ్యాససుతాదులందలఁచి ♦ వాసికి వంగలకత్తి మ్రింగ దా
సాసల నట్టుచాఁచె దదె ♦ యండనిపంటికి బొందితోనకై
లాసము జేరఁజూచెదు చ ♦ లంబదియేమి? ఫలంబటంచు నా
భూసురుడీసు వెంచి ముని♦పుత్రకుఁ బాసితొలంగి వెండియున్ 227

తే॥ కామధేనుముఖంబునఁ ♦ గార్యసిద్ధిఁ
బడయ నూహించి మాయలు ♦ వన్నిచనియె
విను మునిశ్రేష్ఠ! తపముగా ♦ విందువారిఁ
గనినఁదలయెత్తఁగాదె! యా ♦ ఖాండలునకు 228

సీ॥ ఉద్యదుత్థానస ♦ ముద్యోగమాత్రావ
శిష్టచేతస్సార ♦ దష్టదర్భ
క్షతికృతుగ్రధ్వాంక్ష ♦ తతినివారణవిధా
త్వరమాణవాలాగ్ర ♦ దంశపిహిత
వాధృతాశ్వయ ♦ నారంభవిస్రంభ
గళకంబళాభోగఁ ♦ గాతరాక్షి
నేకపార్శ్వస్థితి ♦ స్వీకారదుర్భగ్న
చరమోరుకరశల్య ♦ సాంద్రబాష్ప
గీ॥ దుగ్ధసేవాసమయబోధ ♦ ముగ్ధవత్స
పీడితాపీనపర్యంతఁ ♦ బృథులదాను

వేష్టితగ్రీవ నట చూచె ♦ విప్రుఁడొక్క
యర్జు నినిజోటజప్రఘా ♦ ణాంతరమున. 229

క॥ చూచి యది యల్లమొన్నటి
వాంచయము వేల్మిగిడ్డి ♦ వడు వొందెడు నీ
నైచికికి నెట్లొకో యీ
నీచత వాటిల్లె నిన్న ♦ నేటనె యనుచున్. 230

చ॥ మతిఁ గృపగ్రమ్మ బాడబను♦మారశిరోమణి యుద్ధరించె భూ
పతితఁ దపస్విరోహిణి న♦పాయపరంపరఁ బాచి సాఁకి యూ
ర్జితబలజేయఁగాఁ దలఁచి ♦ శిష్టహితజ్ఞ గలికాలజాతదు
స్థితఁబడుధర్మదేవత శ ♦ తచ్ఛదలోచనుఁడెత్తుకైవడిన్. 231

క॥ పడబడ బాఱుచు గడగడ
వడఁకుచు మొద వింతఁ లిచె ♦ వనజాక్షుడు మఱి
వెడలింపఁగ జలనిధి నెలు
వడి యించుక దెలియు పుడమి ♦ పడఁతియుఁబోలెన్. 232

చ॥ పదములకొంకు వోఁ బసికి ♦ ప్రక్కలసుక్కడలించి దంశవం
శదమసవృత్తి నింపొసగి ♦ సాన్న నఖంబుల దవ్వి నెత్తురుల్
చిదికెనుగండ్ల భూరజము ♦ చిల్కు ముఖస్థసృగాబుదోఁచి య
మ్మొదవు మృగక్రియన్ నడిపి ♦ మునిగిటఁబందిటిరాటఁగట్టునన్

క. చేశోజహయుచ్ఛాయా
పాతాసహనమైనమంచి ♦ పచ్చికయు విని
ధ్రాతకలధౌతదండవి
భాతులితజలంబులం ద ♦ పసి ప్రియ మెసఁగన్ 234

సీ॥ పడఁబడనెత్తఁబా ♦ ల్పడియున్కి నాసనా
ధ్యాసనైపుణశక్తి ♦ పట్టువదలె
నులపాంకురములేర్చి ♦ యులుపవట్టెడుపూన్కి
గుళపల్లవాహృతి ♦ కుంటువడియె

సహలంగ మెరరజ్జు ♦ గడువడి నిడుతమి
నకుసూత్రవృత్తి ♦ యపులఁజనిమెఁ
బాలయూర్చి తినుటకుఁ ♦ బాలయుపుల్గుల బోవ
నదలించు హుంకృతిఁ ♦ జెదరె మంత్రి

గీ॥ మాసలన్నియు మొదలంటఁ ♦ గోసి యున్న
గోఁచికట్టున కటునంటి ♦ గోచిన గడవ
రాక మెడ బట్టకొని యా నూ ! రకయకార్య
కరణశీలుర కెప్పాటఁ ♦ గలదె? సుఖము. 235

చ॥ విబుధతపోధ చేంద్ర! విను ♦ వేయువిధంబుల నాతఁ డేచ నే
చి బలవిభేదినై చిక వి ♦ శృంఖలమై ఖలమైత్రిఁబోలె వే
గ బలవిహీనగాత్రియుడు ♦ గిం గడుఁగొన్నిప్పుడు నిన్నటికిన్ బీ
డబలిసి బందికాడగువి ♦ ధంబున ద్రిమ్మరు నమ్మహాటవిన్ 236

ఉ॥ గుండువలెన్ బలీయముగు కోడియుతోడ జరింప నారఁగాఁ
బండిన బల్బునంటి పసి ♦ భాసిలు మైసిరిచూడ్కిన్ కెంతయున్
బండువొనర్చ నల్పగతి ♦ పాల జరింప నణుసమానకున్
వేండియునిల్చె జూలు దధి ♦ నీచి మణిఘృణి చొచ్చుచాడ్పునన్

ఆ॥ వె॥ వత్సయుతయు గర్భ ♦ వతియునై మాహేయి
పతివ్రతంబు నణవఁ ♦ వార్చి యుండెఁ
గంజగర్భతర్ణ ♦ కియుజగద్గర్భయై
నైనయసురుఁజెలపు ♦ టాపుఁబోలె. 238

క॥ లోచనవిక్రమకురమున
గోచరమగుపగిదిఁగపట ♦ గోచరితము దన్
మోచినవాచంయమిసుతుఁ
డేచిన నెవ్వగలఁబొగిలి ♦ యిట్లూహించెన్. 239

సీ॥ వత్సనాభీగంధ ♦ వహమయ్యె నీ కూపు
పైగాలినీవార ♦ పాకములకుఁ

గళనదుగ్రాల వ ♦ క్త్రములయ్యె నీజన్మ
మునుదెక్క లక్కంద ♦ మూలములకుఁ
జటులదవానల ♦ చ్ఛటయయ్యె నీగడ్డి
కటుజిహ్వాబర్హిర్ని ♦ కాననములకు
వారణోచ్చారణో ♦ ద్ధతులయ్యె నీశోణ్య
కంఠవలయాకృతులేని ♦ గర్భిణులకు

గీ. నాకు మొగమోడి యూరకగాద ♦ నగుతపస్వి
లేల యిట్లైలపూయక ♦ దూలదీని
నత్సయుతముగ నీవనీ ♦ వాపుముకు
లాడిగానింతునంతఁదోకలంగుదూలు 240

ఉ. దండమెదీనివాలమన ♦ ధానిథవాకరకంజె దీనిఁయా
కుండపొడంగు వనిమూకుఁ ♦ గోళులు భూమిబిలాంతరంబులే
గండపటంబె దీనిమొద ♦ కంబళిమాచుద్యజించె రోసి యు
క్కొండొకబ్రహ్మచారి మది ♦ గూకులువత్తులునై యశక్తతిన్.

తే. క్రొవ్వు నాపోవఁబట్టి లం ♦ కెయుకు దార్చ
తోలవియగొట్టి మొదనొక్క ♦ తొడంగట్టి
గడ్డి వెడలించెఁ దలత్రాడు ♦ చేలవొట్టి
మూగవచలించునమ్మున ♦ మూఁతవరుఁడు 242

క. ఆగ్నేను ప్రత్యగ్లాబనలు
బాధలనకోర్ధయగుచు ♦ బరితత్వసము
ద్భోదక బోధ కలితుండగు
వాధూలమునీంద్రుండు ♦ వినయమున బడియున్ 243

క. పులియున్నపొదగు మొసలిక్
నెలవగుబలుమడుపు దారు ♦ సిల్చనపోర్మ
బిలమన నమ్మి నివనము
వ్యాలనం జొర జనమ పూస ♦ వపరిభృతులకున్ 244

శా. ఆమాయాంగవి మట్టె నట్టడవిలో ♦నత్యుద్ధతిం జేసి మ
ధ్యేమార్గంబున నభ్రగర్భితసురా ♦ద్రిం బోలి వల్మీకరే
ఖామగ్నాకృతి నున్న యున్నతతపః ♦కౌశల్యశాల్యున్ గత
వ్యామోహున్ జిరజీవి దేవతులితున్ ♦వాధూలవాచంయమున్.

ఉ. మట్టిన బిట్టు మిట్టిపడి ♦ మౌని సముత్థితుండయ్యె మేనిపై
పెట్టినపుట్ట నెట్టువిసి ♦బీటలు వాఱ శిరస్సకుంతముల్
చట్టుపలెత్తి ముందఱికి ♦సాగఁ దలంప జటాచ్ఛటాచ్ఛవిన్
దుప్పట్టెలు గట్టి నిద్రలుమ♦దుర్భగధీశకులంబు మేల్కొనన్ 246

మ. కనవుం దీవలు దవపావకశి ♦ఖ ఘుంబుల్ ప్రకాశింప నె
క్కొనసైతోఁచిన కొండచందమున దీ♦ర్ఘశ్మశ్రుసంచచ్ఛటా
విసరకోత్రిధరసాగ్రమూర్తి యగుమున్ ♦వృద్ధప్రలోకేక్షుండా
త్మసమీపస్థితు హస్తమస్త్రసురక్షిం ♦ దద్వర్ణి వీక్షించుచున్ 247

ఉ. ఓరిదురాత్మ యోరివిన ♦ యోక్షిత! యోరిమదాంధ! యెందునే
వారికిఁ జేరరాదు మను ♦వారికి నావస మీపు చొచ్చిజా
ఖారికృతోపఘాతకత ♦ హార్యముగాని మదీయ ఘోరకా
ర్వారసమాధిగౌరవము ♦ వమ్ముగ జేసితి నాసురక్రియన్ 248

తే. వృద్ధు బ్రణిధానమిర్మగ్ను ♦ బుద్ధిబలవి
హీను సన్నిటు చేసితి ♦ గాన నీవు
నిట్టిపాత్రయంబు నిరూప ♦సవిధంబు
నదటునుడివోయి ఖేకంబు ♦వగుమనస్సు హా. 249

శా. ఆపృథ్వీసురసూతి తత్పదనరో ♦ జానము క్రోధై యిట్లనున్
గోపాటోపమడంపు డెరలిగినఁ ♦గొండల్ వడున్ వారిధుల్
రూపేదున్ ధరవ్రయ్యు మిన్నొరగు మ ♦ ద్రూపంబునా నెంత? ని
ష్పాపద్మానస లెస్సగా దెలిసినన్ ♦శాపాగ్ని చేఁగ్రాఁచవే? 250

క. తెలుగనిలయశిఖవని నిను
నెలుగుదు వాధూలమునికు ♦లేశ నిజముగా

నెఱిఁగి యెఱిఁగి తనయాఁదల
కొఱవిఁగొనిఁగోఁక డివురు ♦కుమతియుఁగలఁడే? 251

ఉ. ఉద్ధతిదక్కి యొక్కయెడ ♦నూరకయుండఁగ నీని కంధరా
బద్ధమహాహినీకపిలఁ ♦ బాప దలంచితి నొండులేదు దీ
నోద్ధరణాతిసాంద్ర కరు♦ణోదధివీచిసమృద్ధియైన నీ
బుద్ధికి చేర్పఁగాఁదగునె ♦భూరిగవాసలకీలఖేలముల్ 252

వ. అని మునితనయుండు ద్విగమనాది తనుచ్చాటనాంతంబుగాఁ
గల తనవృత్తాంతంబు విన్నవించుటయు నూహించి యత్తెఱంగు
చిత్తంబున యథార్థంబుగాఁగనుంగొని 253

మ. భ్రుకుటీభీషణఫాలభాగుఁడు నరుఁ ♦డప్రోద్ఘూర్ణితఘూర్ణాంబునిం
దుకుమన్ బ్రస్ఫుటరోషకల్పనుఁడుచే ♦తోభేదికల్లోలతా
రసఘూర్ణద్రుయమునుం గాక తనుసా♦న క్రోధుఁడయ్యెం దహ
స్విద్రుకుంగా నుణిచియ్యు నంగసోదనై ♦ నవ్యెందుచందంబునన్

క. సహనాయుఁడగుచు నని
కహరినరూఢాదరించె ♦ గనికనముననె
క్ష్వహరికుమారు దృగంచల
నిపుణిసమలుగానె యనని ♦ విబుభాగ్రిహముల్ 255

ఉ. ఆవసుధామరస్రభస ♦ సమ్మని యిట్లను వత్స విన్మనా
భావనిధంబునన్ నిను న ♦ పాపునిగా గనుగొంటి నాగ్రహ
వ్యాపృతచిత్తవృత్తి నిటు ♦లాడితి మీఁదరయంగలేక నా
యూనవచనంబు గప్పదన ♦ యుంబెద మూర్ఖతనన్ను మోచుటన్

చ. నగవకుమన్న! దైవగతి ♦నచ్చినకీడుదలంచి నెమ్మదిన్
బొగులకుమన్న కర్మముల ♦ కొక్కను భోగము హేతువన్న వి
శ్వగురుగిరీంద్రవత్సలుఁడి ♦ వానిని మున్ దలపోయుమన్న మే
లగుహరిభక్తియుక్తులకు ♦నాకసంగదన్న యెన్నఁడున్ 257

సీ. జలధరంబన నెన్నిపౌలపంబు పుట్టించు
నిల్లాలిమెల్లుగుల ♦ మొల్లములకు
మున్నీరనగనెద్దిమొలచుట కావాల
మాణిపూసలువోని ♦ యాత్మజులకు
నీడమాకనసెద్ది ♦ నిలువనిడై తోచు
నాకటనుండుదవ్వ ♦ జావళులకు
దాపనసెద్దియా ♦ ధారమోదివి బాకు
పితృవర్యులకుగుంటి ♦ పిచ్చుకలకు

గీ. నట్టిగృహమేధధర్మంబు ♦ సంపనీవు
గుత్ససేయుట నీరీతి ♦ గొడవయొదవె
నొప్పగతినొప్పగనగల్ల ♦ మూర్ఖతులకు
గసరి పైవచ్చు ♦ గాలియైన

క. ఏనింతవాడనేనయి
పూనుకొనటయెద్ది గాక ♦ గోయెమునిసు
త్తైనఫలమందనీరదు
మానవులకకాకువినుమ ♦ మర్త్యులకైనన్ 259

సీ. మునులనుష్టాభముసం ♦ దనుగొల్వందగువాని
బ్రహ్మాదులఁ ♦ ద్రవబా ♦ ల్పడినవాని
ద్వాత్రింశదురుభుజా ♦ స్తంభా...డగువాని
సర్వోత్తమూర్తియై ♦ యలరువాని
చక్రంబుచేక్షేత్ర ♦ జనముబ్రోచెడు వాని
వివిధాయుధంబుల ♦ వెలయువాని
నలఘుదివ్యాకల్ప ♦ ములజూడగలవాని
భీమరథ్యాపగా ♦ సీమవాని

గీ. వివిధకథలవాని ♦ వివిధరూపంబుల
వాని నిలిచికొలుచు ♦ వానివాని

శ్రీనృసింహ దేవు ♦ సేవింపు ♦ భేకంబ
వైతదంఘ్రిమూల ♦ మధివసించి. 260

తే. దర్దురాంగనయుఁ నుసం ♦ తానసిద్ధి
నీకు నగుఁగొంతకాలంబు ♦ నిర్గమింప
దాన నీమపిణ్యోఁబుఁ దలగిశాప
మోక్షసంప్రాప్తియును గల్గు ♦ నాక్షణంబ. 261

వ. అని యివ్విధంబున వాధూలుండు శాపావధినొడివి యవ్వటువు నాశ్వాసించి విశ్వావిఖ్యాతజనకంబుగ నంబురుహప్రియమండలంబు భేదించికొనుచుంజనియపవర్గ సామ్రాజ్యసింహాసనాసీనుండయ్యె నిష్కుటవిమచ్చరధేనువు నేలినవానిపని సఫలంబు చేసి ఫలోదయంబు నలంకరించె. ప్రియుతసుతుండును విఫలప్రయత్నుండై యయత్నసంప్రాప్తంబగు నిజవ్యసనంబున ససుకుసురయ్యును సాయంసమయమునకు పుడుంబు చందంబునం గొంతకొంత తచ్ఛాంతివచనంబు లవడ దేవవాండ్రై [illegible] పవిత్రమహిత్రీక [illegible] పాండురంగ క్షేత్రంబునకుం జని, 262

క॥ భీమరథిదాట్టిస్తీర్థ
స్తోమంబుల నెల్లఁ దనువు ♦ సోఁకించి ముని
గ్రామణి కుహనాభీరశి
ఖామణిమణిసౌధరాజ ♦ నిర్భాగతుఁడై 263

సీ॥ సురతరుబ్రసవరిం ♦ ఛోళి మూళివినీల
జలదంబులోని క్రొం ♦ దళుకులెసఁగ
మొగము వెన్నెల యేటి ♦ మొగ రేటిమగమీల
గతిపక్ష్మలాంక్షియు ♦ గ్మకము మెఱవ
గంకియు నమ్మెనుచేఁ ♦ కటిమూర్కు బ్రోదుబం
గనుతీఁగ క్రియఁ దూలఁ ♦ గమ్రశాలి

యుడిపథంబునజాఱు ♦ నురురత్నతతిభాతి
మెడహారముల పైన ♦ పుడమిఁ దాఁక
గీ॥ నచ్చరలుపీవనలుపీవ ♦ నంగరాగ
వాసనలు భూషణార్చుల ♦ సేసలెసగఁ
బిటేఁదిదెసనున్నరమమీఁద ♦ నొరగి ధవళ
చలదళచ్ఛాయినుండుఁవి ♦ ట్ఠలునుతించు. 264

ఉ॥ ఫాలము చుక్కవంకనెలపై ♦ వెలుఁగొందెడులోహితాంగునిన్
బోలఁగఁ గంబుగర్భమునఁ ♦ బొల్పగుసీలములీలఁగంధరా
కాళిమ యుల్లసిల్ల విధుఖండము కెంజడకెంపుఁదమ్మిలో
బాలమరాళమట్లర ♦ భాసిలు సౌలిలలాటపట్టికన్ 265

మ॥ నలనాసన్నలినాసనాననపురా ♦ [illegible]ముల్ డాయ ని
మ్ములబల్సాయులబోరుతల్పులకరం ♦ బుల్ గొంపువాచూరులున్
గలవిద్వద్వదనాంత [illegible] సవరం ♦ గ[illegible]రాశింమను
జ్వలవజ్రివ్రజశంఖసంఘనిభభా ♦ మాయామహా[illegible]వ్యస్థలికి. 266

సీ॥ లలితకుంతలనైన ♦ లము ము[illegible]
మధరాధరప్రివా ♦ [illegible]కురంబు
చపలస్వభావలో ♦ చనమహామీనంబు
కమనీయకకంధరా ♦ కంబుకాంబు
గర్వితస్తనకన ♦ త్పర్వతాభోగంబు
విశదత్రివళిభంగ ♦ విలసనంబు
మధ్యవృంతావర్త ♦ మహితంబుకటితటి
ద్వీపంబుపృథులోరు ♦ దివిజకరటి
గీ॥ కరము పదకూర్మపృథుకంబు ♦ గ్రిమ్మనఖర
మణికలాపంబునగుచు నే ♦ మగువరూపు
భూరిసౌభాగ్యసంపద ♦ బోలుఁదండ్రి
జ్ఞానసుధాంభోధి పుత్రిబా ♦ హాంతరమున. 267

మ॥ సితకీరస్ఫటికాక్షమాలికలు గెం ♦ జేదోయి సంధించి భా
రతి వామాంకతలంబునన్ సతతమున్ ♦ రంజిల్లఁ గల్లోలసం
గతహంసోత్తమఫేనపఙ్క్తియగు గం ♦ గావాహినిం దాల్చుదై
వతశైలంబునఁ దేజరిల్లునల వి ♦ శ్వస్రష్ట నాభిందగన్, 268

తే॥ రత్నసందర్భగర్భయౌ ♦ రత్నగర్భ
చరణపీఠంబుగా నున్న ♦ సకలభువన
మయుని నినుఁ గంటి దేవ! నా ♦ భయములుడిగె
నని తపసి ప్రీతిఁ గంపాభి ♦ మూతిఁ బొగడె. 269

క॥ అటఁజని వటువృత్తరది
క్తటనమునఁ గనుఁగొనియెఁ దరళ ♦ తరతరుమూర్తిన్
బటునఖరశైత్యమున నా
రటముడిపి సురారినేలు ♦ రసికు నృసింహున్. 27

క॥ శాశ్వతకలుషాంబుధి న
వ్విశ్వవిభుం గనుఁగొనెలె ♦ విప్రునిమది నా
నీశ్వర! శాపవికారమ
సశ్వరదుశ్చేష్టితాభ ♦ నయు మొనరింపక్ 271

శా॥ నీరప్రాంగణకర్కటీబిలములన్ ♦ నిద్రింపమృత్స్నామయా
హారంబున్ గబళింపఁ బల్లటిల ని ♦ ట్టట్టుం బ్లుతంబుల్ గొనన్
దూరాయూస్యవహీంద్రభీతిహతిగొంకముల్ దూలఁగోర్ధమదిన్
సారాపేతమనోబలంబగుభవి ♦ ష్యద్భేకము త్సేకమై 272

క॥ ఈవడువున శాపవ్యస
నావేశము గదిరియును మ ♦ హాధైర్యముతో
నావిప్రుఁడు సుప్రతిభా
దేవేజ్యుఁడు ప్రస్తుతించు ♦ దితిసుతశత్రున్ 273

ఉ॥ ఆసభ నుక్కఁగంబమున ♦ నాకిృయ నుద్భవమంది యాసురా
గ్రేసరహృద్విదారణము ♦ కించిదుదంచితహాసకృత్యమున్

గా సమకట్టియుం బెనుపఁ గాఁగతమేమి? పునర్భవస్పృహాన్
నీసటలెవ్వరేఁ దెలియ నేర్తురె?మర్త్యమృగాధనాయకా!274

ఉ॥ ఖిమ్మిటమైనవాఁడిశవి మిత్రములై వెలుఁగొందనీనఖా
గ్రిమ్ములకున్ మృగుపక్షకృతికగల్గుట కొత్త రమాకుచాద్రిపా
ర్శ్వమ్ములయందునందఁగల సారగతుల్ సఖరాభిపాతసా
ధ్యమ్ములుగామిఁగావలయునట్లుగుటల్ దితిపుత్రశాత్రవా!275

ఉ॥ కోపవికారమంచు నొక కొందఱు గొందఱు భక్తలోకర
క్షాపరతంత్రతాజనిత పాందద్రకృపాగుణమంచుఁ గొందఱు
ద్దీపితవీరసింధువిహృతిస్ఫుటఫేటనికారమంచు నీ
చూపులరక్తమం బొగడఁ చుఁ నుతియింపుదు రీశ్వరేశ్వరా!

చ॥ హరికిరిదంష్ట్రనాబెపడి యొందవరేఖదలిర్పఁబూర్వభూ
ధరశిఖరంబసంగనుతికితిదాల్చుకుచంబునఁ బొల్చుభూసతిక
బరిహాసనంబొసర్చురమ భావముసిగ్గుఁ మొగ్గఁజేయవే
నరమృగరాజ!నీనఖముకనాటినఁ బొల్చునురోజకుంభముల్.277

సీ॥ పరిపూర్ణచంద్రబిం బమునందుఁ చక్కిలోఁ
గొనసాగువిద్రుమాంకురముసంగఁ
గన్నె గేదఁగిఱేకు కత్తులబోనులోఁ
జికిచిసమారాగ్నిశిఖయునంగ
నిండికఁబములతో వియ్యంపుఁబొత్తు
యమునాతరంగసం ఘముఁసంగఁ
ప్రాలేయగిరివెన్క భారంబువహించు
పవనపారణకుల ప్రభువసంగ

గీ॥ మొగమునకుబిగి గావించు మిగులుఁగన్ను
దంష్ట్రికాంతరజిహ్వయుఁ దఱచుఁగేల
సలుగురుఁబిఱుందవాలమ్ము గలుగు నిన్నుఁ
గొలుతు దితిపుత్రచేతఃకుకూలదహన. 278

తే. అనిన నృహరి యక్షుపత్యున కర్యమసహస్ర
దివ్యతేజఃప్రభావంగి ♦ దీప్తించి యప్పుడు
తత్ప్రసాదమ్మునకు వం ♦ దన మొనర్చి
తపసి శిష్టుఁ డ్రువను యోగ్యఁ ♦ దక్షిణాంబ. 270

క. ఆశనుము నావివేకం
బాస్థితియు నాతపంబు ♦ నాబహునిగమ
ప్రాశస్త్యము నటులయ్యెను
నీసునకును దైవఘటన ♦ లిట్టివి తలఁపన్ 280

ఆ. వె. అస్మదాశ్రమానఁ ♦ సానాలవలయ ప్ర
కాశభక్తియుక్తి ♦ కల్పలతకు
మూల మనఁగఁగ నొప్పు ♦ నాలోకవిభుసంఘ్రి
మూలమూర్తిగుంచి ♦ జాలిమాలి 281

ఉ. ముత్తియములు ప్రవాళదళ ♦ ములు గన నాకృతిఁ గూడినట్టులై
కొత్తగు నౌర సీనిఁ జూపు ♦ రూపపురూపిదియంచు విస్మయో
దాత్తమనస్కులై సకల ♦ దైత్యకులుల్ గనియాటు భకలోకో
త్తమ మొప్పు నీశ్రీవపు ♦ రుజ్జ్వలమై జలజాసనోద్భవా 282

సీ. కమలాప్తుఁ డుదయింప ♦ కయమున్న బుటునకు
మునుగు సంగమతీర్థ ♦ మునకు నేగి
పినుస్సైకత ష్ణ ♦ మునివేదనినదంబు
తగు చోటనుండి లేఁ ♦ బగటిదాక
మధ్యాహ్నవేళ సం ♦ ప్రాశించుబ లిపీఠ
గతవులాకండులు ♦ మితముగాఁగ
సందెసాద్రిననుండి ♦ సవరేయి గడసన
సుఖుమ్మఖమ్మునఁగొల్చి ♦ సంపసించు

గీ. శ్రీనృసింహుండు పెనుబాప ♦ సెజ్జనేను
గేర్ప దద్దివ్యచరితారా ♦ జీవమూల

భూబిలంబున సధ్యాత్త ♦ పూర్ణబుద్ధి
జాగరము శేయు శాలూర ♦ చక్రవర్తి 283

ఆ. వె. రత్నరంగవల్లి ♦ రచనకు దనమేను
పుష్పగుత్తికరణి ♦ పొలుపునిలుప
నంబుచరము పాత్రి ♦ రారంభ వేళల
నృహరియగ్రవీథినిలుచు నసఘ

క. హరిదాసమనుచు దనునె
ల్లరుపేరిడి పిలువ గలిగె ♦ స్థలపతి గడపెన్
జిరకాలము పూర్వజనన
చరితజ్ఞంబగుచు మోక్ష ♦ సౌఖ్యాపేక్షన్ 285

ఆ. వె. ఇంతులుకొన్ని యేండ్లు ♦ లేగంగ నొకనాడు
పౌండరీకనాథు ♦ పర్వమునకుఁ
గన్యకుబ్జవిభుని ♦ కన్యాశిరోమణి
పాణిసఖులు గొల్వ ♦ నరుగుదెంచె 266

తే. ఆత్మవాహనములనుండి ♦ యవతరించి
నారసింహాఖ్యతీర్థంబు ♦ నకుఁగుఱుగట
భూమి చెంగట విడిసిరి ♦ పద్మముఖులు
విరహిహృద్గ్రాములగు మారు ♦ శరములనఁగ 287

ఆ. వె. మార్గఖేదశీకిల ♦ నాతులంగసలుపొచ్చి
భీమరథిఁగలాచు టేమికొల్పి
వారి గోరువెచ్చ ♦ నవనీజముల కాంతి
లవము మజ్జగములదవిలి కలప 288

సీ. గంగవాహమున క ♦ గారంబులివియంచు
పేజనంబులజూచి ♦ వెగడుగదరి
మరుబాణములసహో ♦ దరవర్గమిదియంచు
నలరుమొగ్గలజూచి ♦ యులతనొంది

కమలారినామంబు ♦ గైకొన్న విధియంచు
బుల్లగీగలజూచి ♦ పుల్లసిల్లి
శుకయుగంబులు దాము ♦ నొకచాయవివియంచు
నవశుకంబులజూచి ♦ నవముగదిరి

గీ. కన్యకుబ్జేశకన్యపై ♦ గలుగు చెలువు
భావముల బెంపు నొఱపులు ♦ మోవజేయు
బలిమి నిజధైర్యములు చిక్కు ♦ బడియున్న
మును లొనర్పుదు రొకరీతి ♦ ముఖ్యవిధులు 28

తే. వనజనాభునియభిషేక ♦ మునకెగాని
కనకగర్భాదులకు బాదు ♦ కొనగరాని
తీర్థకుండంబునికరంబు ♦ గెలవపింపు
గబ్బచనుజక్కవల చేత ♦ గప్పబడియె 290

తే. జాలునలరులలేనియ ♦ గారయిప్పు
గాడ్పునంధింపనయ కాని ♦ యూడ్పు వెలయు
నెందునయ్యాకవిరితోట ♦ నింపుమ్ములు
నగపు సునుమంచు సొనగొనె ♦ యామునను 291

ఆ. వె. అవసరంబుగాచి ♦ యల్లంతదప్పుల
నుండి సురలు మానులు ♦ దండమలిడ
నొప్పుముకుళనంగు ♦ నూరువుగ వేల్పు
గొమలంటి రాట ♦ బొమ్మనొనె 292

మత్తకోకిల. బాలిదక్కి మహాంతరాళవి ♦ శాలవేసలయందు నొ
నాలగొంది దపంబునల్పుజ ♦ నంబు తాల్మిలు దూలుచు
ద్బాలికాకులనీస్తులస్తన ♦ పాళికామృగనాభివా
సాలికామహితిబక్వశాల్మలి ♦ తూలికాశకలాకృతిన్ 293

శా. డోలారోహణసాహసోద్యమము ♦ టుపేక్షీనరోన్మేక్తవి
ద్యాలాలిత్యము బుప్పపాయకనప ర్యాచర్యయున్ మాగాన్న

హాలాహాలవిష్వరము న్నడపి రు ♦ ద్యుత్ప్రితిబద్ధేకటిల్
పోలుంబోలము లింతయెన్నక మహా ♦ బోధిగురిమహాత్మ్యములన్

ఆ. వె. జవ్వనంబు మదము ♦ సౌందర్యమదమును
ధనమదంబు మనసు ♦ బెనుగుదుళ్ళ
బొదలనంత శీధు ♦ మదము దోత్త్రోబ్రోది
యగుచు నిగిడె నమ్మత్రు ♦ గాత్రములందు 295

సీ. దామోదరుఁడు యసో ♦ దాస్తన్యమానెడు
నని మొక్కి పిరిగుత్తి ♦ నలిభ్రమింప
బొద్దులుచొచ్చె గ ద్రాక్షి జెవికిపుడని
ప్రియమునవేణుగ ♦ ద్భిక్షగూకించి
పావనిగద నొచ్చె ♦ ఫణికేతుతోడలని
యపలునేన గుచేత ♦ నరకుమాగ్నిగ
బడభాగ్ని జడధవె ♦ ల్వడిమొకని చూపు
గానబూటిన కిరాసు ♦ కము కౌలుగు

గీ. శేషవృతమేరుశిఖరమ ♦ ప్రసంగాగడు
నంచకౌగిటనున్న పీశ ♦ మాంబుజంబు
పూర్వమగువిన్కిమదివెడ ♦ పొడముదేర
మధుమదక్షీబయగునొక్క ♦ విసునిభాస్వ 296

సీ. సుధయొల్కునెఱివేణి ॥ సౌనూగ్రమును బోలి
చెమరించె కర్గలే ♦ జెమరునొసలు
కుర్కురభర్తద్రు కగ్గోళంబు శీధుసం
సేవనంబునుబోనె ♦ జేవురించె
విష్ణునవ్యాసక్తు ♦ వీక్షించుటనుబోరె
ముక్తకేశికిబొమముడి జనించె
ద్వారితనిశ్వాసవే ♦ దనవొలె గంపించె
విజయునివదనార ♦ విందదళము

గీ. పరమపావనమైన త♦ త్పౌండరీక
పుణ్యతీర్థావకాశమ ♦ పూర్వసిద్ధి
బెనఁచునృపకన్నకాసఖి ♦ జనులవివిధ
విలసనంబులజనియించు ♦ నలుకననఘ 297

క. పొడగనిరి పడతులమ్యేడ
బొడలపొడలయొడలితపసి♦పుట్టువు♦గప్పన్
జడభరతనిభము నరహరి
యడుగుఁబుడమిసరియ వెశలి♦యట చనుదేరన్ 278

చ. కనకముపేరిరోహణన ♦ గంగొవసుధాంబునిధానగర్భమో
యనిమిషకార్ముకాంబుదయు ♦ మయ్యేమనొప్పగునొక్కొదీనిపు
ట్టినకడ యంచు విస్మయము ♦డింపక చంపకపుష్పనాసికల్
చొనిపిరి నాలుఁజూపు నలు♦ చుట్టును దస్తురపట్టభస్మిసిన్ 299

తే. కంనకనుగాను కేశను ♦ కంబుగాదు
పల్కులీణియ గాదు వ ♦ ర్ణణము గాను
వర్షపినునఁబు బట్ట బ ♦ ల్వగుస జనిని
చంచలాక్షులు చపలస్రి ♦ చారలెంను 300

తే. యువజనంబుల దనయురి ♦ దవులుపులుచు
కేలుగలిగినయొకనీల ♦ నీల వేణి
తురుమువిరిదండయురివారి ♦ చరముజుక్క
పలుపనేరక మదిఁజుక్క ♦ పడియెదాన 301

తే. చొచ్చిచనఁ బట్టుటకునొక్క ♦ మచ్చెకంటి
మోవిల బట్టిచిన బేలద ♦గ్గురము దాటె
దొంటిపుట్టున దసయుంటు ♦ నంటువారి
మీాది మమకారనది దెవ్వ ♦ నీదుకరణి 302

క. ఆవర్షాభూవిభునకు
హావళి దలుచయ్యె బిసగు ♦హాక్షులు చేత

రావణునకు వైకుంఠ
రావాసస్త్రీలచేతి ♦ యులజడిపోలెన్ 303

ఆ. వె. పూర్వజన్మకుంభ ♦ భూతిమ్యముఖ్యుఁడు
ఫేకరూపకూప ♦ బింబితుండు
ప్రియుతసుతుఁడు దప్పులు ♦ పడకయ్యె భూపాల
తనయసఖులచేత ♦ ధాతృతనయ 304

క. నరనాథపుత్రి యత్తఱి
నురుకుచకచజఘనభార ♦ యుతమయ్యెమాదిఁ
ధరియించెగాంగ్యభరమున
గిరిగ నందీశ్వసహితి ♦ క్షితిభృతిఁబోలెన్ 205

ఉ. పన్నిదమొగ్గమో నినుచు ♦ నట్టిన జూడనండు సినిపంచునా
కన్నియ చిన్నినవ్వొలయ ♦ నాశినిక్కు సలం దమూకన్యను
చ్ఛన్నమునప్పులం జొగసి ♦ మందలికొంచిలొల్ల నాగసి
సన్నహనంబుసన్ నగిలు ♦ జాతు లాగంబాగు బ్బగు నబున్గన్.

తే. సర్వతీర్థప్రదేశప్ర ♦ శస్త్రమహిమ
గాంచి దప్పుంబు దనకన్న ♦ నుంమునాకొ-
తవ్వులునళీయుగాకె పరాదం ♦ తావళంబు
నడవి యుదిరేసి మోడమున్ను ♦ పసికిరశేస 307

సీ. పులుగునాశించునో ♦ పుష్ప నించున డించు
నించునసకినవా ♦ డించినట్లు
లారాముచిత్రిశా ♦ ఖాగ్రంబు నదహాస
కౌముదిపరిషిక్త ♦ గండస్థలక
యగుచు నిచుకవడి ♦ యాడించి కప్పుకు
వెలుచినయొకవృద్ధ ♦ విప్రుమీంద
నైచి తచ్ఛాపంబు ♦ నలన సఖీజనం
బులు దానుదద్యేక ♦ ముసకు భార్య

ఆ॥ వె॥ యయ్యోగిస్తుతనకు ♦ ననురూప తనురూప
శీలములఁ దలిర్చు ♦ నాలిపిండు
గలుగుటయును నయుతుఁ ♦ డలఘుసంసారాబ్ధి
నీఁదుకొంటి ననుచు ♦ ముదమడింప. 308

క॥ అధిప తనయుఁడు మురు బహు ♦ ప్రాణములగు
చామ లెవ్వరు వారెల్ల ♦ సతికిదాయ
లైరి మంచుమాకసార్వభౌ ♦ మార్గతను ప్ర
లైనదిసముల సాహత్న్య ♦ మంతకేమ. 309

చ॥ నున్నని మోము మిసములనూగుఁను జెన్నఁటిగాకమున్నయా
యున్నవుగా గృహస్థులకు సగ్రణి వై మనువుంచు మున్న వే
గన్నుల నేల్పుదెల్ప నరి ♦ గాడని వానను సేయు ధైర్యసం
పన్నుఁడు దేర్పగాఁదగెంగె ♦ పాదసతి గుపితపిర్యాతతిన్ 310

గీ॥ విపమనెనుఁజేయు దూపుల ♦ వెట్ట నన్ను
వాఁడు వాఘూలమునిశాఖ ♦ వర్ణతతుల
రాతికొంపుకెన యిల్వలా ♦ రాతిబట్టు
మనసుగరఁగించి మనుపొలఁ ♦ బెనఁగెఁగాక. 311

గీ॥ స్వాతిమేఘు బుధినుఁబు ♦ వనస్ ను క్త
పతతిమయ్యాద్యనై నూక్త ♦ కేత వహించు
కరణి నయుతుని పేరిమ ♦ తత్కులాలు
నిలిచెఁ బర్యాయపాత్రితా ♦ నియమసరణి 312

క॥ మునిపతికి రాజసుతకును
దనయుఁడు జన్మించె నంతఁ ♦ దచ్చాపపుట
ల్లను విరిసె జ్ఞానచంద్రుఁడు
గనుపట్టెన్ విష్ణుపదము ♦ గానఁగవచ్చెన్. 313

వ. సలపితుండగుట మందపాల సమశీలుండగు ప్రియుతనందను చరి
త్రం బద్భుతరసైకపాత్రంబయ్యె నిట్లు. 314

క॥ గృహమేధిధర్మవర్మ
సహామతియగుకుమతి యయుతు ♦ చందమున సుదు
స్సహదుఃఖగ్రాహిహీన
గుహఁ బడునని వింటి మును ము ♦ కుందనిచేతన్ 315

ఆ॥ వె॥ విష్ణుభక్తులై వి ♦ వేకులై తృష్ణావి
దూరులై స్వకుక్షి ♦ పూరణంబు
సమయసంభృతార్థ ♦ తృప్తిగాఁ గోరి
నడచువారు భవము ♦ గడచువారు. 316

సీ॥ అని పార్వతీనాథుఁ ♦ డమరసంయమిఁజూచి
పరమభాగవతప్ర ♦ వర్తిగలుగు
నీవిష్ణుప్రార్థింప ♦ నఖిలోన్నతములగు
దైవతక్షేత్రతీ ♦ ర్థములు మేళ
సంఘటింగించితి ♦ నానాకథానిధా
నంబగుదానినె ♦ న్నఁడుసుదీసి
వైష్ణవధర్మప్ర ♦ వర్తనం బెడలిన
యసమలకెఱుకసే ♦ యుము ము నీవు

గీ॥ గుప్తముగఁ జేయు మనుడు భ ♦ ర్గునకు మ్రొక్కి
ముని మునిధ్యేయ! నీకతం ♦ బున దురాప
రూపతత్క్షేత్రరాజస్వ ♦ రూప మెఱుఁగఁ
గంటి గరిగంటిగానిసా ♦ ఖ్యములు గంటి. 317

చ॥ భయము నదల్చి దుఃఖములఁ ♦ బాచి సుఖంబులఁబ్రోదిచేసి త
ద్దయుఁ దిలకించి నీయడుగుఁ ♦ దమ్ములఁ నిమ్ములఁగొల్చి నిత్యసం

శ్రియ మొసరించు నాకిక న । సాధ్యము లేదిది యట్లుగాను ని
ర్భయభవసాగరోత్తరణ ♦ వాదికులాదిమవైష్ణవాశ్రితుల్ 318

క. అనిపావనపుణ్యంబుగ
వనజాసనసూతి మొక్కి ♦ వలగొని హరు పే
ర్కొని పౌండరీకమునకుఁ
జని భైమిం దీర్ఘమాడి ♦ చక్రి భజించెన్ 319

క. భజియించి తత్ప్రసాద
స్వజనానిలశమితతాపుఁ ♦ డై యప్పద్మస
బ్జజసూతి దక్షిణద్వా
రజగతి నున్నాఁడు సుస్థి ♦ రప్రమదయునన్ 320

క. అని కర్తకుఁడు శౌనకముఖ
మునులకు హరిదివ్యచరిత ♦ ములు సచ్చరిత మో
దనకరకిరణాయితములు
వినిపించె గథావతీశ ♦ వేదాద్రీశా 321

శా. దిక్కాంతావళికర్ణచాలనసమా ♦ దేవల్లసత్సురుత్పల్లస
సత్కీర్తిప్రకటప్రతాపతపనా ♦ సన్నాగలాశాంతి! స
మ్యగ్జ్ఞానాధరితామరప్రమదమా ♦ పాద్రీశ భక్తప్రియా
ప్రాగ్భక్తిసరిపీఠకాధిప సభా ♦ పద్మాకరాహస్కరా 322


క. విద్వత్కుముద నిశాకర!
విద్వేషివరూథనాథ ♦ వేగాంతధుతగం
ధద్విరదకీర్తి సంవృత
సద్వీప! దిలీపభూప ♦ సత్ప్రశాగోపా 323

మాలిని. సరసగుణరతీశా ♦ షట్సహస్రప్రదేశా
నిరవధికగుణాఢ్యా ♦ నిత్యసత్తోపలబ్ధీ

హరిహయసమభోగా ♦ యాచమానానురాగా
కరగతరంగమాళీ ♦ కావ్యకృత్పద్మకేళీ! 324

గద్య.

ఇది శ్రీమత్పరమపదనాథనిరవధికకృపాపరిపాక
పరిచిత సరసకవితానాథ రామకృష్ణ
కవిప్రణీతంబైనపాండురం
గమాహాత్మ్యంబనుపరమభా
గవతచరిత్రంబునందు బంచ
మాశ్వాసంబునుసర్వంబును
సంపూర్ణము.



149, 150, 151, 152, 153, 154, 155, 156, పుటలు 249 250, 251, 252, 253, 254, 255, 256 పుటలుగా తెలుసుకొన గోరెదము.

స్వర చింతామణి

(స్వరశాస్త్రము.)

గ్రంథకర్త:—యనమండ్ర కృష్ణారావుపంతులుగారు.

గార్గ్య గ్రంథరాజము!   ఆంధ్రతాత్పర్యసహితము!!

[illegible]లారా!

అపూర్వమై, యతిరహస్యమై, యఖిలబుధ జనసమ్మతమై జనాభీష్టప్రదమై, ఉమామహేశ్వరసంవాదమై, యమూల్యమై సంస్కృతభాషయందు వెలయు "స్వరశాస్త్ర" [illegible] గ్రంథమె [illegible] యని [illegible] గ్రంథరాజము. దివ్యదృష్టివలె గతము [illegible] శాస్త్రరాజము. స్వరగతి నెరింగి సమస్తకార్యము [illegible] సర్వశాస్త్రమిళితము, [illegible] శాస్త్రము [illegible]యము. [illegible] తాత్పర్య సహితము [illegible] నెలవిరాజి[illegible] నేటికి వెలువడినం[illegible]. [illegible] కీర్తినహింపును.

[illegible]త్పత్తిక్రమము, స్వరోత్పత్తివిధము, [illegible]మము, [illegible], ఆజపాలక్షణము, స్వరశకునము, ఆకస్మిక[illegible]ము, [illegible]స్వరము, [illegible]స్వరము, అయనస్వరము, సంవత్సరస్వర[illegible]తత్వముల [illegible]ధానము, మూలస్వర విజ్ఞానము, ధాతుమూలజీవ జలక్రీడ, అభ్యంగనస్నానము, భోజనక్రమము, తాంబూల ప్రి[illegible] మొదలగు సమస్తవిషయములు [illegible]లము ననుసరించి స్వరముముల [illegible]. స్వరమనగా ముక్కురంధ్రములనుండి [illegible] వాయువు.

వెల రు 1—0—0

గురుశిష్యసంవాదము.

ఆంధ్రభాషయం దింతవరకు నింతవిపులముగా వేదాంతవిషయములగూర్చిచర్చించి ఆబాలగోపాలమును తెలుసుకొనునటుల మృదుమధురశైలిని రచింపఁబడినటువంటిది "గురుశిష్యసంవాదమే" యని వచించుటలో నతిశయోక్తి యొంతమాత్రము లేదని ఘంటాపథముగా నొక్కి వక్కాణింపవచ్చును. అజ్ఞానాంధకారమగు నీజనన మరణ ప్రవాహము నుండి, విడి వడి పరబ్రహ్మము నెఱుంగఁగోరినవారీ గురుశిష్యసంవాదమును సుజ్ఞానదీపికను పఠించినంతనే ధర్మాధర్మవివక్షులై, దైవభక్తిపూరితులై, సత్యవాక్యానురాగులై, కామక్రోధాది యరిషడ్వర్గ దుర్గుణరహితులై, అహింసాపరులై, పరిశాంతయుతులై, ఆపదోద్ధారకునిపాదాంకితస్వాంతులగు శ్రీమన్నారాయణ పదసేవాభిలాషులై చిరకాలజీవులై తుదకా యఖండసచ్చిదానంద పరబ్రహ్మమునం దైక్యమై, యాచంద్రతారార్కమీ యవనిపై కీర్తిచంద్రికల ప్రసరింపఁజేయుట నిశ్చయము. ముక్తికిఁ బుట్టి సద్గ్రంథ మెవ్వనిహస్తములందు వెలయుచుండునో, ఆతఁడు సర్వపాపములనుండి విముక్తుండగుచున్నాఁడు. వెల రు **0-8-0**

వలయువారు:—

కొండపల్లి వీరవెంకయ్య,

శ్రీ సత్యనారాయణ బుక్కుడిపో, రాజమండ్రి

ముహూర్తదర్పణము.

గ్రంథకర్త:— వద్దూరి శ్రీరామమూర్తిగారు.

ఈగ్రంథము కేవలము ముహూర్తములకు దర్పణమువంటిదె ఇందు నక్షత్రరాశి గ్రహస్థానములకారకస్వభావములు, రాశి రాజ్యాధిపతులు, గ్రహమైత్రి, ఉచ్చనీచలు, గ్రహదృష్టి షడ్వర్గు, రాహుకాలము, నక్షత్రత్యాజ్యములు, పక్షచ్ఛిద్రాలు, జాతకర్మ నామకరణాన్నప్రాశన చౌలోపనయన వివాహములకు ముహూర్తములుంచుటకు దగినచక్రవివిధులు, వీనికి లగ్నఫలములు, నిషేధింపవలసిన దినములు వ్రాయబడుటయేగాక నింకను నాగరికతత్వమునకె సంబంధించిన విషయములనేకములు వ్రాయబడినవి. స్వయముగా ప్రతిదానికి ముహూర్తము పెట్టుకొనవచ్చును.

వెల రు 0—8—0

జ్యోతిషప్రథమబోధిని

గ్రంథకర్త:— ఆకెళ్ల వెంకటశాస్త్రిగారు.

ఈచిన్నపుస్తకమును ఒకవారమురోజులు చదివిన ప్రతివారును వారివారి జాతకచక్రములను చేతపుచ్చుకొని అభ్యాసము చేసినయెడల జ్యోతిషమునకు కావలసిన విషయములన్నియు ఒక వారంరోజులలో పూర్తిగా తెలియును కేవలము జ్యోతిషమునందు ప్రవేశము లేనివారికే ఉపయోగమునిమిత్తము యీపుస్తకము వ్రాయబడినది. కనుకఅట్టివారు దీని [illegible]వి దీనియుపయోగములను దెలిసికొందురని నమ్ముచున్నా ను [illegible] మందు ఏచక్రము వాడబడుచున్నదో ఆచక్రమును బట్టి అభ్యాస[illegible] చేసినయెడల దీనియందు వ్రాయబడిన ప్రతివిషయము సరిగా తెలియును.

వెల రు 0—8—0